# DEGREE FIRST YEAR: II LANGUAGE - SANSKRIT

SEMESTER –2, PAPER –1

## డిగ్రీ మొదటి సంవత్సరం : సంస్కృతం – సెమిష్టర్–2

***LESSON WRITERS***


**Dr. M. SIVARAM,**

Former Head, Dept. of Sanskrit,

Andhra Loyola College, Vijayawada.

**Dr. Dhoolypala Ramakrishna**

Head,Dept. of Sanskrit,

Maris Stella College, Vijayawada

**Dr. UPADRASTA VENKATARAMANA MURTHY**

Head, Dept. of Sanskrit,

SRR & CVR Govt. Degree college, Vijayawada

**Editor**

**Prof P. VARAPRASADA MURTHY**

**Acharya Nagarjuna University**

**Director**

**Dr. NAGARAJU BATTU**

*MBA. MHRM. LLM. M.Sc. (Psy). MA (Soc)., M.Ed., M.Phil., Ph.D*



CENTRE FOR DISTANCE EDUCATION

ACHARAYA NAGARJUNA UNIVERSITY

NAGARJUNA NAGAR – 522 510

*Ph: 0863-2293299, 2293214, Cell: 9848477441*

*0863-2346259 (Study Material)*

*Website: **www.anucde.info***

***e-mail:anucdedirector@gmail.com***

**DEGREE I YEAR – SANSKRIT, SEMESTER-2**

**First Edition: 2021**

**No. of Copies:**

**(C) Acharya Nagarjuna University**

**This book is exclusively prepared for the use of students of degree I year Sanskrit, Centre for Distance Education, Acharya Nagarjuna University, and this book is meant for limited circulation only.**

**Published by:**

**Dr. NAGARAJU BATTU,**

***Director***

**Centre for Distance Education, Acharya Nagarjuna University**

***Printed at:***

## *FOREWORD*

*Since its establishment in 1976, Acharya Nagarjuna University has been forging ahead in the path of progress and dynamism, offering a variety of courses and research contributions. I am extremely happy that by gaining 'A' grade from the NAAC in the year 2016, Acharya Nagarjuna University is offering educational opportunities at the UG, PG levels apart from research degrees to students from over 443 affiliated colleges spread over the two districts of Guntur and Prakasam.*

*The University has also started the Centre for Distance Education in 2003-04 with the aim of taking higher education to the door step of all the sectors of the society. The centre will be a great help to those who cannot join in colleges, those who cannot afford the exorbitant fees as regular students, and even to housewives desirous of pursuing higher studies. Acharya Nagarjuna University has started offering B.A., and B. Com courses at the Degree level and M.A., M.Com., M.Sc., M.B.A., and L.L.M., courses at the PG level from the academic year 2003-2004 onwards.*

*To facilitate easier understanding by students studying through the distance mode, these self-instruction materials have been prepared by eminent and experienced teachers. The lessons have been drafted with great care and expertise in the stipulated time by these teachers. Constructive ideas and scholarly suggestions are welcome from students and teachers involved respectively. Such ideas will be incorporated for the greater efficacy of this distance mode of education. For clarification of doubts and feedback, weekly classes and contact classes will be arranged at the UG and PG levels respectively.*

*It is my aim that students getting higher education through the Centre for Distance Education should improve their qualification, have better employment opportunities and in turn be part of country's progress. It is my fond desire that in the years to come, the Centre for Distance Education will go from strength to strength in the form of new courses and by catering to larger number of people. My congratulations to all the Directors, Academic Coordinators, Editors and Lesson- writers of the Centre who have helped in these endeavours.*

***Prof. P. Raja Sekhar***
***Vice-Chancellor (FAC)***
***Acharya Nagarjuna University***

**DEGREE FIRST YEAR: II LANGUAGE - SANSKRIT**

**Syllabus**

**Semester: 1**

**Course Objectives:**

1. ప్రాచీనసంస్కృతసాహిత్యపరిచయం.

2. ఆధునికసంస్కృతసాహిత్య పరిచయం.

3. సంస్కృతవ్యాకరణంయొక్క ప్రాథమికపరిచయం.

**Course Outcomes:**

1.సంస్కృతకవుల లేదా ఋషులను గురించి అవగాహన.

2.మానవీయవిలువలపట్ల ఆసక్తి.

3.సంస్కృతవ్యాకరణపఠనంద్వారా సంస్కృతవాక్యములను వ్రాయుట మరియు అర్థము చేసికొనుట.

UNIT - I OLD POETRY:

1.इन्दुमतीस्वयंवरम् - महाकवि कालिदासः - रघुवंशस्य षष्ठः सर्गः

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

2.शिष्येभ्यो दीक्षाप्रदानम् -बुद्धचरितम् - अश्वघोषः

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

UNIT - II MODERN POETRY:

1. गङ्गावतरणम् - भोजराजः - चम्पूरामायणम् बालकाण्डः।

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

2. वन्दे काश्मीरभारतम् - संस्कृतप्रतिभासाहित्य अकाडमी -डा.धूळिपाळ रामकृष्णः

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

UNIT – III PROSE

1.अवन्तिसुन्दरीकथा - दशकुमारचरितम् - महाकविर्दण्डी

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

2. चारुदत्तचरितम् - भासकथासारः - श्री वै. महालिङ्गशास्त्री

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

UNIT - IV GRAMMAR:

1. शब्दाः

नदी , तनू, वधू , मातृ , वन , फल , वारि ,मधु

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

2. धातवः

युध् , इष् , लिख् , कृ , क्रीञ् , चुर् , रमु , वदि

Conjugations 1st Conjugation – 2nd Conjugation - AS. 10th Conjugation
వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

UNIT-V GRAMMAR:

1.SANDHI – हल् सन्धिः , विसर्गसन्धिः

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

2. SAMASA – अव्ययीभाव , बहुव्रीहिः

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

# ***MODEL PAPER***

**ACHARYA NAGARJUNA UNIVERSITY**

**DISTANCE EDUCATION**

**DEGREE FIRST YEAR: II LANGUAGE, SANSKRIT.**

**SEMESTER-2** **PAPER-1,**

**TIME: 3HR** **Poetry, Prose & Grammar-1** **MARKS -70**

---

***Note 1: Answer 1st to20th and " 24th & 25th" questions in Sanskrit Only.***

**SECTION - A**

समुचितसमाधानं योजयित्वा वाक्यं लिखत । 20x1=20 M

1.इन्दुमती स्वयंवरम् इति पाठ्यभागः कस्मात् सङ्गृहीतः?

अ. रामायणात् आ. रघुवंशात्

आ. महाभारतात् ई. कुमारसम्भवात्

2.अजः कस्य पुत्रः ?

अ. रघोः आ. दिलीपस्य

इ. ककुत्स्थस्य ई. इक्ष्वाकोः

3.मनोरमा कस्य सुता ?

अ. सुमेरोः आ. महेन्द्रस्य

इ. विन्ध्यस्य ई. रेवतकस्य

4.सगरस्य यागाश्वं कः अपहृतवान् ?

अ. यमराजः आ. इन्द्रः

इ. कुबेरः ई. हिरण्याक्षः

5. दशकुमारचरितम् केन विरचितम् ?

अ. वाल्मीकिना आ. बाणेन

इ. दण्डिना ई. भासेन

6. ऐन्द्रजालिकस्य नाम किम् ?

अ. स्थानेश्वरः आ. ज्ञानेश्वरः

इ. विद्येश्वरः ई. मन्त्रेश्वरः

7.वन्दे काश्मीरभारतम् इति पाठ्यभागस्य कविः कः ?

अ. डि. एन्. दीक्षितः आ. चल्ला. लक्ष्मीनारायणः

इ. यु.वि. रमणमूर्तिः ई. धूळिपाळ रामकृष्णः

8. विश्ववन्द्याः के ?

अ. अमेरिका सैनिकाः आ. भारतीयास्सैनिकाः

इ. उक्रेयिन् सैनिकाः ई. कोरिया सैनिकाः

9. भगवान् बुद्धः केभ्यः दीक्षां प्रयच्छति?

अ. मानवेभ्यः आ. दानवेभ्यः

इ. शिष्येभ्यः ई. मित्रेभ्यः

10.कल्पान्ते लोके दग्धे अपि कः राजते ?

अ. पितामहः आ. मातामहः

इ. सर्वेश्वरः ई. परमेश्वरः

11.चारुदत्तस्य परिचारिका का ?

अ. वसन्तसेना आ. मदनिका

इ. रदनिका ई. सदनिका

12.चारुदत्तस्य परिचारिका का ?

अ. वसन्तसेना आ. मदनिका

इ. रदनिका ई. सदनिका

13.इकारान्तः - लिङ्गः वारि शब्दः ।

अ) . स्त्री आ) . पुं इ). नपुंसक ई) . आत्म

14.तन्वा - तनुभ्याम् - -------------- ।

अ). तनुभिः आ). तनुभ्यः इ). तन्वाम् ई). तनूनाम्

15. इच्छसि ---------- इच्छथ ।

अ) इच्छतु आ) इच्छानि इ) इच्छथः ई) इच्छामि

16.अवन्दे इति पदं कः पुरुषः किं वचनम् ?

अ) प्रथमपुरुषः एकवचनम् आ) प्रथमपुरुषःद्विवचनम्

इ) उत्तमपुरुषःबहुवचनम् ई) मध्यमपुरुषएकवचनम्

17. रामः + टीकते - सन्धत्त।

अ) रामस्तीकते आ) रामश्चीकते इ) रामष्टीकते ई) राम टीकते

18.तल्लयः इत्यत्र सन्धिः कः ?

अ) जश्त्व आ) अनुस्वार इ) लत्व ई) ङमुडागम

19.अन्यपदार्थप्रधानः कः ?

अ). द्वन्द्वः आ) बहुव्रीहिः इ) अव्ययीभावः ई) तत्पुरुषः

20.निष्पापम् कः समासः?

अ) द्वन्द्वः आ) बहुव्रीहिः इ) अव्ययीभावः ई) तत्पुरुषः

SECTION-B

चतुर्णां समाधानं लिखत 4x5=20M

21.ससन्दर्भं व्याख्यात ।

विवर्णभावं स स भूमिपालः।

अथवा

रत्नं समागच्छतु काञ्चनेन।

22. वन्दे काश्मीरभारतम् इति पाठ्यभागस्य सारांशं लिखत।

23. ससन्दर्भं व्याख्यात।

पुत्रशोकात् दिवं गतः।

अथवा

भगीरथः पुरीं प्राप परिपूर्णमनोरथः।

24. लिखति, अचोरयत् इत्यारभ्य धातुरूपाणि लिखत।

25. चत्वारि जश्त्वसन्धेः उदाहरणानि, चत्वारि बहुव्रीहिसमासस्य विग्रहवाक्यानि च लिखत।

26. ससन्दर्भं व्याख्यात ।

नूनमेषा पूर्वजन्मनि मम जाया यज्ञवती।

अथवा

सुखं स्वपिहि महाब्रह्मण!।

**SECTION -C**

त्रयाणां समाधानं लिखत। **3x10=30M**

27. इन्दुमती स्वयंवरम् इत्यस्य पाठ्यभागस्य सारांशं लिखत।

28. बुद्धोपदेशान् विवृणुत।

29. अमर्त्यतरङ्गिणी कथं मर्त्यतरङ्गिणी बभूव।

30 ऐन्द्रजालिकवृत्तान्तं वर्णयत।

31. चारुदत्तचरितम् सङ्ग्रहेण लिखत।

## విషయసూచిక


| | పాఠం పేరు | విషయము | క్రమసంఖ్య |
|---|---|---|---|
| 1. | ఇందుమతీస్వయంవరమ్ | పాఠ్యభాగపరిచయము | 1.4 |
| | | అనువాదము | 1.4 |
| | | వ్యాసరూపప్రశ్నలు | 1.7 |
| | | సందర్భవాక్యాలు | 1.10 |
| | | సముచితసమాధానప్రశ్నలు | 1.13 |
| 2. | శిష్యేభ్యో దీక్షాప్రదానమ్ | పాఠ్యభాగపరిచయం | 2.1 |
| | | అనువాదము | 2.2 |
| | | వ్యాసరూపప్రశ్నలు | 2.4 |
| | | సముచితసమాధానప్రశ్నలు | 2.7 |
| 3. | గంగావతరణమ్ | పాఠ్యభాగపరిచయము | 3.2 |
| | | అనువాదము | 3.2 |
| | | వ్యాసరూపప్రశ్నలు | 3.5 |
| | | సందర్భవాక్యాలు | 3.8 |
| | | సముచితసమాధానప్రశ్నలు | 3.11 |
| 4. | వందే కాశ్మీరభారతమ్ | పాఠ్యభాగపరిచయము | 4.1 |
| | | పాఠ్యభాగసారాంశము | 4.2 |
| | | వ్యాసరూపప్రశ్నలు | 4.3 |
| | | సముచితసమాధానప్రశ్నలు | 4.5 |
| 5. | అవంతి సుందరికథ | పాఠ్యభాగపరిచయము | 5.2 |
| | | అనువాదము | 5.2 |
| | | వ్యాసరూపప్రశ్నలు | 5.4 |

| | | |
|---|---|---|
| | సందర్భవాక్యములు | 5.7 |
| | సముచితసమాధానప్రశ్నలు | 5.9 |
| 6. చారుదత్తచరితమ్ | పాఠ్యభాగపరిచయము | 6.1 |
| | అనువాదము | 6.2 |
| | వ్యాసరూపప్రశ్నలు | 6.6 |
| | సందర్భవాక్యములు | 6.10 |
| | సముచితసమాధానప్రశ్నలు | 6.12 |
| 7. వ్యాకరణము, శబ్దములు | శబ్దముల పరిచయము | 7.1 |
| | శబ్దములు | 7.4 |
| | సముచితసమాధానప్రశ్నలు | 7.9 |
| 8. వ్యాకరణము , ధాతువులు | ధాతువుల పరిచయము | 8.1 |
| | ధాతువులు | 8.4 |
| | సముచితసమాధానప్రశ్నలు | 8.16 |
| 9. వ్యాకరణము , సంధులు | సంధిపరిచయము | 9.1 |
| | సంధులు | 9.2 |
| | సముచితసమాధానప్రశ్నలు | 9.7 |
| 10. వ్యాకరణము, సమాసములు | సమాసపరిచయము | 10.1 |
| | సమాసములు | 10.2 |
| | సముచితసమాధానప్రశ్నలు | 10.6 |

ఖండం 2 ప్రాచీన పద్య సాహిత్యం

## ఇందుమతీ స్వయంవరం

## इन्दुमती स्वयंवरम्

2-1-1-1 - లక్ష్యము - ఇందుమతీ స్వయంవరం అనే ఈ పాఠము లో కవిపరిచయము , పాఠ్యభాగపరిచయము , పాఠ్యభాగము మొత్తానికి అనువాదము , నిబంధప్రశ్నలు , సమాధానాలు , బహుళైచ్ఛిక ప్రశ్నలు , సందర్భవాక్యాలకు వ్యాఖ్యలు , ప్రశ్నసూచీ పొందుపరచబడ్డాయి.

2 - 1- 1 - 2 కవి పరిచయము: కవికులగురువైన కాళిదాస మహాకవి భారతదేశంలోని శ్రేష్ఠులైన కవులకు అగ్రేసరుడు. "లక్ష్మీదేవికి నివాసస్థానము, సరస్వతీదేవి యొక్క విలాసస్థానము, కాళికాదేవి యొక్క అనుగ్రహం పొందినవాడు అయిన కాళిదాసును సేవించుచున్నాము". అని అనేక మంది కవుల చేత స్తుతింపబడిన కాళిదాస మహాకవి సంస్కృత సాహిత్యమునందు ప్రసిద్ధి పొందిన గొప్ప కీర్తి కలవాడు. విక్రమాదిత్యుని ఆస్థానంలో ఉన్న నవరత్నములలో ఒకడు. కాళిదాస మహాకవి కావ్యముల పరిశీలన వలన ఉజ్జయిని ప్రాంతము ఇతని జన్మ స్థానము అని తెలియుచున్నది ఆదికవి వాల్మీకి మహర్షి ప్రేరణ పొందిన ఈ మహాకవి యొక్క ప్రభావము తదనంతర కవులలో, పండితులలో కనబడుచున్నది. అనేకమంది కాళిదాసు మార్గమే అనుసరించారు. ఈనాటికి కాళిదాస మహాకవి లోకములోని సహృదయుల మనసులలో చిరంజీవిగా నిలిచియున్నాడు.

पुरा कवीनां गणनाप्रसङ्गे कनिष्ठिकाधिष्ठित कालिदासः।
अद्यापि तत्तुल्य कवेरभावात् अनामिका सार्थवती बभूव।।

కవి జీవన వృత్తాంతము - కాళిదాస మహాకవి గురించి ఒక కథ ప్రచారంలో ఉన్నది. వేదప్రామాణ్యమును అంగీకరించని, దేవుడు లేదు అని నమ్మే అహంకారము కలిగిన ఒక రాజుకు మిక్కిలి అందమైన విద్యుత్తమ అనే కుమార్తె ఉండేది. అందరికంటే ఈ లోకంలో ఎవరు శక్తిమంతుడు ? అని అతను తన కూతుర్ని ప్రశ్నించాడు. సర్వశక్తిమంతుడైన సర్వేశ్వరుడే ఈ లోకములో అందరి కంటే గొప్పవాడు అని ఆమె తండ్రి ప్రశ్నకు బదులు ఇచ్చింది. తన కుమార్తె యొక్క సమాధానము మిక్కిలి కోపించిన రాజు అడవిలో చెట్టు పై

నుండి తాను కూర్చున్న కొమ్మనే నరుక్కునే ఒక మూర్ఖుని చూచి ఇతడే తన కుమార్తెకు తగిన వరుడని నిర్ణయించి అతనితో ఆమె వివాహము జరిపించాడు. తన భర్తను మూర్ఖుడిగా గుర్తించిన విద్యుత్తమ దుర్గాదేవిని ప్రార్థించింది. దయగల ఆ దుర్గాదేవి విద్యుత్తమ భర్తను గొప్ప జ్ఞానము కలవానినిగా చేసింది. కాళిదాసు కూడా అరణ్యమునకు వెళ్లి హఠయోగ పద్ధతిలో తపస్సుచేసి కాళికామాతను ప్రసన్నము చేసుకొని ఆమెను స్తుతించాడు. కాళికా మాత అనుగ్రహముతో కాళిదాసు మహాకవిగా, కవికులగురువుగా ప్రసిద్ధి పొందాడు.

కాళిదాస మహాకవి రచనలు – కాళిదాస మహాకవి కుమారసంభవము, రఘువంశము అను రెండు మహాకావ్యములను, ఋతుసంహారము , మేఘసందేశము (మేఘదూతము) అను రెండు ఖండకావ్యములను, మాళవికాగ్నిమిత్రము , అభిజ్ఞానశాకుంతలము , విక్రమోర్వశీయము అను మూడు నాటకములు రచించెను.

काव्येषु नाटकं रम्यं नाटकेषु शकुन्तला।
तत्रापि च चतुर्थोऽङ्कः तत्र श्लोक चतुष्टयम्।।

కావ్యములలో నాటకము అందమైనది. నాటకములలో అభిజ్ఞాన శాకుంతలము అనే నాటకము అందమైనది. ఆ నాటకంలో నాలుగవ అంకం అందమైనది. ఆ నాలుగవ అంకములో నాలుగు శ్లోకములు మిక్కిలి అందమైనవి. అని శాకుంతల నాటకము యొక్క ఖ్యాతి ప్రజల నాలుకలపై ఎప్పుడూ నాట్యము చేయుచున్న ది. మహా కావ్యములలో రఘువంశ మహాకావ్యం అత్యుత్తమమైనది అని పండితుల యొక్క అభిప్రాయము. కాళిదాసు రచించిన నాటకములలో అభిజ్ఞాన శాకుంతలము అన్నిటికంటే గొప్పది అని విదేశీ పండితులు సైతము సంస్కృత భాషను నేర్చుకుని ఈ నాటకమును చదివి ఆనందమును అనుభవించితిరనునది చారిత్రకమైన సత్యము.

**కావ్యసౌందర్యము** :కాళిదాసమహాకవి మధురమైన గుణములను ఆశ్రయించి రచనలను చేసెను. కాళిదాసు కావ్యములలో ఉపమాలంకారము ఎక్కువగా ప్రయోగించబడినది. అందువలననే

उपमा कालिदासस्य भारवेरर्थगौरवम्।
दण्डिनः पदलालित्यं माघे सन्ति त्रयो गुणाः।।

అని పండితుల చేత ప్రశంసించ బడినది. ప్రకృతి వర్ణన విషయములో కాళిదాస మహాకవి అద్వితీయుడు. స్త్రీజనోద్ధరణ విషయంలో, స్త్రీ విద్య విషయంలో, సమాజంలో వారికి గౌరవప్రదమైన స్థానము మొదలైన విషయములలో అనేకచోట్ల తన అభిప్రాయమును ప్రకటించాడు.

గృహస్థాశ్రమ ధర్మము యొక్క గొప్పతనమును కూడా తన కావ్యములలో అనేక చోట్ల ప్రస్తుతించాడు. ఈ విధముగా కాళిదాస మహాకవి యొక్క కవితారీతులు అత్యంత మనోహరమైనవి.

कालिदास गिरां सारं कालिदासः सरस्वती।
चतुर्मुखोऽथवा साक्षात् विदुर्नान्ये तु मादृशाः।।

కాళిదాసు రచనల్లో ఉన్న సారము కాళిదాసుకి తెలియాలి లేదా సరస్వతికి, లేదా బ్రహ్మకు తెలియాలి. నావంటి వానికి ఏమి తెలుస్తుంది అని అంటాడు వ్యాఖ్యాత చక్రవర్తి అయిన మల్లినాథుడు.

రఘువంశ మహాకావ్యము : శ్రవ్యకావ్యములలో అత్యుత్తమమైన రఘువంశ మహాకావ్యము నందు 19 సర్గలు కలవు. ఈ కావ్యములో దిలీపుడు మొదలుకొని అగ్నివర్ణుని వరకూ ఉన్న సూర్యవంశ రాజుల యొక్క చరిత్ర వర్ణించబడినది.

क्व सूर्यप्रभवो वंशः क्व चाल्पविषया मतिः।
तितीर्षुर्दुस्तरं मोहादुडुपेनास्मि सागरम्।।

ఒక చిన్న తెడ్డుతో విశాలమైన సముద్రమును దాటుటకు సాహసము చేసినవాని వలే, సూర్యవంశము నందు పుట్టిన రాజుల యొక్క అద్భుతమైన చరిత్రను, అల్పమైన విషయములతో కూడిన నా బుద్ధితో వర్ణించుటకు ప్రయత్నించుచున్నాను అని తన వినయమును ప్రకటించుచూ, సూర్యవంశపు రాజుల యొక్క గొప్పతనమును రఘువంశ మహాకావ్యము నందు గొప్పగా వివరించినాడు.

2 – 1 –1 – 3 రఘువంశ మహాకావ్యసందేశము – ఎంతో లోకానుభవము, విజ్ఞానమూ సంపాదించుకొనిన వారికి మాత్రమే ఉండే మానసిక స్థితి కలిగిన కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యమునందు రఘువంశ రాజుల గుణగణములు, భారతీయుల ఉత్తమ ఆదర్శములు, ప్రకృతి ఆరాధన, గోసేవా మహత్యము చక్కగా వర్ణింప బడినవి.

2 – 1– 1– 4 పాఠ్యభాగ పరిచయము: ఇందుమతీ స్వయంవరమనే ప్రస్తుత పాఠ్యభాగము రఘువంశ మహాకావ్యమునందలి ఆరవ సర్గ నుండి గ్రహించబడినది. ద్వారపాలిక అయిన సునంద స్వయంవరమునకు వచ్చినటువంటి రాజకుమారుల వంశము యొక్క ఔన్నత్యాన్ని, గుణగణాదులను, పరాక్రమ విశేషములను క్రమముగా అతి మనోహరమైన పద్ధతిలో వర్ణించినది. స్వయంవరమునకు విచ్చేసిన రాజులలో రఘుమహారాజు యొక్క కుమారుడైన అజుని భర్తగా కోరుకొని, స్వయంవరమాలను అజుని మెడలో వేసినది. ఈ పాఠ్యభాగములో కాళిదాస మహాకవి యొక్క సహజమైన వర్ణనా నైపుణ్యము, అద్భుతమైన కవితాసౌందర్యము తెలుసుకొనగలము.

పూర్వకథ – రఘు మహారాజు, విదర్భ మహారాజు చెల్లెలైన ఇందుమతీ దేవి యొక్క స్వయంవర ఆహ్వానమును పురస్కరించుకొని , తన కుమారుడైన యుక్తవయస్కుడైన అజుని స్వయంవరమునకు పంపెను.

2 –1 –1 – 5 – అనువాదము

1. భర్తను కోరుచున్న ఆ ఇందుమతీ దేవి, రాత్రి యందు ప్రసరించు దీపజ్వాల వలే ఏయే రాజులను దాటి వెళ్ళనో, ఆయా రాజుల ముఖములు, రాజ వీథులయందలి భవనముల వలే రంగు మారినవిగా అయ్యెను.

2. ఆ ఇందుమతీ దేవి తనను సమీపిస్తుండగా రఘుమహారాజు కుమారుడైన అజుడు ఈమె తనను వరించునా, లేదా అని సందేహమును పొందినవాడు అయ్యెను. అతని కుడిభుజము అదరిన శుభసూచనచే ఆ సందేహము పోయెను.

3. ఆ ఇందుమతీ దేవి సమస్తములైన అవయవాలయందు దోషరహితుడైన అజుని సమీపించి, మరొక రాజు సమీపించుట నుండి మరలెను. తుమ్మెదల సమూహము బాగా వికసించినటువంటి మామిడి చెట్టును చేరి మరియొక చెట్టును కోరదు కదా.

4. ఆ అజమహారాజు నందు సంధింపచేయబడిన మనఃప్రవృత్తి కలిగిన, చంద్రుని యొక్క కాంతి వంటి కాంతి కలిగిన ఇందుమతిని చూచి, మాట్లాడుట యందు ముందువెనుకలు బాగుగా తెలిసిన సునంద సవిస్తరముగా చెప్పుటకు ప్రారంభించెను.

5. ఇక్ష్వాకు రాజు యొక్క వంశము నందు పుట్టిన రాజులలో శ్రేష్ఠుడైన, ప్రసిద్ధమైన గుణములు కలిగిన కకుత్స్థుడను రాజు ఉండెను. అట్టి కకుత్స్థ రాజు వలన గొప్ప ఆశయాలు కలిగిన ఉత్తర కోసల దేశాధిపతులైన దిలీపుడు మొదలైన రాజులు ప్రసిద్ధమైన కకుత్స్థ నామమును ధరించియున్నారు.

6. కకుత్స్థరాజు యుద్ధమునందు మహావృషభము యొక్క ఆకారము వంటి ఆకారం కలిగిన దేవేంద్రునిపైన ఎక్కి, పరమేశ్వరుని యొక్క విలాసమము గలవాడై, తన బాణములతో రాక్షస స్త్రీలయొక్క చెక్కిళ్లపై మకరికాపత్రరేఖలు లేకుండా చేసెను. అనగా రాక్షసులను సంహరించెను.

7. ఏ కకుత్స్థ మహారాజు ఐరావతమును తట్టుట చేత శిథిలమైన ఇంద్రుని కేయూరమును తన కేయూరముతో సంఘర్షణ చేయుచూ, శ్రేష్టమైన శరీరమును పొందిన దేవేంద్రుని యొక్క అర్ధాసనమును పొందెను.

8. గొప్ప కీర్తి గలవాడు, వంశప్రకాశకుడు అయిన దిలీపమహారాజు ఆ కకుత్స్థుని వంశమునందు పుట్టెను. దేవేంద్రుని యొక్క అసూయను పోగొట్టుట కొరకు ఆ దిలీపుడు తొంభైతొమ్మిది యాగములను చేసినవాడుగా ఉండెను.

9. ఆ దిలీప మహారాజు రాజ్యమును పాలించుచుండగా క్రీడామైదానము యొక్క అర్ధమార్గము నందు నిదురను పొందిన మత్తాంగనలయొక్క వస్త్రములను వాయువు కూడా కదలించలేకపోయెను. అపహరించుటకు ఎవడు తన చేతిని చాచును.

10. విశ్వజిత్ అనే పేరు గల గొప్ప యాగమును అనుష్ఠించినవాడు, దిలీప మహారాజు యొక్క కుమారుడు అయిన రఘుమహారాజు నాలుగు దిక్కుల నుండి తీసుకునివచ్చి, వృద్ధి చేయబడిన సమస్త సంపదను మట్టి పాత్రయే మిగిలినదిగా చేసెను. అనగా సమస్తము దానము చేసెను.

11. పర్వతములను ఎక్కిన, సముద్రమును దాటిన, సర్పమునకు స్థావరమైన పాతాళ లోకమును ప్రవేశించిన, స్వర్గలోకమును పొందిన, కాలత్రయ వ్యాపకము అయిన రఘుమహారాజు యొక్క కీర్తి ఇంత యంత అని కొలుచుటకు సాధ్యము కాదు.

12. అజుడను ఇతడు స్వర్గమునకు ప్రభువైన దేవేంద్రునికి జయంతుని వలే, ఆ రఘు మహారాజును అనుసరించి పుట్టెను. అతడు గొప్పదైన ఈ లోకము యొక్క భారమును, బహుకాలము నుండి భారము మోయుచున్న తన తండ్రి అయిన రఘుమహారాజు తో సమానముగా ధరించుచుండెను.

13. మంచి వంశము చేతనూ, సౌందర్యము చేతనూ, నూతనమైన యౌవ్వనము చేతనూ, వినయమే ప్రధానముగా కలిగిన శ్రుత శీలాది గుణముల చేతనూ నీకు అను రూపుదైన ఈ అజుని నీవు వరింపుము. రత్నము బంగారముతో కలియు గాక.

14. అనంతరము సునంద యొక్క మాటలు ముగియగానే రాజకుమార్తె అయిన ఇందుమతీ దేవి స్వల్పమైన సిగ్గుతో మనోనైర్మల్యము చేత, ప్రసన్నమైన చూపుతో స్వయంవరమాలను వలే అజుని అంగీకరించెను.

15. ఆ ఇందుమతీ దేవి యౌవన వంతుడయిన ఆ అజుని యందు కలిగిన అనురాగమును సిగ్గు చేత చెప్పుటకు సమర్థురాలు కాలేకపోయెను. అందమైన కేశములు గల ఆ ఇందుమతి యొక్క ఆ అనురాగబంధము రోమహర్షణము యొక్క సాకుతో దండము వంటి శరీరమును భేదించుకొని బయటకు వచ్చెను.

16. స్నేహితురాలైన ఇందుమతీ దేవి ఆ ప్రకారము అజుని యందు అనురాగమును పొందినదికాగా, సహచరురాలైన, వేత్రభృత్ అయిన ఆ సునంద " ఓ ఇందుమతీ! మరియొక రాజు వద్దకు వెళ్ళుదమా" అని పరిహాసముగా పలికెను. అంతట ఇందుమతి సునందను అసూయతో కూడిన దృష్టితో కోపముగా చూచెను.

17. కర ప్రదేశ విశేషమే సామ్యముగా కలిగిన ఊరువులు కలిగిన ఇందుమతి, కుంకుమ పొడి చేత ఎర్రనైన పూలమాలను మూర్తీభవించిన అనురాగము వలే ధాత్రి అయిన సునంద యొక్క హస్తములతో అజమహారాజు యొక్క కంఠమునందు సరి అయిన ప్రదేశమున వేసెను.

18. వరించుటకు అర్హుడైన ఆ అజుడు, మంగళకరమైన పుష్పములతో కూర్చబడిన, విశాలమైన వక్షఃస్థలమునందు వేలాడుతున్న ఆ పూలమాల చేత విదర్భరాజు సోదరి అయిన ఇందుమతి తన కంఠమునందు ఉంచబడిన బాహువులు కలదానినిగా తలచెను.

19. ఆ స్వయంవర మండపము నందు సమానమైన గుణములు కలిగిన ఇందుమతీ అజుల యొక్క కలయిక చేత సంతోషించిన పురజనులు, ఈ అజమహారాజును పొందిన ఇందుమతి, మేఘము చేత విడువబడిన

చంద్రుని పొందిన వెన్నెల వలే, సముద్రుని ప్రవేశించిన భాగీరథి వలే ఉన్నది అని రాజులకు కర్ణ కఠోరమైన ఒకే విధమైన వాక్యమును స్పష్టముగా పలికిరి.

20. ఆ స్వయంవరమండపము నందు ఒక చోట సంతోషముతో కూడిన వరుని యొక్క పక్షము కలిగినవారు, మరియొక చోట విషాదముతో నిండిన రాజ సమూహము, ప్రాతఃకాలమునందు వికసించిన పద్మములతోనూ, ముడుచుకొని పోయిన కలువలతో కూడిన సరస్సు వలే ఉండెను.

2 -1 -1 - 6 व्यासरूपप्रश्नाः

1- "इन्दुमती स्वयंवरम्" इति पाठ्यभागस्य सारांशं लिखत।

2- स्वयंवरागतम् अजं सुनन्दा कथं वर्णयामास?

3- इन्दुमती स्वयंवरे कालिदासस्य वर्णनानैपुण्यं लिखत।

కవి పరిచయము: ఇందుమతీ స్వయంవరం అను పాఠ్య భాగము కవికులగురువు అయిన కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవ సర్గ నుండి గ్రహించబడినది.

పూర్వకథ – సూర్యవంశము నందు జన్మించిన రఘు మహారాజు, విదర్భమహారాజు చెల్లెలైన ఇందుమతీ దేవి యొక్క స్వయంవర ఆహ్వానమును పురస్కరించుకొని , తన కుమారుడైన యుక్తవయస్కుడైన అజుని స్వయంవరమునకు పంపెను.

పాఠ్యభాగ సారాంశము- భర్తను కోరుచున్న ఆ ఇందుమతీ దేవి, రాత్రి యందు ప్రసరించు దీపజ్వాల వలే ఏయే రాజులను దాటి వెళ్ళెనో, ఆయా రాజుల యొక్క ముఖములు, రాజ వీధులయందలి భవనముల వలే రంగు మారినవిగా అయ్యెను. ఆ ఇందుమతీ దేవి తనను సమీపించుచుండగా రఘుమహారాజు కుమారుడైన అజుడు ఈమె తనను వరించునా, లేదా అని సందేహమును పొందినవాడు అయ్యెను. అతని కుడిభుజము అదరిన శుభసూచనచే ఆ సందేహము పోయెను.ఆ ఇందుమతీ దేవి సమస్తములైన అవయవాలయందు దోషరహితుడైన అజుని సమీపించి, మరియొక రాజును సమీపించుట నుండి మరలెను. తుమ్మెదల సమూహము బాగా వికసించినటువంటి మామిడి చెట్టును చేరి మరియొక చెట్టును కోరదు కదా. ఆ అజమహారాజు నందు సంధింపచేయబడిన మనఃప్రవృత్తి కలిగిన, చంద్రుని యొక్క కాంతి వంటి కాంతి

కలిగిన ఇందుమతిని చూచి, మాట్లాడుట యందు ముందువెనుకలు బాగుగా తెలిసిన సునంద సవిస్తరముగా చెప్పుటకు ప్రారంభించెను.

ఇక్ష్వాకు వంశము నందు పుట్టిన రాజులలో శ్రేష్టుడైన, ప్రసిద్ధమైన గుణములు కలిగిన కకుత్స్థుడను రాజు ఉండెను. ఆ కకుత్స్థ రాజు వలన గొప్ప ఆశయములు కలిగిన ఉత్తర కోసల దేశాధిపతులైన దిలీపుడు మొదలైన రాజులు ప్రసిద్ధమైన కకుత్స్థ నామమును ధరించియున్నారు. కకుత్స్థరాజు యుద్ధమునందు మహావృషభము యొక్క ఆకారము వంటి ఆకారం కలిగిన దేవేంద్రునిపై ఎక్కి, పరమేశ్వరుని యొక్క విలాసము గలవాడై, తన బాణములతో రాక్షస స్త్రీలయొక్క చెక్కిళ్లపై మకరికాపత్రరేఖలు లేకుండగా చేసెను.అనగా రాక్షసులను సంహరించెను. కకుత్స్థమహారాజు, ఐరావతమును తట్టుట చేత శిథిలమైన ఇంద్రుని కేయూరమును తన కేయూరముతో సంఘర్షణ చేయుచూ, శ్రేష్టమైన శరీరమును పొందిన దేవేంద్రుని యొక్క అర్ధాసనమును పొందెను. గొప్ప కీర్తి గలవాడు,వంశప్రకాశకుడు అయిన దిలీపుడు ఆ కకుత్స్థుని వంశమునందు పుట్టెను. దేవేంద్రుని యొక్క అసూయను పోగొట్టుట కొరకు ఆ దిలీపుడు తొంభైతొమ్మిది యాగములను చేసినవాడుగా ఉండెను. దిలీప మహారాజు రాజ్యమును పాలించుచుండగా క్రీడామైదానము యొక్క అర్ధమార్గము నందు నిదురను పొందిన మత్తాంగనలయొక్క వస్త్రములను వాయువు కూడా కదలించలేకపోయెను. అపహరించుటకు ఎవడు తన చేతిని చాచును.

విశ్వజిత్ అనే పేరు గల గొప్ప యాగమును అనుష్ఠించిన వాడు, దిలీప మహారాజు యొక్క కుమారుడు అయిన రఘుమహారాజు నాలుగు దిక్కుల నుండి తీసుకునివచ్చి, వృద్ధి చేయబడిన సమస్త సంపదను మట్టి పాత్రయే మిగిలినదిగా చేసెను. అనగా సమస్తమును దానము చేసెను. పర్వతములను ఎక్కిన, సముద్రమును దాటిన, సర్పములకు స్థావరమైన పాతాళలోకమును ప్రవేశించిన, స్వర్గలోకమును పొందిన, కాలత్రయ వ్యాపకము అయిన రఘుమహారాజు యొక్క కీర్తి ఇంత యంత అని కొలుచుటకు సాధ్యము కాదు.

అజుడను ఇతడు స్వర్గమునకు ప్రభువైన దేవేంద్రునికి జయంతుని వలే, ఆ రఘుమహారాజును అనుసరించి పుట్టెను. అతడు గొప్పదైన ఈ లోకము యొక్క భారమును, బహుకాలము నుండి భారము మోయుచున్న తన తండ్రి అయిన రఘుమహారాజు తో సమానముగా ధరించుచుండెను.

"మంచి వంశము చేతనూ, సౌందర్యము చేతనూ, నూతనమైన యౌవనము చేతనూ, వినయమే ప్రధానముగా కలిగిన శ్రుతశీలాదిగుణముల చేతనూ నీకు అను రూపుడైన ఈ అజుని నీవు వరింపుము. రత్నము బంగారముతో కలియు గాక" అని పలికెను. అనంతరము సునంద యొక్క మాటలు ముగియగానే రాజకుమార్తె అయిన ఇందుమతీ దేవి స్వల్పమైన సిగ్గుతో మనోనైర్మల్యము చేత, ప్రసన్నమైన చూపుతో స్వయంవరమాలను వలే అజుని అంగీకరించెను. ఇందుమతీ దేవి యౌవనవంతుడయిన అజుని యందు కలిగిన అనురాగమును సిగ్గు చేత చెప్పుటకు సమర్థురాలు కాలేకపోయెను. అందమైన కేశములు గల ఆ ఇందుమతి యొక్క ఆ అనురాగబంధము రోమహర్షణము యొక్క సాకుతో దండము వంటి శరీరమును భేదించుకొని బయటకు వచ్చెను.

స్నేహితురాలైన ఇందుమతీ దేవి ఆ ప్రకారము అజుని యందు అనురాగమును పొందినదికాగా, సహచరురాలైన, వేత్రభృత్ అయిన ఆ సునంద " ఓ ఇందుమతీ! మరియొక రాజు వద్దకు వెళ్ళుదమా" అని పరిహాసముగా పలికెను. అంతట ఇందుమతి సునందను అసూయతో కూడిన దృష్టితో కోపముగా చూచెను. కరప్రదేశవిశేషమే సామ్యముగా కలిగిన ఊరువులు కలిగిన ఇందుమతి, కుంకుమపొడి చేత ఎర్రనైన పూలమాలను మూర్తీభవించిన అనురాగము వలే ధాత్రి అయిన సునంద యొక్క హస్తములతో అజమహారాజు యొక్క కంఠమునందు సరి అయిన ప్రదేశమున వేసెను. వరించుటకు అర్హుడైన ఆ అజుడు, మంగళకర మైన పుష్పములతో కూర్చబడిన, విశాలమైన వక్షఃస్థలమునందు వేలాడుతున్న ఆ పూలమాల చేత విదర్భరాజు సోదరి అయిన ఇందుమతి తన కంఠమునందు ఉంచబడిన బాహువులు కలదానినిగా తలచెను.

ఆ స్వయంవరమండపము నందు సమానమైన గుణములు కలిగిన ఇందుమతీ అజుల యొక్క కలయిక చేత సంతోషించిన పురజనులు, ఈ అజమహారాజును పొందిన ఇందుమతి, మేఘము చేత విడువబడిన చంద్రుని పొందిన వెన్నెల వలే, సముద్రుని ప్రవేశించిన భాగీరథి వలే ఉన్నది అని రాజులకు కర్ణ కఠోరమైన ఒకే విధమైన వాక్యమును స్పష్టముగా పలికిరి. ఆ స్వయంవరమండపము నందు ఒక చోట సంతోషముతో కూడిన వరుని యొక్క పక్షము కలిగినవారు, మరియొక చోట విషాదముతో నిండిన రాజ

సమూహము, ప్రాతఃకాలమునందు వికసించిన పద్మములతోనూ , ముదుచుకొని పోయిన కలువలతో కూడిన సరస్సు వలే ఉండెను.

2 - 1 - 1 - 7 सन्दर्भवाक्यानि

1. विवर्णभावं स स भूमिपालः।

వివర్ణభావం స స భూమిపాలః.

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవర మండపము నందు స్వయంవరమాల చేతితో పట్టుకొని తన చెలి అయిన సునందతో కలసి ముందుకు పోవుచూ, ఏ ఏ రాజులను దాటుకుని వెళ్ళుచుండెనో, ఆయా రాజుల ముఖములను వర్ణించు సందర్భంలోనిది.

భావము – ఇందుమతి ఏయే రాజులను దాటుకొని వెళ్లుచుండెనో, ఆయా రాజులయొక్క ముఖములు కాంతివిహీనమైనవి.

2 - वृक्षान्तरं काङ्क्षति षट्पदालिः।

వృక్షాంతరం కాంక్షతి షట్పదాలిః.

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవర మండపము నందు స్వయంవర మాల చేతితో పట్టుకొని తన చెలి అయిన సునందతో కలసి ముందుకు పోవుచూ, అజుని సమీపించిన సందర్భంలోనిది.

భావము – తుమ్మెదల సమూహము బాగా వికసించిన మామిడిచెట్టును సమీపించి మరియొక చెట్టును కోరదు కదా.

3 - को लम्बयेदाहरणाय हस्तम्।

కో లంబయేదాహరణాయ హస్తమ్.

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవర మండపము నందు దిలీప మహారాజు యొక్క పరిపాలనా వైభవాన్ని వర్ణించు సందర్భంలోనిది.

భావము – దిలీప మహారాజు రాజ్యమును పాలించుచుండగా క్రీడామైదానము యొక్క అర్థమార్గము నందు నిదురను పొందిన మత్తాంగనలయొక్క వస్త్రములను వాయువు కూడా కదలించలేకపోయెను. అపహరించుటకు ఎవడు తన చేతిని చాచును.

4- कुमारं प्रत्यग्रहीत्संवरणस्रजेव।

కుమారం ప్రత్యగ్రహీత్ సంవరణస్రజేవ.

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవరమండపము నందు అజమహారాజును చూచిన ఇందుమతి చిరునవ్వుతో అంగీకారమును తెలుపు సందర్భంలోనిది.

భావము – ఇందుమతీ దేవి స్వల్పమైన సిగ్గుతో మనోనైర్మల్యము చేత, ప్రసన్నమైన చూపుతో స్వయంవరమాలను వలే అజుని అంగీకరించెను.

5 - कण्ठे गुणं मूर्तमिवानुरागम्।

కంఠే గుణం మూర్తమివానురాగం.

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవరమండపము నందు అజమహారాజును చూచిన ఇందుమతి చిరునవ్వుతో అంగీకారమును తెలుపు సందర్భంలోనిది.

భావము – ఇందుమతి, కుంకుమపొడి చేత ఎఱ్ఱనైన పూలమాలను మూర్తీభవించిన అనురాగము వలే ధాత్రి అయిన సునంద యొక్క హస్తములతో అజమహారాజు యొక్క కంఠమునందు సరి అయిన ప్రదేశమున వేసెను.

6 - रत्नं समागच्छतु काञ्चनेन।

రత్నం సమాగచ్ఛతు కాంచనేన

కవిపరిచయము – ఈ వాక్యము కాళిదాస మహాకవి చేత రచించబడిన రఘువంశ మహాకావ్యము నందలి ఆరవసర్గ నుండి గ్రహించబడినది. ఇందుమతీ స్వయంవరం అను పాఠ్యభాగం లోనిది.

సందర్భము – విదర్భరాజు సోదరి ఇందుమతి యొక్క స్వయంవరమును పురస్కరించుకొని, స్వయంవరమండపము నందు అజమహారాజును వరింపుమని సునంద ఇందుమతితో పలుకు సందర్భంలోనిది.

భావము – మంచి వంశము చేతనూ, సౌందర్యము చేతనూ, నూతనమైన యౌవనము చేతనూ, వినయమే ప్రధానముగా కలిగిన శ్రుతశీలాది గుణముల చేతనూ నీకు అనురూపుడైన ఈ అజుని నీవు వరింపుము. రత్నము బంగారముతో కలియు గాక.

2 - 1- 1 - 8 **समुचितसमाधानपदं योजयित्वा वाक्यं लिखत।**

1. कविकुलगुरुः कः ?

अ. वेदव्यासः आ. वाल्मीकिः

इ. कालिदासः ई. भवभूतिः

समा- कविकुलगुरुः कालिदासः।

2. इन्दुमती स्वयंवरम् इति पाठ्यभागः कस्मात् सङ्गृहीतः?

अ. रामायणात् आ. रघुवंशात्

आ. महाभारतात् ई. कुमारसम्भवात्

समा- इन्दुमती स्वयंवरम् इति पाठ्यभागः रघुवंशात् सङ्गृहीतः।

3. इन्दुमती स्वयंवरम् इति पाठ्यभागस्य रचयिता कः ?

अ. वेदव्यासः आ. वाल्मीकिः

इ. कालिदासः ई. भवभूतिः

समा- इन्दुमती स्वयंवरम् इति पाठ्यभागस्य रचयिता कालिदासः।

4. पतिंवरा का ?

अ. सुनन्दा आ. शकुन्तला

इ. सावित्री ई. इन्दुमती

समा. पतिंवरा इन्दुमती।

5. अजः कस्य पुत्रः ?

अ. रघोः आ. दिलीपस्य

इ. ककुत्स्थस्य ई. इक्ष्वाकोः

समा. अजः रघोः पुत्रः।

6. विश्वजितः यागस्य प्रयोक्ता कः ?

अ. कालिदासः आ. रघुः

इ. दिलीपः ई. ककुत्स्थः

समा. विश्वजितः यागस्य प्रयोक्ता रघुः।

7. रत्नं केन समागच्छतु ?

अ. रजतेन आ. ताम्रेण

इ. काञ्चनेन ई. मणिना

समा. रत्नं काञ्चनेन समागच्छतु।

8. त्रिविष्टपस्य पुत्रः कः ?

अ. कालिदासः आ. दिलीपः

इ. रघुः ई. जयन्तः

समा.त्रिविष्टपस्य पुत्रः जयन्तः।

9. अजे स्वस्य अभिलाषबन्धं इन्दुमती किमर्थं वक्तुं न शशाक?

अ. शालीनतया आ. क्रोधेन

इ. सङ्कोचेन ई. भयेन

समा. अजे स्वस्य अभिलाषबन्धं इन्दुमती शालीनतया वक्तुं न शशाक।

10."आर्ये! अन्यतः व्रजावः" इति इन्दुमतीं का अवदत् ?

अ. सुनन्दा आ. ननान्दा

इ. शकुन्तला ई. सावित्री

समा. "आर्ये! अन्यतः व्रजावः" इति इन्दुमतीं सुनन्दा अवदत्।

**రచయిత**

డా. ఉపద్రష్ట వేంకటరమణమూర్తి

సంస్కృతశాఖాధ్యక్షులు

యస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విజయవాడ

ఖండం 1

## పద్య సాహిత్యము

## శిష్యేభ్యో దీక్షాప్రదానమ్

## शिष्येभ्यो दीक्षाप्रदानम्

పాఠం-2

2.1.2.0 **లక్ష్యము:** శిష్యేభ్యో దీక్షాప్రదానమ్ అనే ఈ పాఠంలో కవిపరిచయము, పాఠ్యభాగ పరిచయము, పాఠ్యభాగం మొత్తానికి అనువాదము, నిబంధప్రశ్నలు, సమాధానములు, బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు పొందుపరచబడ్డాయి.

2.1.2.1 **కవి పరిచయం:** సంస్కృత వాఙ్మయంలో అశ్వఘోషుడు మహాకవి , అత్యంతప్రసిద్ధుడు, గొప్ప కీర్తి గలవాడు. ఉత్తరభారతదేశము నందు కనిష్క చక్రవర్తి యొక్క ఆస్థానము నందు ఆస్థానకవి పదవిని అలంకరించెను. అంతకు పూర్వము కొంతకాలము మగధరాజు ఆస్థానంలో కవిగా ఉండెను. కాలాంతరమునందు అశ్వఘోషుడు బౌద్ధధర్మం స్వీకరించి, బౌద్ధధర్మప్రచారము కొరకై తన జీవితమును సమర్పించెను.

**అశ్వఘోషుని రచనలు:** కవి శ్రేష్ఠుడైన అశ్వఘోషుని యొక్క కలము నుండి బుద్ధచరితము, సౌందరనందము, శారికాపుత్రప్రకరణము అను మూడు రచనలు వెలువడినవి.

**అశ్వఘోషుని సమయము:** అశ్వఘోషుడు కాళిదాస మహాకవి కంటే ప్రాచీనుడు. క్రీస్తుశకము మొదటి శతాబ్దమునకు చెందిన వాడని విమర్శకులు, వ్యాఖ్యాతలు నిశ్చయించినారు.

**2.1.2.2 పాఠ్యభాగ పరిచయము:** ప్రస్తుత పాఠ్యభాగము అశ్వఘోషుడను మహాకవి చేత రచించబడిన బుద్ధచరిత మహాకావ్యము నుండి సంగ్రహించబడినది. ఈ మహాకావ్యంలో 28 సర్గలు కలవు. బుద్ధుని యొక్క జన్మ మొదలుకొని నిర్వాణ పర్యంతము అనేక విశేషములు వర్ణించబడినవి. బుద్ధ భగవానుని ఉపదేశములు, బౌద్ధ సిద్ధాంతము, బుద్ధుని శిష్యుల చరిత్ర ఇవన్నియు ఈ కావ్యములో వర్ణించబడినవి. ఈ మహాకావ్యము చైనా భాషలోనికి అనువదించబడినది.

**ప్రస్తుత పాఠ్యాంశము :** ప్రస్తుత పాఠ్యాంశము అశ్వఘోషుని చేత రచించబడిన బుద్ధచరితమహాకావ్యము యొక్క 16 లో సర్గనుండి స్వీకరించబడినది. ఈ పాఠ్యభాగము నందు అహింసావ్రతము కలిగినవాడు, గొప్పశ్రేష్ఠుడైన

సన్యాసి, ధర్మగురువు అయిన బుద్ధుడు తన శిష్యులైన కాశ్యపుడు మొదలైన వారికి నిర్వాణతత్వమును ఈవిధముగా ఉపదేశించి, దీక్షను ఇచ్చినాడు.

2.1.2.3 పాఠ్యభాగమునకు అనువాదము :

ततस्तेनर्षिणा ............................तथागतः ॥

తరువాత ఆ ఋషిచే (బుద్ధునిచే) నిర్వాణమనబడు ఆ ధర్మమునందు ఆత్మనిగ్రహముగల అశ్వజిత్ మొదలైన మునులు దీక్షను పొందినవారైరి.నక్షత్రములలో చంద్రునివలె ఐదుగురు భిక్షువుల నడుమ తన మహిమచే విశ్వవిఖ్యాతుడైన ఆ తథాగతుడు (బుద్ధుడు) ప్రకాశించెను.

जनदोषाशय ............................गयां गतः ॥

జనుల దోషములకు నెలవైనదాని నెరిగిన ఈ తథాగతుడు అతనితో(కులాత్మజునితో)– మోక్షమునకు నిర్ధారించబడిన సమయమనునది లేదు. కాబట్టి (సౌగత్యమును) బౌద్ధమును పొందుము అనెను.దిక్కులన్నింటా వ్యాపించిన కీర్తిగల అతని మాటలను విని కులాత్మజుడు ఎండవేడికి తాళలేక నదీ జలమున మునిగిన వానివలె శాంతిని పొందినాడు.ఆ కులాత్మజుడు గృహస్థుడైననూ వెనుకటి అభ్యాసముచే వెంటనే శరీరముతో శుద్ధమైన అర్హతను, మనస్సుతో బుద్ధత్వమును పొందెను.

ఉతికిన తెల్లనివస్త్రమునకు వేసిన రంగు పట్టినట్లు, సద్ధర్మమును వినినంతనే సంతోషముతో అతడు గ్రహించాడు.తెలుసుకోదగినది తెలుసుకున్నవాడు, కృతార్థుడు అయి కూడ తన అలంకారముచే సిగ్గుపడుచున్న కులాత్మజుని చూచి మంచి మాటకారి అయిన బుద్ధుడు పలికెను. అలంకరించుకొనినవాడైనా లేదా తలపై వెంట్రుకలు గొరగబడిన వాడైనా (అన్నింటిని) సమముగా చూచువాడు, ఇంద్రియములను జయించినవాడు ధర్మమును ఆచరించుటకు తగినవాడగుచున్నాడు. చిహ్నములు/గుర్తులు ధర్మమునకు కారణములు కావు. శరీరముతో ఇంటిని విడిచిపెట్టి ఇంద్రియ భోగములను మనస్సులో స్మరించుచూ ఉన్నవాడు అడవియందున్నా ఇంటియందు ఉన్నవాడుగానే చెప్పబడుచున్నాడు. మోహమును, ఇంద్రియములను జయించి, శరీరముతో ఇంటిని విడువక, మనస్సుతో వెళ్ళినవాడు పండితులచే వనమునందున్నవాడుగా చెప్పబడుచున్నాడు.

శత్రుసేనలను జయించవలెనన్న కోరికతో రాజు కవచమును ధరించుచున్నాడు. దోషములను సైన్యమును జయించదలచి భిక్షువు వేషమును ధరించుచున్నాడు. తరువాత మహర్షిచే (బుద్ధునిచే) ఓ భిక్షూ! ఇక్కడకు రమ్ము అని పలుకబడినది. అది విని కులపుత్రుడు/కులాత్మజుడు గృహస్థవేషముతో వచ్చినాడు. అతని అనుచరులు 54 మంది అతనితోపాటే బుద్ధునిచేత

సద్ధర్మమున దీక్షనొసంగబడినారు. బురదపులుముకున్న వస్త్రమును నీటితో కడిగినచో ఆ బురద విడుచును. పూర్వపుణ్యముచే పవిత్రులైన వారు సత్సంగముచే వైరాగ్యమును పొందినారు. అర్హతను పొందిన శిష్యులతో ఎనిమిదిమంది మొదటి దళము/బృందమైనారు. వారిచే అర్చించబడిన బుద్ధుడిట్లనినాడు.

భిక్షువులారా! మీరు కృతార్థులైనారు. దుఃఖముయొక్క అంతమును చేరుకొనినారు. ఇప్పటికీ దుఃఖమును పొందుచున్నవారికి సహాయము చెయ్యండి. మీరు విడివిడిగా భూమినంతటా తిరగండి. మీరందరూ దయాభావం కలవారై ఆ దీనులకు ఉపదేశించండి. నేను స్వయముగా సిద్ధిచే తిరస్కృతులైనవారు, ఋజుభావమున మదించినవారు అయిన కాశ్యపులను జయించుటకు, రాజర్షులకు నెలవైన గయకు వెళ్ళుచున్నాను.

తరువాత తత్త్వము (సత్యము) నెఱిగిన ఆ భిక్షువులు, అతని ఆజ్ఞచే బయలుదేరిరి. ద్వంద్వాతీతుడైన బుద్ధుడునూ గయకు వెళ్ళినాడు.

क्रमात्तपोवनं...................साकं विचेरतुः ॥

క్రమముగా తథాగతుడు తపోవనమునకు వెళ్ళి అక్కడ మునిశ్రేష్ఠుడు, తపోమూర్తియైన కాశ్యపుని చూచెను. తాపము తొలగినవాడు, శాసించగలవాడు అయిన బుద్ధుడు కొండపై, లేదా తోటలో నివసించదగినవాడైనా అతనిని వసతికై యాచించినాడు.ఓర్వలేక అతనిని చంపదలచి ఆ కాశ్యపుడు గొప్ప సర్పమువున్న అగ్నిశాలను అతనికి వసతిగా ఇచ్చెను.

భయములేక, చలించక కూర్చునియున్న ఆ మునిని చూచి పాము కోపముతో విషము క్రక్కెను. ఆ కోపముతో వెళ్ళగక్కిన విషపుమంటచే అగ్నిశాల కాలిపోయెను. ఆ మహాత్మునికి భయపడి అగ్ని ముట్టలేదు. ప్రళయకాలమున లోకము తగులబడినా సృష్టికర్త ప్రకాశించునట్లు అగ్నిశాల ధ్వంసమయినా తపస్సుచే అతడు ప్రకాశించెను. శరీరముకాలక, ఏవైపు నుండి భయములేక, ప్రశాంతముగా కూర్చునియున్న ఆ మహామునిని చూచి ఆశ్చర్యముతో సర్పము ప్రణమిల్లెను.

ఆ ఆశ్రమమునందున్నవారందరు భిక్షువు తగులబడెనని తలచి, బాధతో కన్నీటిముఖములు గలవారై కోలాహలము చేసిరి.

ప్రాతఃకాలమున ఏవిధమైన కలతలేని ముని భిక్షాపాత్రను గైకొని చిరునవ్వుతో కాశ్యపుని చూచెను. గొప్ప ఆశ్చర్యమునుగొలుపు ఆ తపస్వి యొక్క ప్రభావమును చూచినా అతడు లోకమున తనకన్న ఇతరుదెవడు అధికుడు కాడనుకొనెను. తరువాత కరుణతో నిండిన బుద్ధుడు అతని అభిప్రాయమునెఱిగి, అనేకరూపములను ధరించి అతని హృదయమందలి మాలిన్యమును తొలగించెను.

అప్పుడు ఆ కాశ్యపుడు ఆ బుద్ధుని తనకన్న అధికునిగా తలచెను. అతని మహిమచే పరిశుద్ధుడై ధర్మమున (బౌద్ధమున) మనసునుంచెను. అప్పుడు అతని మతమును వైరాగ్యప్రధానమైనదిగా తలచి, ఔరుబిల్వుడు తన 500 మంది అనుయాయులతో బౌద్ధ ధర్మమును స్వీకరించెను.కాశ్యపుడు, ఔరుబిల్వుడు దుఃఖసముద్రమును దాటిరి. కాషాయవస్త్రమును కూడ విడిచిపెట్టిరి. శిష్యులతో కలిసి సంచరించిరి.

2.1.2.4 **నిబంధ ప్రశ్నలు – సమాధానములు :**

1. **शिष्येभ्यो दीक्षाप्रदानम् इत्यस्य पाठ्यभागस्य सारांशं विलिखत ।**

శిష్యేభ్యో దీక్షాప్రదానమ్ ఇత్యస్య పాఠ్యభాగస్య సారాంశం విలిఖత ।

శిష్యేభ్యో దీక్షాప్రదానమ్ అను పాఠ్యభాగమునకు సారాంశమును వ్రాయండి.

లేదా

2. **बुद्धोपदेशान् विवृणुत ।**

బుద్ధోపదేశాన్ వివృణుత ।

బుద్ధుని ఉపదేశములను వివరించండి.

**సమాధానము**

**పరిచయము** : శిష్యేభ్యోదీక్షాప్రదానమ్ అను పాఠ్యభాగము అశ్వఘోష మహాకవిచే రచించబడిన బుద్ధచరితము నుండి గ్రహించబడినది. ఇందులో బుద్ధుడు తన శిష్యులకు బౌద్ధధర్మమున ప్రవేశమును కలిగించు దీక్ష నిచ్చుట వర్ణించబడినది.

**బుద్ధుడు కులాత్మజునకు దీక్షనిచ్చుట :** బుద్ధునిచే నిర్వాణమనబడు ఆ ధర్మమునందు ఆత్మనిగ్రహముగల అశ్వజిత్ మొదలైన మునులు దీక్షను పొందినవారైరి. నక్షత్రములలో చంద్రునివలె ఐదుగురు భిక్షువుల నడుమ తన మహిమచే విశ్వవిఖ్యాతుడైన ఆ తథాగతుడు (బుద్ధుడు) ప్రకాశించెను.

జనుల దోషములకు నెలవైనదాని నెరిగిన ఈ తథాగతుడు అతనితో (కులాత్మజునితో)– మోక్షమునకు నిర్ధారించబడిన సమయమనునది లేదు. కాబట్టి (సౌగత్యమును) బౌద్ధమును పొందుము అనెను. దిక్కులన్నింటా వ్యాపించిన కీర్తిగల అతని మాటలను విని కులాత్మజుడు ఎండవేడికి తాళలేక నదీజలమున మునిగిన వానివలె శాంతిని

పొందినాడు.ఆ కులాత్మజుడు గృహస్థుడైననూ వెనుకటి అభ్యాసముచే వెంటనే శరీరముతో శుద్ధమైన అర్హతను, మనస్సుతో బుద్ధత్వమును పొందెను.

ఉతికిన తెల్లనివస్త్రమునకు వేసిన రంగు పట్టినట్లు, సద్ధర్మమును విన్నంతనే సంతోషముతో అతడు గ్రహించాడు.

తెలుసుకోదగినది తెలుసుకున్నవాడు, కృతార్థుడు అయి కూడ తన అలంకారముచే సిగ్గుపడుచున్న కులాత్మజుని చూచి మంచి మాటకారి అయిన బుద్ధుడు పలికెను.

**బుద్ధుని ఉపదేశము :** అలంకరించుకొనినవాడైనా లేదా తలపై వెంట్రుకలు గొరగబడిన వాడైనా (అన్నింటిని) సమముగా చూచువాడు, ఇంద్రియములను జయించినవాడు ధర్మమును ఆచరించుటకు తగినవాడగుచున్నాడు. చిహ్నములు/గుర్తులు ధర్మమునకు కారణములు కావు.శరీరముతో ఇంటిని విడిచిపెట్టి ఇంద్రియ భోగములను మనస్సులో స్మరించుచూ ఉన్నవాడు అడవియందున్నా ఇంటియందు ఉన్నవాడుగానే చెప్పబడుచున్నాడు.మోహమును, ఇంద్రియములను జయించి, శరీరముతో ఇంటిని విడువక, మనస్సుతో వెళ్ళినవాడు పండితులచే వనమునందున్నవాడుగా చెప్పబడుచున్నాడు.

శత్రుసేనలను జయించవలెనన్న కోరికతో రాజు కవచమును ధరించుచున్నాడు. దోషములను సైన్యమును జయించదలచి భిక్షువు వేషమును ధరించుచున్నాడు.

తరువాత మహర్షిచే (బుద్ధునిచే) ఓ భిక్షూ! ఇక్కడకు రమ్ము అని పలుకబడినది. అది విని కులపుత్రుడు/కులాత్మజుడు గృహస్థవేషముతో వచ్చినాడు.అతని అనుచరులు 54 మంది అతనితోపాటే బుద్ధునిచేత సద్ధర్మమున దీక్షనొసంగబడినారు. బురదపులుముకున్న వస్త్రమును నీటితో కడిగినచో ఆ బురద విడుచును. పూర్వపుణ్యముచే పవిత్రులైన వారు సత్సంగముచే వైరాగ్యమును పొందినారు. అర్హతను పొందిన శిష్యులతో ఎనిమిదిమంది మొదటి దళము/బృందమైనారు. వారిచే అర్చించబడిన బుద్ధుడిట్లనినాడు.

**బుద్ధుని మార్గదర్శనము :** భిక్షువులారా! మీరు కృతార్థులైనారు. దుఃఖముయొక్క అంతమును చేరుకొనినారు. ఇప్పటికీ దుఃఖమును పొందుచున్నవారికి సహాయము చెయ్యండి. మీరు విడివిడిగా భూమినంతటా తిరగండి. మీరందరూ దయాభావం కలవారై ఆ దీనులకు ఉపదేశించండి. నేను స్వయముగా సిద్ధిచే తిరస్కృతులైనవారు, ఋజుభావమున మదించినవారు అయిన కాశ్యపులను జయించుటకు, రాజర్షులకు నెలవైన గయకు వెళ్ళుచున్నాను. తరువాత తత్త్వము (సత్యము) నెఱిగిన ఆ భిక్షువులు, అతని ఆజ్ఞచే బయలుదేరిరి. ద్వంద్వాతీతుడైన బుద్ధుడునూ గయకు వెళ్ళినాడు.

**కాశ్యపుడు, ఔరుబిల్వుడు బౌద్ధమును స్వీకరించుట :**క్రమముగా తథాగతుడు తపోవనమునకు వెళ్ళి అక్కడ మునిశ్రేష్ఠుడు, తపోమూర్తియైన కాశ్యపుని చూచెను. తాపము తొలగినవాడు, శాసించగలవాడు అయిన బుద్ధుడు కొండపై, లేదా తోటలో నివసించదగినవాడైనా అతనిని వసతికై యాచించినాడు. ఓర్వలేక అతనిని చంపదలచి ఆ కాశ్యపుడు గొప్ప సర్పమువున్న అగ్నిశాలను అతనికి వసతిగా ఇచ్చెను. భయములేక, చలించక కూర్చునియున్న ఆ మునిని చూచి పాము కోపముతో విషము క్రక్కెను. ఆ కోపముతో వెళ్ళగ్రక్కిన విషపుమంటచే అగ్నిశాల కాలిపోయెను. ఆ మహాత్మునికి భయపడి అగ్ని ముట్టలేదు.

ప్రళయకాలమున లోకము తగులబడినా సృష్టికర్త ప్రకాశించునట్లు అగ్నిశాల ధ్వంసమయినా తపస్సుచే అతడు ప్రకాశించెను. శరీరముకాలక, ఏవైపు నుండి భయములేక, ప్రశాంతముగా కూర్చునియున్న ఆ మహామునిని చూచి ఆశ్చర్యముతో సర్పము ప్రణమిల్లెను.

ఆ ఆశ్రమమునందున్నవారందరు భిక్షువు తగులబడెనని తలచి, బాధతో కన్నీటిముఖములు గలవారై కోలాహలము చేసిరి. ప్రాతఃకాలమున ఏవిధమైన కలతలేని ముని భిక్షాపాత్రను గైకొని చిరునవ్వుతో కాశ్యపుని చూచెను. గొప్ప ఆశ్చర్యమునుగొలుపు ఆ తపస్వి యొక్క ప్రభావమును చూచినా అతడు లోకమున తనకన్న ఇతరుదెవడు అధికుడు కాడనుకొనెను.

తరువాత కరుణతో నిండిన బుద్ధుడు అతని అభిప్రాయమునెఱిగి, అనేకరూపములను ధరించి అతని హృదయమందలి మాలిన్యమును తొలగించెను. అప్పుడు ఆ కాశ్యపుడు ఆ బుద్ధుని తనకన్న అధికునిగా తలచెను. అతని మహిమచే పరిశుద్ధుడై ధర్మమున (బౌద్ధమున) మనసునుంచెను. అప్పుడు అతని మతమును వైరాగ్యప్రధానమైనదిగా తలచి, ఔరుబిల్వుడు తన 500 మంది అనుయాయులతో బౌద్ధ ధర్మమును స్వీకరించెను. కాశ్యపుడు, ఔరుబిల్వుడు దుఃఖసముద్రమును దాటిరి. కాషాయవస్త్రమును కూడ విడిచిపెట్టిరి. శిష్యులతో కలిసి సంచరించిరి.

2.1.2.5 **బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు :**

1. शिष्येभ्यः दीक्षाप्रदानम् इति पाठ्यभागस्य रचयिता कः ?

अ. कालिदासः आ. अश्वघोषः

इ. विष्णुशर्मा ई. वेदव्यासः

समा- शिष्येभ्यः दीक्षाप्रदानम् इति पाठ्यभागस्य रचयिता अश्वघोषः।

2. शिष्येभ्यः दीक्षाप्रदानम् इति पाठ्यभागः कस्मात् सङ्गृहीतः?

अ. रघुवंशात्     आ. बुद्धचरितात्

आ.पञ्चतन्त्रात्     ई. चम्पूरामायणात्

समा- शिष्येभ्यः दीक्षाप्रदानम् इति पाठ्यभागः बुद्धचरितात् सङ्गृहीतः।

3. बुद्धचरितमहाकाव्ये कति सर्गाः सन्ति ?

अ. द्वाविंशतिः     आ. पञ्चविंशतिः

इ. षड्विंशतिः     ई. अष्टाविंशतिः

समा- बुद्धचरितमहाकाव्ये अष्टाविंशतिः सर्गाः सन्ति ।

4. भगवान् बुद्धः केभ्यः दीक्षां प्रयच्छति?

अ. मानवेभ्यः     आ. दानवेभ्यः

इ. शिष्येभ्यः     ई. मित्रेभ्यः

समा. भगवान् बुद्धः शिष्येभ्यः दीक्षां प्रयच्छति।

5. शिष्येभ्यः भगवान् बुद्धः किम् उपदिदेश ?

अ. धर्मतत्त्वम्     आ. शान्तितत्त्वम्

इ. मोक्षतत्त्वम्     ई. ज्ञानतत्त्वम्

समा. शिष्येभ्यः भगवान् बुद्धः मोक्षतत्त्वम् उपदिदेश।

6. बुद्धस्य उपदेशं श्रुत्वा कः शान्तिं प्राप्तवान् ?

अ. कुलपुत्रः     आ. अश्वघोषः

इ. कालिदासः     ई. अश्वजित्

समा.बुद्धस्य उपदेशं श्रुत्वा कुलपुत्रः शान्तिं प्राप्तवान् ।

7. कुलपुत्रेण सह कति जनेभ्यः बुद्धः सन्यासदीक्षां दत्तवान् ?

अ. एक पञ्चाशत्     आ. चतुःपञ्चाशत्

इ. अष्ट पञ्चाशत्     ई. पञ्चाशत्

समा. कुलपुत्रेण सह चतुःपञ्चाशत् जनेभ्यः बुद्धः सन्यासदीक्षां दत्तवान् ।

8. पूर्वजन्मना पूताः कथं विरज्जिताः?

अ. धर्मकार्येण     आ. पापकर्मणा

इ. सत्सङ्गेन ई. परोपकारेण

समा.पूर्वजन्मना पूताः सत्सङ्गेन विरज्जिताः।

9. कल्पान्ते लोके दग्धे अपि कः राजते ?

अ. पितामहः आ. मातामहः

इ. सर्वेश्वरः ई. परमेश्वरः

समा. कल्पान्ते लोके दग्धे अपि पितामहः राजते।

10. कः स्व पञ्चशतैः अनुचरैः सह बौद्धधर्मं स्वीकृतवान् ?

अ. चारुदत्तः आ. बिन्दुसारः

इ. औरुबिल्वः ई. चन्द्रगुप्तः

समा. औरुबिल्वः स्व पञ्चशतैः अनुचरैः सह बौद्धधर्मं स्वीकृतवान् ।

రచయిత

**డా॥ ధూళిపాళ రామకృష్ణ**

సంస్కృతాధ్యాపకులు

మారిస్ స్టెల్లా కళాశాల

విజయవాడ.

Unit -2 ఖండం – 2

## गङ्गावतरणम् - भोजः

## గంగావతరణమ్ – భోజమహారాజు

2 – 2 – 1 – 1 లక్ష్యము "గంగావతరణమ్" అనే ఈ పాఠంలో కవిపరిచయము, పాఠ్యభాగపరిచయము, పాఠ్యభాగము మొత్తమునకు పూర్తిగా అనువాదము, నిబంధప్రశ్నలు-సమాధానములు, సందర్భ వాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛిక ప్రశ్నలు-సమాధానములు పొందుపరచబడినవి.

2 – 2 – 1 – 2 కవిపరిచయము- శ్రవ్యము, దృశ్యము అని కావ్యము రెండురకములుగా లాక్షణిక శిరోమణులచే వర్గీకరించబడినది. వినుటకు తగినది శ్రవ్యము. చూచుటకు తగినది దృశ్యము. పద్యకావ్యము గద్యకావ్యము, చంపూకావ్యము అని శ్రవ్యకావ్యము మూడు విధములుగా విభజించ బడినది. ఆలంకారికులలో మొదట దండి మహాకవిచే "గద్యపద్యమయీ కాచిత్ చంపూరిత్యభిధీయతే" గద్య-పద్య మయమైనది చంపువు అని చంపూకావ్యమునకు లక్షణము చెప్పబడినది.

చంపుకావ్యరచయితలలో భోజ మహారాజు పేరు సగౌరవముగా తలచబడుచున్నది. ధారానగరాధీశుడైన భోజుడు పదకొండవ శతాబ్దమునందు వెలుగొందెను.

**గద్యానుబంధపదమిశ్రితపద్యసూక్తిః**
**హృద్యా హి వాద్యకలయా కలితేవ గీతిః .**
**తస్మాత్ దధాతు కవిమార్గజుషాం సుఖాయ**
**చంపూప్రబంధరచనారసనా మదీయా.**

అని సుకవి అయిన భోజరాజు ఆదికావ్యమైన వాల్మీకిరామాయణమును అనుసరించి చంపూకావ్య రచన పట్ల మనకు ఏర్పడిన అభిరుచిని వెల్లడించినాడు.

**కవిషు వాదిషు భోగిషు దేహిషు**
**ద్రవిణవత్సు సతాముపకారిషు.**
**ధనిషు ధన్విషు ధర్మధనేష్వపి**
**క్షితితలే నహి భోజసమో నృపః.**

"ఈ భూమియందు కవులు, వాదించువారు, భోగులు, మంచి దేహము (దారుఢ్యము) కలవారు, ద్రవిణము (ధనము) కలవారు, సజ్జనులకు ఉపకారము చేయువారు, ధనస్సును ధరించిన వీరులు, ధర్మమను ధనము కలవారలలో భోజునితో సమానమైన రాజు లేదు" అని భోజమహారాజును గూర్చి ప్రసిద్ధమైన ప్రశంస కలదు.

చంపూరామాయణం కావ్యము యొక్క బాలకాండ నుండి సుందరకాండ వరకు భోజరాజుచే రచించబడినది. యుద్ధకాండము శ్రీ లక్ష్మణసూరిచే, ఉత్తరకాండము శ్రీ వేంకట రాజ పండితుని చేత వ్రాయబడినవి. ఆ విధముగా కావ్యము పూర్తి అయినది.

2 - 2 - 1 – 3 పాఠ్యభాగ పరిచయము - "గంగావతరణమ్" అను శీర్షికతో కూడిన ప్రస్తుత పాఠ్యభాగము చంపూరామాయణము లోని బాలకాండ నుండి సంగ్రహించ బడినది. ఇందులో ఆదర్శముగా తీసుకొనదగిన ఆచార్యుడు విశ్వామిత్ర మహర్షి, ఆదర్శముగా చెప్పుకొనదగిన శిష్యుడైన శ్రీరామునకు పవిత్రమైన గంగావతరణ కథను బోధించుచున్నాడు. కార్యమును సిద్ధింపజేసుకొనుటలో పట్టుదల గల భగీరథుడు –

**"విఘ్నైర్ముహుర్ముహురపి ప్రతిహన్యమానాః**

**ప్రారబ్ధముత్తమగుణాః న పరిత్యజన్తి."**

**"న నిశ్చితార్థాద్విరమన్తి ధీరాః."** అను సూక్తి రత్నములకు ఉదాహరణము వంటివాడు. **"సుపుత్రః కులదీపకః"** అను పెద్దల మాటను అనుసరించి భగీరథుడు తన వంశోద్ధారకుడైనాడు.

2 - 2 - 1 - 4 పాఠ్యభాగమునకు అనువాదము-

గద్యము

శ్రీరామచంద్రుడు విశ్వామిత్రుని యొక్క జన్మవృత్తాంతము విని, ఆ రాత్రిని గడిపెను. దిరిసెన పువ్వుల గుత్తి వలె అతి మనోహరమైన సంధ్యారాగము నందు ఉన్న అరుణకాంతులతో తూర్పుదిక్కు ఎర్రబడి ఉండగా, శోణా నదియందు ప్రాతఃకాలమునందు చేయవలసిన పనులను ఆచరించెను. తరువాత విశ్వామిత్రునితో గంగానదిని అనుసరించు మార్గమున బయలుదేరెను.

1. సహజముగానే పవిత్రమైన నీరు కలిగిన, ధర్మకార్యములను ఆచరించువారికి ఆనందమును కలిగించే, వేదప్రతిపాద్యమైన కామధేనువు వలే ఉన్న గంగానదిని చేరెను. స్వచ్ఛమైన పాలను కలిగియున్న ఇంద్రుడు లేదా ఎద్దుకు ఆనందమును కలిగించు, వేదములందు వర్ణింపబడిన కామధేనువు వలె ఉన్న గంగానదిని చేరుకొనెను.

అటు పిమ్మట గంగానది కథను వినవలెనని కోరుచున్న రామునితో విశ్వామిత్రుడు ఈ విధముగా పలికెను.

2. పూర్వము మేరు పర్వతమునకు మనోరమ అని పేరుగల కుమార్తె ఉండెను. ఆమెను పర్వతరాజు హిమవంతుడు వివాహమాడెను.

3. పర్వతరాజు హిమవంతునకు ఇరువురు కుమార్తెలు. వారిలో మందాకిని ఒకతె. మరియొకరు సాక్షాత్తు పరమేశ్వరుని భార్య.

4. దేవతలు ఆ మందాకినీ నదిని స్వర్గమునకు తీసుకుని వెళ్లగా పర్వతరాజు హిమవంతుడు తన కుమార్తె అయిన పార్వతిని పరమశివునికి ఇచ్చి వివాహము చేసెను.

5. ఓ శ్రీ రామచంద్ర ! విధి పూర్వకముగా అర్పించు హవిస్సులను స్వీకరించు అగ్ని దేవునివలె మందాకిని కూడా ఏ విధముగా మూడు విధములుగా ఐనదో తెలియజేయగలను వినుము.

(అగ్ని ఆవాహనీయము, గార్హపత్యము, దాక్షిణాయనము అని మూడు విధములు. అదే విధముగా గంగానది కూడా స్వర్గలోకమున, భూలోకమున, పాతాళలోకమున ప్రవహిస్తూ మూడు రూపములను పొందినది.)

6. సూర్యవంశపు రాజైన సగరుడు బ్రహ్మచర్యాశ్రమం వదలి, కేశిని సుమతి అనే ఇద్దరు కన్యలను వివాహము వేసుకొని, అయోధ్యా నగరమును పరిపాలించుచుండెను.

7. ఆ సగరుడు పుత్రులను కోరిన వాడై, తన భార్యలతో సహా వంద సంవత్సరములు తపస్సును ఆచరించెను. అంతట భృగుమహర్షి సంతోషించినవాడై కుమారుల సంపదను అనుగ్రహించెను.

8. సగరుని భార్య అయిన, విదర్భ రాజపుత్రిక అయిన కేశిని అసమంజుడను కుమారునికి జన్మనిచ్చింది. మరియొక భార్య సుమతి అరవై వేల కుమారులను పొందెను.

9. చెడుప్రవర్తన కలిగిన అసమంజుని రాజ్యమునుండి బహిష్కరించి, సగరుడు అశ్వమేధయాగమును ప్రారంభించినవాడై గుఱ్ఱమును వదిలిపెట్టను.

10. అశ్వమేధయాగమునకై వదలి పెట్టబడిన ఆ గుర్రము రాక్షసరూపంలో వచ్చిన ఇంద్రునిచే అపహరించినబడినది. అంతట పోయిన గుఱ్ఱమును వెదకుటకు సుమతి కుమారులైన అరవైవేలమంది బయలుదేరిరి.

11. సగరుని యొక్క అరవై వేల మంది కుమారులు పర్వతములతో కూడిన భూమిని త్రవ్వుచూ, తమ కాలిగోళ్ళకాంతులతో పాతాళ లోకమంతటనూ చీకటిని పోగొట్టి వెలుగును నింపిరి.

12. ఆ వీరులందరూ తపస్సు చేత ప్రకాశించుచున్న చీకట్లను నాశనము చేసే, కపిలమహర్షి యొక్క కోపాగ్ని యందు మిడతల వలె నశించిపోయిరి.

13. అటు పిమ్మట అసమంజుని కుమారుడు, తన మనుమడు అయిన అంశుమంతునితో గుర్రమును తీసుకుని వచ్చి నీవు ఈ యాగమును పూర్తిచేయుము అని పలికెను.

14. అంశుమంతుడు కూడా పాతాళమునకు వెళ్ళి, అక్కడ బూడిదకుప్పలుగా పడి ఉన్న పితరులను చూచి కన్నీటితో మిక్కిలి దుఃఖమును పొందినవాడై, వారికి తర్పణములను ఇవ్వవలెననెడి కోరికతో తిరుగుతుండగా యాగాశ్వము కనిపించెను.

15. వారి మేనమామ అయిన గరుత్మంతుడు అంశుమంతునితో "ఓ ఆయుష్మంతుడా! గంగానదిని ఈ పాతాళలోకమునకు తీసుకొని రమ్ము. అప్పుడే వీరికి ఉత్తమ లోకములు ప్రాప్తించగలవు. ఇదియే సరియైన మార్గము" అని పలికెను

16. యాగాశ్వమును తిరిగి పొందిన సగరుడు కుమారుల మరణవార్తను విని మిక్కిలి దుఃఖించినవాడై, యాగమును పూర్తి చేసి తానుకూడా మరణించెను.

17. అటు పిమ్మట అంశుమంతుడు చాలాకాలము రాజ్యమును పరిపాలించి, తన కుమారుడైన దిలీపుని యందు రాజ్యభారమును ఉంచి, హిమాలయములకు వెళ్ళి తపస్సును ఆచరించెను.

18. దిలీపుడు కూడా మరణించిన తరువాత, జరిగిన వృత్తాంతమును విని, అతని కుమారుడైన భగీరథుడు దేవనది అయిన గంగను మానవలోకపు నదిగా చేయుటకు నిశ్చయించుకొనెను.

19. అటు పిమ్మట గోకర్ణక్షేత్రమును చేరి భగీరథుడు తపస్సు చేయుచుండగా, దయాస్వరూపుడైన పరమేశ్వరుడు ఆకాశము నుండి పడే గంగానదిని ధరించుటకు అంగీకరించెను.

20. అంతట కెరటముల సమూహముతో కప్పబడిన దిగంత గగనాంతరములు కల చంద్రుడనెడి శంఖముతో కూడిన, నక్షత్రములనెడి ముత్యములతో కప్పబడిన...

21. తన కెరటములచే ఆకర్షింపబడిన సూర్యుని యొక్క గుఱ్ఱములచే ఆయాసపెట్టబడిన సూర్యుని రథసారథియగు అరుణుడు కలిగిన, నురగలచే కప్పబడిన తన వాహనమైన ఐరావతమనెడి ఏనుగును వెతుకుటయందు నిమగ్నమైన ఇంద్రుడు కలిగిన....

22. మొలకెత్తుతున్న చిగురుటాకుల చే ఊహింపబడుచున్న, నందనవనము లోని వృక్షములను ముంచివేసిన, నీటిప్రవాహమే ఆకాశమార్గమగుటచే, దిక్కులు తెలియని సూర్యుడు కలిగిన...

23. సుడిగుండములనెడి గోతుల యందు పడినవై, దేవతల విమానములు తేలుట, మునుగుటను పొందినవై, నల్లని మేఘములనెడి నాచుచే చేయబడిన వరుసల గల దిగంతములతో...

24. గొప్ప గర్వముతో నిండిన దేవనది అయిన మందాకిని పార్వతీ భర్త అయిన పరమ శివుని యొక్క దట్టమైన జడల సమూహముతో నిండిన అడవి వంటి నోటి యందు పడెను.

25. పరమ శివుని యొక్క జటాజూటము నుండి బయటపడే మార్గము లేని మందాకిని గడ్డిపరక చివరిభాగము నందు ఉన్న మంచుబిందువుతో సమానత్వమును పొందెను.

26. శివుని జటాజూటమునందు ఆ గంగానదిని చూడలేకపోవుట వలన భగీరథుడు, విధి యొక్క క్రూరత్వము వలన క్షీణించిన కోరిక కలవాడై పరమేశ్వరుని ప్రార్థించెను.

27. భగీరథుని ప్రార్థనచే సంతోషించిన ఆ పరమశివునిచే వదిలిపెట్టబడిన గంగానది ఏడుపాయలుగా మారినదై, హిమవత్పర్వతాలకు పై భాగమునందున్న బిందుసరస్సు నందు పడెను.

28. ఆ ఏడుపాయలలో మూడుపాయలు తూర్పుదిక్కునకు వెళ్ళినవి. మూడుపాయలు పడమటి దిక్కునకు వెళ్ళినవి. మిగిలినది పితృకార్యములు చేయుటకు సిద్ధపడుతున్న భగీరథుని మార్గమును అనుసరించినది.

29. ఆ విధముగా ప్రవహించుచున్న గంగానది జహ్నుమహర్షి యొక్క యాగభూమిని ముంచివేసినది. అంతట కోపించిన జహ్నుమహర్షి ఆ నదిని పూర్తిగా త్రాగి వేసి, అటుపిమ్మట శాంతించినవాడై చెవిమార్గము ద్వారా వదిలిపెట్టెను.

30. జహ్నుమహర్షిచే వదలిపెట్టబడిన గంగానదీ ప్రవాహముతో తన పితరులను స్వర్గలోకమునకు పంపించినవాడై, తన కోరిక పూర్తిగా సఫలమగుటచే భగీరథుడు తన నగరమును చేరుకొనెను.

గద్యము – అటు పిమ్మట శ్రీరాముడు గంగానదీ వృత్తాంతమును విని, ఆ నదిని దాటి ఒక విశాలమైన నగరమును చేరుకొని ఇది ఏ నగరమని విశ్వామిత్రుని అడిగెను.

2 -2 -1 – 5 **निबन्धप्रश्नाः** నిబంధప్రశ్నలు

1. चम्पूकाव्यलक्षणं निर्दिश्य चम्पूरामायणस्य स्थानम् उपपादयत।
2. गङ्गासरितः वैशिष्ट्यम् उपवर्णयत।
3. अमर्त्यतरङ्गिणी कथं मर्त्यतरङ्गिणी बभूव ?
4. भगीरथः किं निमितीकृत्य घोरं तपस्तपे ?

కవిపరిచయము – "గంగావతరణమ్" అను ప్రస్తుత పాఠ్యభాగము చంపూరామాయణము లోని బాలకాండ నుండి సంగ్రహించ బడినది. చంపుకావ్యరచయితలలో భోజమహారాజు పేరు సగౌరవముగా తలచబడుచున్నది. ధారా నగరాధీశుడైన భోజుడు పదకొండవ శతాబ్దమునకు చెందినవాడు.

ఇందులో ఆదర్శముగా తీసుకొనదగిన ఆచార్యుడు విశ్వామిత్ర మహర్షి, ఆదర్శముగా చెప్పుకొనదగిన శిష్యుడైన శ్రీరామునకు పవిత్రమైన గంగావతరణ కథను బోధించుచున్నాడు. కార్యమును సిద్ధింపజేసుకొనుటలో పట్టుదల గల భగీరథుడు – "సుపుత్రః కులదీపకః" అను పెద్దల మాటను అనుసరించి భగీరథుడు తన వంశోద్ధారకుడైనాడు.

పాఠ్యభాగ సారాంశము –శ్రీరామచంద్రుడు విశ్వామిత్రుని యొక్క జన్మవృత్తాంతము విని, ఆ రాత్రిని గడిపెను. దిరిసెన పువ్వుల గుత్తి వలె అతి మనోహరమైన సంధ్యారాగము నందు ఉన్న అరుణకాంతులతో తూర్పుదిక్కు ఎర్రబడి ఉండగా, శోణా నదియందు ప్రాతఃకాలమునందు చేయవలసిన పనులను ఆచరించెను. తరువాత విశ్వామిత్రునితో గంగానదిని అనుసరించు మార్గమున బయలుదేరెను. సహజముగానే పవిత్రమైన నీరు కలిగిన, ధర్మకార్యములను ఆచరించువారికి ఆనందమును కలిగించే, వేదప్రతిపాద్యమైన కామధేనువు వలే ఉన్న గంగానదిని చేరెను. స్వచ్ఛమైన పాలను కలిగియున్న ఇంద్రుడు లేదా ఎద్దుకు ఆనందమును కలిగించు, వేదములందు వర్ణింపబడిన కామధేనువు వలె ఉన్న గంగానదిని చేరుకొనెను.

అటు పిమ్మట గంగానది కథను వినవలెనని కోరుచున్న రామునితో విశ్వామిత్రుడు ఈ విధముగా పలికెను.

పూర్వము మేరుపర్వతమునకు మనోరమ అని పేరుగల కుమార్తె ఉండెను. ఆమెను పర్వతరాజు హిమవంతుడు వివాహమాడెను. పర్వతరాజు హిమవంతునకు ఇరువురు కుమార్తెలు. వారిలో మందాకిని ఒకతె. మరియొకరు సాక్షాత్తు పరమేశ్వరుని భార్య. దేవతలు ఆ మందాకినీ నదిని స్వర్గమునకు తీసుకుని వెళ్లగా పర్వతరాజు హిమవంతుడు తన కుమార్తె అయిన పార్వతిని పరమశివునికి ఇచ్చి వివాహము చేసెను. ఓ శ్రీ రామచంద్ర! విధి పూర్వకముగా అర్పించు హవిస్సులను స్వీకరించు అగ్ని దేవునివలె మందాకిని కూడా ఏ విధముగా మూడు విధములుగా ఐనదో తెలియజేయగలను వినుము.

(అగ్ని ఆవాహనీయము, గార్హపత్యము, దాక్షిణాయనము అని మూడు విధములు. అదే విధముగా గంగానది కూడా స్వర్గలోకమున, భూలోకమున, పాతాళలోకమున ప్రవహిస్తూ మూడు రూపములను పొందినది.)

సూర్యవంశపు రాజైన సగరుడు బ్రహ్మచర్యాశ్రమం వదలి, కేశిని సుమతి అనే ఇద్దరు కన్యలను వివాహము వేసుకొని, అయోధ్యా నగరమును పరిపాలించుచుండెను. ఆ సగరుడు పుత్రులను కోరిన వాడై, తన భార్యలతో సహా వంద

సంవత్సరములు తపస్సును ఆచరించెను. అంతట భృగుమహర్షి సంతోషించినవాడై కుమారుల సంపదను అనుగ్రహించెను.

సగరునిభార్యఅయిన, విదర్భరాజపుత్రిక అయిన కేశిని అసమంజుడను కుమారునికి జన్మనిచ్చింది. మరియొక భార్య సుమతి అరవై వేల కుమారులను పొందెను. చెడు ప్రవర్తన కలిగిన అసమంజుని రాజ్యమునుండి బహిష్కరించి, సగరుడు అశ్వమేధయాగమును ప్రారంభించినవాడై గుఱ్ఱమును వదిలిపెట్టను.అశ్వమేధ యాగమునకై వదలి పెట్టబడిన ఆ గుర్రము రాక్షసరూపంలో వచ్చిన ఇంద్రునిచే అపహరించినబడినది. అంతట పోయిన గుఱ్ఱమును వెదకుటకు సుమతి కుమారులైన అరవైవేల మంది బయలుదేరిరి. సగరుని యొక్క అరవైవేల మంది కుమారులు పర్వతములతో కూడిన భూమిని త్రవ్వచూ, తమ కాలిగోళ్ళకాంతులతో పాతాళ లోకమంతటనూ చీకటిని పోగొట్టి వెలుగును నింపిరి. ఆ వీరులందరూ తపస్సు చేత ప్రకాశించుచున్న చీకట్లను నాశనము చేసే, కపిలమహర్షి యొక్క కోపాగ్ని యందు మిడతల వలె నశించిపోయిరి.

అటు పిమ్మట అసమంజుని కుమారుడు, తన మనుమడు అయిన అంశుమంతునితో గుర్రమును తీసుకుని వచ్చి నీవు ఈ యాగమును పూర్తిచేయుము అని పలికెను. అంశుమంతుడు కూడా పాతాళమునకు వెళ్ళి, అక్కడ బూడిదకుప్పలుగా పడి ఉన్న పితరులను చూచి కన్నీటితో మిక్కిలి దుఃఖమును పొందినవాడై, వారికి తర్పణములను ఇవ్వవలెననెడి కోరికతో తిరుగుతుండగా యాగాశ్వము కనిపించెను. వారి మేనమామ అయిన గరుత్మంతుడు అంశుమంతునితో "ఓ ఆయుష్మంతుడా! గంగానదిని ఈ పాతాళలోకమునకు తీసుకొని రమ్ము. అప్పుడే వీరికి ఉత్తమ లోకములు ప్రాప్తించగలవు. ఇదియే సరియైన మార్గము" అని పలికెను. యాగాశ్వమును తిరిగి పొందిన సగరుడు కుమారుల మరణవార్తను విని మిక్కిలి దుఃఖించినవాడై, యాగమును పూర్తి చేసి తానుకూడా మరణించెను.

అటు పిమ్మట అంశుమంతుడు చాలాకాలము రాజ్యమును పరిపాలించి, తన కుమారుడైన దిలీపుని యందు రాజ్యభారమును ఉంచి, హిమాలయములకు వెళ్ళి తపస్సును ఆచరించెను. దిలీపుడు కూడా మరణించిన తరువాత, జరిగిన వృత్తాంతమును విని, అతని కుమారుడైన భగీరథుడు దేవనది అయిన గంగను మానవలోకపు నదిగా చేయుటకు నిశ్చయించుకొనెను. అటు పిమ్మట గోకర్ణక్షేత్రమును చేరి భగీరథుడు తపస్సు చేయుచుండగా, దయాస్వరూపు డైన పరమేశ్వరుడు ఆకాశము నుండి పడే గంగానదిని ధరించుటకు అంగీకరించెను. కెరటముల సమూహముతో కప్పబడిన దిగంత గగనాంతరములు కల చంద్రుడనెడి శంఖముతో కూడిన, నక్షత్రము లనెడి

ముత్యములతో కప్పబడిన, తన కెరటములచే ఆకర్షింపబడిన సూర్యుని యొక్క గుఱ్ఱములచే ఆయాసపెట్టబడిన సూర్యుని రథసారథియగు అరుణుడు కలిగిన, నురగలచే కప్పబడిన తన వాహనమైన ఐరావతమనెడి ఏనుగును వెతుకుటయందు నిమగ్నమైన ఇంద్రుడు కలిగిన.... మొలకెత్తుతున్న చిగురుటాకులచే ఊహింపబడుచున్న, నందనవనము లోని వృక్షములను ముంచివేసిన, నీటిప్రవాహమే ఆకాశమార్గమగుటచే, దిక్కులు తెలియని సూర్యుడు కలిగిన, సుడిగుండములనెడి గోతుల యందు పడినవై, దేవతల విమానములు తేలుట, మునుగుటను పొందినవై, నల్లని మేఘములనెడి నాచుచే చేయబడిన వరుసల గల దిగంతములతో. గొప్ప గర్వముతో నిండిన దేవనది అయిన మందాకిని పార్వతి భర్త అయిన పరమ శివుని యొక్క దట్టమైన జడల సమూహముతో నిండిన అడవి వంటి నోటి యందు పడెను.పరమ శివుని యొక్క జటాజూటము నుండి బయటపడే మార్గము లేని మందాకిని గడ్డిపరక చివరిభాగము నందు ఉన్న మంచుబిందువుతో సమానత్వమును పొందెను.

శివుని జటాజూటమునందు ఆ గంగానదిని చూడలేకపోవుట వలన భగీరథుడు, విధి యొక్క క్రూరత్వము వలన క్షీణించిన కోరిక కలవాడై పరమేశ్వరుని ప్రార్థించెను.భగీరథుని ప్రార్థనచే సంతోషించిన ఆ పరమశివునిచే వదిలిపెట్టబడిన గంగానది ఏడుపాయలుగా మారినదై, హిమవత్పర్వతాలకు పై భాగమునందున్న బిందుసరస్సు నందు పడెను. ఆ ఏడుపాయలలో మూడుపాయలు తూర్పుదిక్కునకు వెళ్ళినవి. మూడుపాయలు పడమటి దిక్కునకు వెళ్ళినవి. మిగిలినది పితృకార్యములు చేయుటకు సిద్ధపడుతున్న భగీరథుని మార్గమును అనుసరించినది.

ఆ విధముగా ప్రవహించుచున్న గంగానది జహ్నుమహర్షి యొక్క యాగభూమిని ముంచివేసినది. అంతట కోపించిన జహ్నుమహర్షి ఆ నదిని పూర్తిగా త్రాగి వేసి, అటుపిమ్మట శాంతించినవాడై చెవిమార్గము ద్వారా వదిలిపెట్టెను. జహ్నుమహర్షిచే వదలిపెట్టబడిన గంగానదీ ప్రవాహముతో తన పితరులను స్వర్గలోకమునకు పంపించినవాడై, తన కోరిక పూర్తిగా సఫలమగుటచే భగీరథుడు తన నగరమును చేరుకొనెను.

అటు పిమ్మట శ్రీరాముడు గంగానదీ వృత్తాంతమును విని, ఆ నదిని దాటి ఒక విశాలమైన నగరమును చేరుకొని ఇది ఏ నగరమని విశ్వామిత్రుని అడిగెను.

2 – 2 – 1 – 6 सन्दर्भवाक्यानि సందర్భవాక్యములు

1. सोऽयमापगामाप गामिव।

సోయమాపగామాప గామివ.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – శ్రీరామచంద్రుడు తన తమ్ముడైన లక్ష్మణుడితో కలిసి విశ్వామిత్రుని జన్మవృత్తాంతము వినుచూ, శోణానదిని దాటి, గంగానది సమీపమునకు చేరుకున్న సందర్భములోనిది.

భావము – అతడు, స్వభావము చేత పవిత్రమైన నీరు గల, ధర్మమునకు వేద ప్రతిపాద్యమైన గోవు వలె ఉన్న గంగానదిని చేరుకొనెను.

## 2. पुत्रशोकात् दिवं गतः।

పుత్రశోకాత్ దివం గతః.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – సగర చక్రవర్తి అశ్వమేధయాగం చేసి యాగాశ్వమును వదిలిపెట్టెను. ఇంద్రుడు దానిని అపహరించెను. యాగాశ్వమును వెతుకుటకు సగరుడు తన అరవైవేలమంది కుమారులను పంపగా వారు పాతాళమునకు వెళ్ళి, కపిల మహర్షి యొక్క కోపాగ్నిచే బూడిదగా మారిపోయిన సందర్భము లోనిది.

భావము – తన కుమారుల మరణ వార్తను తెలుసుకున్న సగరుడు పుత్రశోకముతో మరణించెను.

## 3. अमर्त्यसरितं कर्तुं मेने मर्त्यतरङ्गिणीम्।

అమర్త్యసరితం కర్తుం మేనే మర్త్యతరంగిణీమ్.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – తన తండ్రి అయిన దిలీపుడు మరణించిన పిమ్మట భగీరథుడు తన పూర్వజులైన సగర పుత్రుల వృత్తాంతమును తెలుసుకొని, దేవనది అయిన గంగను భూలోకమునకు తీసుకొని వచ్చుటకు నిర్ణయించుకున్న సందర్భములోనిది.

భావము – దేవనది అయిన గంగను భూలోకమునకు తీసుకొనివచ్చుటకు భగీరథుడు నిశ్చయించుకొనెను.

## 4.भगीरथो विधेः क्रौर्यात् परिक्षीणमनोरथः।

భగీరథో విధేః క్రౌర్యాత్ పరిక్షీణమనోరథః.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – భగీరథుని కోరికపై గంగానది భూమిపై పడుటకు సిద్ధపడెను. ఆ గంగను భరించుటకు శివుడు సిద్ధపడగా, గంగ మిక్కిలి గర్వముతో వేగముగా పడుచు శివుని కూడా పాతాళమునకు తీసుకుని వెళ్ళెదనని తలచెను. అది గ్రహించిన శివుడు గంగను తన జటాజూటంలో బంధించాడు. అప్పుడు భగీరథుని స్థితిని వర్ణించు సందర్భములోనిది.

భావము – విధి క్రూరత్వమునకు భగీరథుడు క్షీణించిన కోరిక కలిగిన వాడయ్యెను.

5. पपात पार्वतीकान्तजटाकान्तारगह्वरे।

పపాత పార్వతీకాంతజటాకాంతారగహ్వరే.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – భగీరథుని కోరికపై గంగానది భూమిపై పడుటకు సిద్ధపడెను. ఆ గంగను భరించుటకు శివుడు సిద్ధపడగా, గంగ మిక్కిలి గర్వముతో వేగముగా పడుచూ శివుని కూడా పాతాళమునకు తీసుకుని వెళ్లదనని తలచి, వేగముగా శివుని జటాజూటములో పడు సందర్భములోనిది.

భావము – గంగానది పరమశివుని జటాజూట సమూహములో పడినది.

6. भगीरथः पुरीं प्राप परिपूर्णमनोरथः।

భగీరథః పురీం ప్రాప పరిపూర్ణ మనోరథః.

కవిపరిచయము – ఈ వాక్యము భోజునిచే రచించబడిన చంపూరామాయణము నందలి బాలకాండ నుండి స్వీకరించబడినది. **"गङ्गावतरणम्"** "గంగావతరణమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – దేవనది అయిన గంగానదిని భూలోకమునకు, పాతాళమునకు రప్పించి, భస్మీభూతులైన తన పితరులకు మోక్షమును కల్పించిన సందర్భము లోనిది.

భావము – భగీరథుడు పరిపూర్ణమైన కోరిక కలవాడై తన నగరమునకు వెళ్ళెను.

2 - 2 - 2- 7 बहुलैच्छिकप्रश्नाः

1. गङ्गावतरणम् इति पाठ्यभागः कस्मात् स्वीकृतः ?

अ. रघुवंशात् आ. महाभारतात्

इ. चम्पूरामायणात् ई. रामायणात्

समा- गङ्गावतरणम् इति पाठ्यभागः चम्पूरामायणात् स्वीकृतः।

2. चम्पूरामायणस्य लेखकः कः ?

अ. वाल्मीकिः आ. भोजराजः

आ. वेदव्यासः ई. भगीरथः

समा- चम्पूरामायणस्य लेखकः भगीरथः।

3. गद्यपद्यमयी काचित् किम् इति अभिधीयते ?

अ. छन्दः आ. अलङ्कारः

इ. समासः ई. चम्पू

समा- गद्यपद्यमयी काचित् चम्पू इति अभिधीयते।

4. मनोरमा कस्य सुता ?

अ. सुमेरोः आ. महेन्द्रस्य

इ. विन्ध्यस्य ई. रेवतकस्य

समा. मनोरमा सुमेरोः सुता ।

5. असमञ्जः कस्याः सुतः ?

अ. सुमत्याः आ. केशिन्याः

इ. शकुन्तलायाः ई. सावित्र्याः

समा. असमञ्जः केशिन्याः सुतः।

6. सुमतेः कति पुत्राः ?

अ. एक सहस्रं आ. दश सहस्रं

इ. पञ्च सहस्रं ई. षष्टि सहस्रं

समा.सुमतेः षष्टि सहस्रं पुत्राः।

7. सगरस्य यागाश्वं कः अपहृतवान् ?

अ. यमराजः आ. इन्द्रः

इ. कुबेरः ई. हिरण्याक्षः

समा. सगरस्य यागाश्वं इन्द्रः अपहृतवान्।

8. गङ्गाजलेनैव सगरपुत्राणाम् उत्तमलोकप्राप्तिः इति कः अवदत् ?

अ. गरुत्मान् आ. वसिष्ठः

इ. विश्वामित्रः ई. भरद्वाजः

समा.गङ्गाजलेनैव सगरपुत्राणाम् उत्तमलोकप्राप्तिः इति गरुत्मान् अवदत् ।

9. भगीरथः कस्य पुत्रः ?

अ. जनकस्य आ. दुष्यन्तस्य

इ. दशरथस्य ई. दिलीपस्य

समा. भगीरथः दिलीपस्य पुत्रः।

10. गङ्गा भगीरथमनुसरन्ती कस्य सत्रक्षेत्रं समावृणोत् ?

अ. जह्नोः आ. वसिष्ठस्य

इ. जनकस्य ई. विश्वामित्रस्य

समा. गङ्गा भगीरथमनुसरन्ती जह्नोः सत्रक्षेत्रं समावृणोत्।

**రచయిత**

డా. ఉపద్రష్ట వేంకటరమణమూర్తి

సంస్కృతశాఖాధ్యక్షులు

యస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విజయవాడ

ఖండం 2

## పద్య సాహిత్యము
## వందే కాశ్మీరభారతమ్

## वन्दे काश्मीरभारतम्

పాఠం-2

2.2.2.0 **లక్ష్యము:** ఈ పాఠంలో వందే కాశ్మీరభారతమ్ పాఠ్యభాగానికి కవి పరిచయము, పాఠ్యభాగ పరిచయము, పాఠ్యభాగం మొత్తమునకు పూర్తిగా అనువాదము, నిబంధ ప్రశ్నలు – సమాధానములు, బహుళైచ్ఛిక ప్రశ్నలు – సమాధానములు పొందుపరచబడ్డాయి.

2.2.2.1 **కవి పరిచయం:** సంస్కృతము మరియు సంస్కృతి రెండూ భారతదేశ ప్రతిష్ఠకు కారణములు అను పెద్దల మాటయందు డాక్టర్ ధూళిపాళ రామకృష్ణకు ఆదరము మెండు. వారు ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నగరములో 1964 వ సంవత్సరములో జన్మించారు. ఆ నగరములోని మారిస్ స్టెల్లా కళాశాలలో 33 సంవత్సరాలనుండి సంస్కృతవిభాగాధ్యక్షులుగా సేవలనందించుచున్నారు.

శ్రీమద్భాగవతే అద్వైత మత ప్రతిష్ఠా, **ఎ స్టడీ ఆఫ్ సంస్కృత్ ఇన్స్క్రిప్షన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్** అను గ్రంథములను రచించిన వీరు శ్రీరామకీర్తి మహాకావ్యమ్, శివకర్ణామృతమ్, శివమహిమకలికాస్తుతిః, శ్రీకృష్ణలీలాతరంగిణీ, భక్తిచంద్రికా, ప్రశ్నోత్తరరత్నమాలికా, శ్రీకనకదుర్గా సుప్రభాతమ్ అను సంస్కృత గ్రంథములను తెలుగులోకి అనువదించినారు. అభినవగుప్త, రామానుజ అను ఆంగ్ల గ్రంథములను తెలుగులోకి, "రామానుజ" ను సంస్కృతములోనికి, ఖారవేలుడు అను తెలుగు గ్రంథమును సంస్కృతములోనికి అనువదించినారు.

థాయిలాండ్ మహారాజకుమారిచే బ్యాంకాక్ నగరములో సమ్మానించబడిన ఈ ఆచార్యవర్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క రాష్ట్రస్థాయి ఉత్తమ సంస్కృత అధ్యాపక పురస్కారంచేత సత్కరించబడినారు.

2.2.2.2 **పాఠ్యభాగపరిచయము:** భారత ప్రభుత్వ సంస్థయైన కేంద్ర సాహిత్య అకాడెమి,కార్గిల్ లో 2016వ సంవత్సరము సెప్టెంబర్ 26,27వ తేదీలలో నిర్వహించిన జాతీయసదస్సుకు ఆహ్వానింపబడిన కవి ధూళిపాళ రామకృష్ణ కాశ్మీరుపై స్పందించి వ్రాసి గానంచేసిన గీర్వాణ కవిత ఈ "వందే కాశ్మీరభారతమ్". అల్లా, బుద్ధ, సరస్వతీమాతలకు ఆవాసభూమియైన కాశ్మీర్ యొక్క వైభవాన్ని, అక్కడ జన్మించిన కవీశ్వరులు, ఆలంకారికులు అయిన

కల్హణ, అభినవగుప్త, ఆనందవర్ధన, క్షేమేంద్ర, మమ్మటాదులను కీర్తిస్తూ, అభినవగుప్తుని పుణ్య సహస్రాబ్దిని స్మరిస్తూ, సరిహద్దులలో నిద్రాహారాలు, సౌఖ్యం, భార్యా, తల్లీ, బిడ్డలకు దూరమై, నిరంతరం మనలను రక్షిస్తున్న సైనిక సోదరులకు జేజేలు పలుకుతూ, అఖండ భారతదేశాన్ని ఆకాంక్షించారు కవి శ్రీ ధూళిపాళ రామకృష్ణ.

2.2.2.3 **పాఠ్యభాగమునకు అనువాదము**:

अल्ला बुद्ध सरस्वती .................. कुतुकिनामाराधनायाञ्जलिः ।

అల్లా, బుద్ధ, సరస్వతీమాతలకు నెలవైన పవిత్ర కాశ్మీర ప్రదేశంలోని హిందుస్తాన్ సేనల విజయంతో తీర్థస్థలంలా అందరికీ సుపరిచితమైన కార్గిల్ లో, భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన రచయితలు, కవులతో కూడుకునియుండి, అందరినడుమ సౌహార్దం విలసిల్లుతుండగా, తమ విద్యానైపుణ్య ప్రదర్శనాసక్తులను ఆరాధించటానికి అంజలి ఘటిస్తున్నాను.

कल्हण ...............राजते ॥

కల్హణుడు, అభినవగుప్తుడు, ఆనందవర్ధనుడు, మమ్మటుడు మొదలైన ప్రతిభావంతుల గ్రంథరాశి భారతదేశమంతా వ్యాపించి నెమరువేయబడుచున్నదై ప్రకాశించుచున్నది.

काश्मीर ............भृशम् ॥

కాశ్మీరశైవదర్శనము, అలంకారశాస్త్రములయొక్క వాస్తవ స్వరూపమును బోధించి అభినవగుప్తుడు మనకు సాటిలేని ప్రత్యభిజ్ఞను అభివ్యక్తిని అందించాడు.ఆయన గుహలో ప్రవేశించి వెయ్యో సంవత్సరము జరుగుతున్నది. అటువంటి పుణ్యకాలమున ఇచటికి వచ్చి కాశ్మీర్ గాలితో పవిత్రుడనవుతున్నాను.ఈనాడు లోచనమును(కంటిని) దానముచేసినవాడు గొప్ప దాతగా కొనియాడబడుతున్నాడు. అట్టి "లోచన" (వ్యాఖ్య)ను అందించుటలో అగ్రగణ్యుడైన ఈ అభినవగుప్తుడు మిక్కిలి ప్రశంసించదగినవాడు.

न गेहो न दारा.........................विश्ववन्द्यास्सदा भुवि ॥

వారికి ఇల్లు కాదు, భార్య కాదు, పిల్లలు కాదు, తల్లి కాదు, సంపద కాదు, రక్తం కాదు, ప్రాణం కాదు, శరీరం కాదు తమ దేశమే సర్వస్వం. సరిహద్దులో చేరుకోలేని చోట ఉండు అట్టి సైనికులకు ఎల్లవేళలా వినమ్రులమై ఉన్నాము.

చాలా ఎత్తైన కార్గిల్ పర్వత శిఖరముపై, చలికి-ఎండకు ఓర్చుకుంటూ, కన్నులు తెరచి మెలకువగానుండే వాహినీ (సైన్య) దేవతను స్తుతించుచున్నాము.ఆ సైనికుల ప్రాణములకు కష్టమును కలిగించునది శత్రువుల దుష్ప్రవర్తన, శత్రుదేశములో నుండి అట్టి దుష్ప్రవర్తనతో బాధించు వారే వారికి లక్ష్యము(గురి అవుతారు). అంతేగాని అక్కడి పౌరులు కాదు.

మనుష్య శరీరముద్వారా తమ శౌర్యమునకు సాఫల్యమును కోరుకొను భారతీయ సైనికులు ఎల్లప్పుడూ త్యాగమునకు సంసిద్ధులై ఉందురుగాని, ఎన్నడైనా భోగములననుభవించుటకు సంసిద్ధులు కారు.

మాతృభూమియొక్క గౌరవముకొరకు హృదయపూర్వకముగా గస్తీ/ కాపలా యందు నిమగ్నులై ఉండు భారతీయ సైనికులు ఈ భూమియందు ఎల్లవేళలా ప్రపంచమంతటిచే వందనములు చేయతగినవారై ఉన్నారు.

**काश्मीरजन ................वयम्  ॥**

మహారాజా హరిసింగ్ స్వయముగా కాశ్మీర్ ప్రజల సౌభాగ్యమును భారత భూభాగములో భద్రముగానుంచి ప్రసన్నమైన మనస్సుతో హరిపదమును/ స్వర్గమునకు వెళ్ళినాడు.

కశ్యపమహర్షికి చెందిన భూమియైన కాశ్మీరమును ముట్టకుండా, భారతదేశమును కత్తిరించటానికి/ విభజించడానికి పూనుకున్న తెల్లవారిచే అది రెండుగా (భారత్, పాకిస్తాన్) చేయబడినది. నేడది మూడుగా(భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్) మనముందున్నది. రెండుగా చీలిన పాకిస్తాన్ లోనే మళ్ళీ మళ్ళీ వారి పిచ్చి చేష్టలవల్ల విభాగములు ఏర్పడుతున్నాయి.

మీ (సైనికుల) భక్తి వల్ల ఊరటనొంది భారతదేశము అఖండముగా(చీలికలను పొందక)స్థిరముగానున్నది. సోదరులారా! మీ యందు నమ్మకముంచిన మేము (హాయిగా శత్రుబాధలేక) నిదురించుచున్నాము.

2.2.2.4 **నిబంధ ప్రశ్నలు – సమాధానములు :**

1. **वन्दे काश्मीरभारतम् इति पाठ्यभागस्य सारांशं लिखत ।**

   వందే కాశ్మీరభారతమ్ ఇతి పాఠ్యభాగస్య సారాంశం లిఖత ।

   వందే కాశ్మీరభారతమ్ అను పాఠ్యభాగము యొక్క సారాంశమును వ్రాయండి.

లేదా

2. **धूळिपाळ रामकृष्णकविना वर्णितं काश्मीरं निरूपयत ।**

   ధూళిపాళ రామకృష్ణకవినా వర్ణితం కాశ్మీరం నిరూపయత ।

   ధూళిపాళ రామకృష్ణ కవిచే వర్ణించబడిన కాశ్మీరాన్ని చూపండి.

**సమాధానము:**

**పరిచయం :** వందే కాశ్మీరభారతమ్ అనబడే పాఠ్యభాగం డాక్టర్ ధూళిపాళ రామకృష్ణచే రచించబడినది. కేంద్ర సాహిత్య అకాడెమీ ప్రచురించే సంస్కృతప్రతిభ అను పత్రికనుండి గ్రహించబడినది.

**కవి ప్రతిభావంతులకు వందనమొనర్చుట** : అల్లా, బుద్ధ, సరస్వతీమాతలకు నెలవైన పవిత్ర కాశ్మీర ప్రదేశంలోని హిందుస్తాన్ సేనల విజయంతో తీర్థస్థలంలా అందరికీ సుపరిచితమైన కార్గిల్ లో, భారతదేశంలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన రచయితలు, కవులతో కూడుకునియుండి, అందరినడుమ సౌహార్దం విలసిల్లుతుండగా, తమ విద్యానైపుణ్య ప్రదర్శనాసక్తులను ఆరాధించటానికి అంజలి ఘటిస్తున్నాను.

కల్హణుడు, అభినవగుప్తుడు, ఆనందవర్ధనుడు, మమ్మటుడు మొదలైన ప్రతిభావంతుల గ్రంథరాశి భారతదేశమంతా వ్యాపించి నెమరువేయబడుచున్నదై ప్రకాశించుచున్నది.

**అభినవగుప్తుని ప్రశంసించుట** : కాశ్మీరశైవదర్శనము, అలంకారశాస్త్రములయొక్క వాస్తవ స్వరూపమును బోధించి అభినవగుప్తుడు మనకు సాటిలేని ప్రత్యభిజ్ఞను అభివ్యక్తిని అందించాడు.ఆయన గుహలో ప్రవేశించి వెయ్యో సంవత్సరము జరుగుతున్నది. అటువంటి పుణ్యకాలమున ఇచటికి వచ్చి కాశ్మీర్ గాలితో పవిత్రుడనవుతున్నాను.ఈనాడు లోచనమును(కంటిని) దానముచేసినవాడు గొప్ప దాతగా కొనియాడబడుతున్నాడు. అట్టి "లోచన" (వ్యాఖ్య)ను అందించుపనియందునూ అగ్రగణ్యుడైన ఈ అభినవగుప్తుడు మిక్కిలి ప్రశంసించదగినవాడు.

**సైనికుల త్యాగమును కొనియాడుట** : వారికి ఇల్లు కాదు, భార్య కాదు, పిల్లలు కాదు, తల్లి కాదు, సంపద కాదు, రక్తం కాదు, ప్రాణం కాదు, శరీరం కాదు తమ దేశమే సర్వస్వం. సరిహద్దులో చేరుకోలేని చోట ఉండు అట్టి సైనికులకు ఎల్లవేళలా వినమ్రులమై ఉన్నాము. చాలా ఎత్తైన కార్గిల్ పర్వత శిఖరముపై, చలికి–ఎండకు ఓర్చుకుంటూ, కన్నులు తెరచి మెలకువగానుండి వాహినీ (సైన్య) దేవతను స్తుతించుచున్నాము.ఆ సైనికుల ప్రాణములకు కష్టమును కలిగించునది శత్రువుల దుష్ప్రవర్తన, శత్రుదేశములో నుండి అట్టి దుష్ప్రవర్తనతో బాధించు వారే వారికి లక్ష్యము(గురి అవుతారు). అంతేగాని అక్కడి పౌరులు కాదు. మనుష్య శరీరముద్వారా తమ శౌర్యమునకు సాఫల్యమును కోరుకొను భారతీయ సైనికులు ఎల్లప్పుడూ త్యాగమునకు సంసిద్ధులై ఉందురుగాని, ఎన్నడైనా భోగములననుభవించుటకు సంసిద్ధులు కారు.

మాతృభూమియొక్క గౌరవముకొరకు హృదయపూర్వకముగా గస్తీ/ కాపలా యందు నిమగ్నులై ఉండు భారతీయ సైనికులు ఈ భూమియందు ఎల్లవేళలా ప్రపంచమంతటిచే వందనములు చేయతగినవారై ఉన్నారు.

**కాశ్మీరమంతా భారత్ లో అంతర్భాగమే** : మహారాజా హరిసింగ్ స్వయముగా కాశ్మీర్ ప్రజల సౌభాగ్యమును భారత భూభాగములో భద్రముగానుంచి ప్రసన్నమైన మనస్సుతో హరిపదమును/ స్వర్గమునకు వెళ్ళినాడు. కశ్యపమహర్షికి చెందిన భూమియైన కాశ్మీరమును ముట్టకుండా, భారతదేశమును కత్తిరించటానికి/ విభజించడానికి పూనుకున్న

తెల్లవారిచే అది రెండుగా (భారత్, పాకిస్తాన్) చేయబడినది. నేడది మూడుగా(భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్) మనముందున్నది. రెండుగా చీలిన పాకిస్తాన్ లోనే మళ్ళీ మళ్ళీ వారి పిచ్చి చేష్టలవల్ల విభాగములు ఏర్పడుతున్నాయి. మీ (సైనికుల) భక్తి వల్ల ఊరటనొంది భారతదేశము అఖండముగా(చీలికలను పొందక)స్థిరముగానున్నది. సోదరులారా! మీ యందు నమ్మకముంచిన మేము (హాయిగా శత్రుబాధలేక) నిదురించుచున్నాము.

2.2.2.5 **బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు :**

1. वन्दे काश्मीरभारतम् इति पाठ्यभागस्य कविः कः ?

अ. डि. एन्. दीक्षितः आ. चल्ला. लक्ष्मीनारायणः

इ. यु.वि. रमणमूर्तिः ई. धूळिपाळ रामकृष्णः

समा - वन्दे काश्मीरभारतम् इति पाठ्यभागस्य रचयिता धूलिपाल रामकृष्णः।

2. प्रत्यभिज्ञामभिव्यक्तिं च कः अदात् ?

अ. मम्मटः आ. कल्हणः

इ. अभिनवगुप्तः ई. आनन्दवर्धनः

समा - प्रत्यभिज्ञां अभिव्यक्तिं च अभिनवगुप्तः अदात्।

3. हिन्दूस्थानचमूजयात्सुविदितं किम् ?

अ. बंग्लादेश् आ. पानिपट्

इ. कार्गिल् ई. इस्लामाबाद्

समा - हिन्दूस्थानचमूजयात् सुविदितं कार्गिल् ।

4. गुहाप्रवेशात् कस्य सहस्राब्दिः प्रवर्तते ?

अ. आनन्दवर्धनस्य आ. शङ्कराचार्यस्य

इ. क्षेमेन्द्रस्य ई. अभिनवगुप्तस्य

समा - गृहप्रवेशात् अभिनवगुपतस्य सहस्राब्दिः प्रवर्तते।

5. महादाता इति कः कीर्त्यते ?

अ. लोचनस्य दाता आ. हृदयस्य दाता

इ. कर्णस्य दाता ई. हस्तस्य दाता

समा - माहादाता इति लोचनस्य दाता कीर्त्यते।

6. विश्ववन्द्याः के ?

अ. अमेरिका सैनिकाः आ. भारतीयास्सैनिकाः

इ. उक्रेयिन् सैनिकाः ई. कोरिया सैनिकाः

समा - विश्ववन्द्याः भारतीयसैनिकाः।

7. काश्मीरजनसौभाग्यं कुत्र भद्रम् ?

अ. भारतभूतले आ. पाकिस्ताने

इ. बंग्लादेशे ई. आफ्घनिस्ताने

समा- काश्मीरजनसौभाग्यं भारतभूतले भद्रम्।

8. सदा के त्यागाय संसिद्धाः ?

अ. अमेरिका सैनिकाः आ. भारतीयास्सैनिकाः

इ. उक्रेयिन् सैनिकाः ई. कोरिया सैनिकाः

समा - सदा भारतीयास्सैनिकाः त्यागाय संसिद्धाः।

9. साहित्य अकादमी पत्रिकायाः नाम किम् ?

अ. संस्कृतप्रतिभा आ. गैर्वाणी

इ. भारती ई. शेवधिः

समा - साहित्य अकाडमी पत्रिकायाः नाम संस्कृतप्रतिभा ।

10. साहित्य अकादेमी कुत्र अस्ति ?

अ. मुम्बईनगरे आ. कोल्कातायां

इ. विशाखपट्टणे ई. दिल्लीनगरे

समा - साहित्य अकाडमी दिल्लीनगरे अस्ति।

రచయిత

**డా॥ ధూళిపాళ రామకృష్ణ**

సంస్కృతాధ్యాపకులు

మారిస్ స్టెల్లా కళాశాల

విజయవాడ.

**ఖండం 3**

## గద్య సాహిత్యము

## అవంతిసుందరీకథ

## अवन्तिसुन्दरीकथा

పాఠం-1

2.3.1.0 **లక్ష్యము:** ఈ పాఠంలో అవంతిసుందరీకథా పాఠ్య భాగానికి కవి పరిచయము, పాఠ్యభాగ పరిచయము, పాఠ్యభాగం మొత్తమునకు పూర్తిగా అనువాదము, నిబంధ ప్రశ్నలు - సమాధానములు, సందర్భ వాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛిక ప్రశ్నలు - సమాధానములు పొందుపరచబడ్డాయి.

2.3.1.1 **కవి పరిచయం:** దండి మహాకవి సంస్కృత గద్య సాహిత్యములలో మధ్యమమణివలె కీర్తింపబడు చున్నాడు. సాటిలేని ప్రతిభావంతుడైన ఈ మహాకవి ఏడవ శతాబ్దానికి చెందిన వాడని పండితులచే నిర్ధారించబడినాడు. దండి- దశ కుమారచరితమ్ అను గద్య కావ్యమును, కావ్యాదర్శః అను అలంకార శాస్త్ర గ్రంథమును, అవంతిసుందరీకథా అను కథా గ్రంథమును మొత్తం మూడు గ్రంథములను రచించినాడు. ఈ విషయాన్ని రాజశేఖరుడను కవియొక్క-

**త్రయోగ్నయస్త్రయో దేవాస్త్రయో వేదాస్త్రయో గుణాః ।**
**త్రయోదండి ప్రబంధాశ్చ త్రిషులోకేషు విశ్రుతాః ॥**

అనుశ్లోకము నిర్ధారించుచున్నది. చక్కని విమర్శకులైన పండితులచే "కవిర్దండీ కవిర్దండీ కవిర్దండీ న సంశయః" అని దండి మహాకవి కొనియాడబడినాడు. అవంతిసుందరీకథా అనబడు గ్రంథమాధారముగా ఇతని జీవిత చరిత్ర కొద్దిగా లభించుచున్నది. ఇతడు భారవి మహాకవికి మునిమనుమడు. వీరదత్తుడను గొప్ప దార్శనికుడు దండి తండ్రి. గౌరి అనబడు విదుషీమణి అతని తల్లి. ఇతడు దండమును ధరించి నిష్ఠాగరిష్టుడై సంచరించుటచే 'దండీ' అను పేరుతో ప్రసిద్ధుడయ్యాడు. దండి యొక్క కావ్యరచనాశైలి విశిష్టములైన గుణములచే ప్రకాశిస్తోంది. సులలితములైన పదముల కూర్పుతో శోభిల్లునవి, మిక్కిలి మధురములైన భావావేశములతో కూడినవి, ప్రసాద గుణములతో అలరారునవి అగు అతని కావ్యములు రసజ్ఞుల మనస్సులకు ప్రీతిని కలిగించుచున్నాయి. అందువల్లనే విద్వాంసులు అతని శైలిని "దండినః పదలాలిత్యమ్" అని ప్రశంసించారు.

2.3.1.2 పాఠ్యభాగపరిచయము: దండి యొక్క రచనలలో దశకుమారచరితమ్" అనబడే గద్యకావ్యం చాలా ప్రసిద్ధమైనది. అందులో పూర్వపీఠికా, చరితమ్, ఉత్తరపీఠికా అను మూడు భాగములతో ఎనిమిది ఉచ్ఛ్వాసములలో కూర్చబడిన మనోరంజకమైన కథ సహృదయులైన పాఠకులచే ఆస్వాదించబడుతోంది. పదిమంది రాజకుమారులు దేశవిదేశ పర్యటనానుభవాలను వర్ణించే ఈ కావ్యం, దశకుమారచరితమ్ అనే సార్థకమైన పేరు కలిగి ఉంది. ప్రస్తుతపాఠ్యభాగం ఈ కావ్యం యొక్క పూర్వపీఠికలోని పంచమోచ్ఛ్వాసము నుండి స్వీకరించబడినది.

ఈ పాఠంలో మానసారుని కుమార్తె అవంతిసుందరి, రాజవాహనుని కుమారుడు రాజవాహనుల నడుమ ప్రణయము/ప్రేమ మరియు వారి వివాహము వర్ణించబడినాయి.

ఒకప్పుడు రాజకుమారి అవంతిసుందరి, తన చెలికత్తెలతో కలసి ఉద్యానవనానికి వెళ్ళింది. అక్కడికే రాజవాహనుడు తన మిత్రుడైన పుష్పోద్భవునితో కలసి వెళతాడు. ఆ ఉద్యానవనంలో ఎంతో సౌందర్యవతియైన రాజకుమారి అవంతిసుందరిని చూసి రాజవాహనుడు అనురాగంలో చిక్కుకుంటాడు. ఆమె కూడా మన్మథునితో సమానుడైన రాజవాహనుని చూసి అతని అందానికి ఆకర్షితురాలై విరహవేదనకు లోనైంది. ఆమె చెలికత్తె బాలచంద్రిక, రాజవాహనుని స్నేహితుడైన పుష్పోద్భవుడు, ఐంద్రజాలికుల సహాకారంతో వారిద్దరు కలుసుకోవటం, వివాహము జరిగాయి.

2.3.1.3 **పాఠ్యభాగమునకు అనువాదము**:

तस्मिन्नतिरमणीये ............................... पूजां तस्मै कारयामास ।

వసంతకాలం ఆరంభమైనది. రాజు మానసారుని కుమార్తె అవంతిసుందరి, తన ప్రియసఖి బాలచంద్రికతో కలసి ఉద్యానవనానికి వెళ్ళింది. అక్కడ కామదేవుని పూజిస్తూ ఆనందించింది. అక్కడ ఆమెను చూడగోరి రాజవాహనుడు పుష్పోద్భవునితో కలసి ఉద్యానవనానికి వెళ్ళాడు. బాలచంద్రిక వారిని చూసి నిరాటంకంగా తమవద్దకు రావచ్చని సైగ చెయ్యగా, రాజవాహనుడు అవంతిసుందరి వద్దకు చేరుకున్నాడు. మన్మథుని బాణాలకు గురియైనాడు.

తరువాత బాలచంద్రిక అవంతిసుందరితో – రాజకుమారీ! (బ్రాహ్మణ వేషంలో ఉన్న రాజవాహనుని) ఈ బ్రాహ్మణ యువకుడు చతురశిల్పి, విద్యావివేక యుతుడు, సమస్త శాస్త్రవేత్త, రత్నపరీక్షా నిపుణుడు ఇతణ్ణి నీవెంతైనా ఆదరించవలసినదే అని చెప్పింది. ఆమె చెప్పినది విన్న అవంతిసుందరి అతనిని సాదరంగా పూజించింది.

राजवाहनोऽप्येवम् ..................................मनोजरागपूर्णमानसौ बभूवतुः ।

ఇంతలో రాజవాహనునికి ఏదో పూర్వ స్మృతి తట్టినట్లయ్యింది. గతజన్మలో అతడు శాంబుడనే రాజు. అప్పటి అతని భార్య యజ్ఞవతియే ఇప్పటి అవంతిసుందరి. ఆమెకోర్కెపై ఆజన్మలో అతడొక హంసను బంధించాడు. దాని శాపంవలన వియోగం కలిగింది. ఈ జన్మలో రెండు మాసములపాటు బందీగా ఉన్న తరువాతగాని తిరిగి తామిద్దరం కలుసుకోబోమని రాజవాహనుడు తన పూర్వజన్మ వృత్తాంతమంతా గ్రహించాడు. అవంతిసుందరి బాలచంద్రికను అక్కడ ఉన్న హంసను బంధించమంటుంది. అప్పుడు రాజవాహనుడు ఆమెకు గతజన్మ వృత్తాంతం చెప్పి, హంసను బంధించవద్దనినాడు. ఆమెకు కూడ పూర్వ స్మృతి కలిగింది. వారి ప్రేమ మరింత గాఢమయ్యింది.

**तस्मिन्नवसरे मालवेन्द्रमहिषी ............................ परिबभ्राम ।**

ఆ సమయంలో రాణీగారు వస్తున్నారన్న సంగతి తెలిసి అందరూ ఎక్కడివారక్కడ తప్పుకున్నారు. అవంతిసుందరీ రాజవాహనులిద్దరూ తీవ్రమైన విరహవేదనను అనుభవిస్తున్నారు. అవంతిసుందరి పరిస్థితి క్షీణిస్తూ ఉండటం చూసి బాలచంద్రిక రాజవాహనుని ఆమె సమీపానికి తీసుకువచ్చేందుకు అతని వద్దకు వెళ్ళింది. వెతుకబోయిన తీగ కాలికి తగిలినట్లుగా వచ్చిన ఆమెను చూసి సంతోషంతో రాజవాహనుడామెను ఆహ్వానించాడు. అవంతిసుందరి స్వయముగా వ్రాసి ఆమెతో పంపిన పత్రికను తీసుకుని-

**సుభగ కుసుమ సుకుమారం జగదనవద్యం విలోక్య తే రూపమ్ ।**
**మమ మానస మభిలషతి త్వం చిత్తం కురు తథా మృదులమ్ ॥**

అని చదివి ఉద్యానవనంలో చూసినప్పుడే ఆమె నా మనస్సును దోచుకుంది. నేనామె అంతఃపురంలో ప్రవేశించటం కష్టం. దానికి తగిన ఉపాయాన్ని ఆలోచించి రేపో ఎల్లుండో నేను ఆమెను కలుసుకుంటాను. నీవామెకు తగినవిధంగా పరిచర్య చెయ్యి, అని కోరాడు. తానుకూడ ఆమె విరహాన్ని తాళలేక, ఉపశమనం కోసం పుష్పోద్భవుడితో కలసి ఉద్యానవనానికి వెళ్ళాడు.

**तस्मिन्नवसरे धरणीसुर ...............................सबहुमानं विससर्ज ।**

ఆ సమయంలో అక్కడికి ఒక గారడీ వాడు వచ్చాడు. రాజు అతనిని సగౌరవంగా నీవెవరు? ఏ విద్యలో నిపుణుడవు? అని అడిగాడు. అతడు నాపేరు విద్యేశ్వరుడు, ఇంద్రజాలంలో నైపుణ్యం కలవాడను. అనేక దేశాలలో రాజులను మెప్పించటానికి తిరుగుతూ ఉజ్జయినికి వచ్చాను అన్నాడు. అతడు రాజవాహనుణ్ణి తేరిపారచూసి పాలిపోవటానికి కారణం అడిగాడు. పుష్పోద్భవుడు తనపని జరుగుతుందనుకుంటు అతనితో స్నేహాన్ని పొంది అవంతిసుందరిపై రాజవాహనుని అనురాగం గురించి చెప్పాడు. నేనుండగా అసాధ్యమేదిలేదు. నేను ఇంద్రజాలంతో మాలవరాజును మోహపెడుతూ పౌరుల

సమక్షంలోనే అతని కుమార్తెకు వివాహాన్ని కల్పించి ఆమె అంతఃపురములోకి రాజవాహనుణ్ణి ప్రవేశింపచేస్తాను. రాజకుమారికి చెలికత్తె ద్వారా ఈ విషయం ముందే చేరవెయ్యబడాలి అన్నాడు. సంతోషించిన రాజవాహనుడు ఆ విద్యేశ్వరుణ్ణి బహుమానంతో సాగనంపాడు.

अथ राजवाहनो ................................श्रावयामास ।

అటుపిమ్మట రాజవాహనుడు విద్యేశ్వరుని సామర్థ్యంవల్ల తన కోరిక నెరవేరుతుంది అనుకుంటూ పుష్పోద్భవునితో కలసి తన నివాసానికి చేరుకున్నాడు. తన ప్రేయసికి బాలచంద్రిక ద్వారా ఐంద్రజాలికునిచే తమ సమాగమం చెయ్యబడుతుందని తెలుపుతాడు. మరునాడు ప్రాతఃకాలములో విద్యేశ్వరుడు రాజాస్థానంలో ప్రవేశించి రాజు యొక్క అదేశంతో ఇంద్రజాలాన్ని ప్రదర్శించాడు. భయంగొలిపే ఆప్రదర్శనకు ముగింపులో శుభసూచకమైనదానిని చూడటం మంచిదని రాజుకు చెప్పాడు. నీకుమార్తె ఆకారముగల యువతికి రాజకుమారునితో వివాహం చెయ్యాలి అంటూ ఆఘట్టాన్ని చూడగోరిన రాజు అనుమతితో అందరూ జరుగుతున్నది ఇంద్రజాలమనుకుంటూ ఉండగా రాజవాహనునికి అవంతిసుందరికి అగ్ని సాక్షిగా వివాహం జరిపించాడు. ఇంద్రజాలం ముగియగా రాజవాహనుడు ఆ ఇంద్రజాలానికి సంబంధించిన వ్యక్తిలా రాజకుమారి అంతఃపురములో ప్రవేశించాడు. మాలవరాజు విద్యేశ్వరునికి ఎంతో ధనాన్ని ఇచ్చి పంపి అంతఃపురములో ప్రవేశించాడు. ఈవిధంగా దైవ, మానుష బలాలతో కోరిక సఫలం కాగా రాజవాహనుడు సరస సల్లాపాలతో అవంతిసుందరిని సిగ్గుకు దూరంచేస్తూ పదునాలుగు లోకాల వృత్తాంతాన్ని వినిపించాడు.

2.3.1.4 **నిబంధ ప్రశ్నలు – సమాధానాలు :**

1. अवन्तिसुन्दरीराजवाहनयोः प्रणयवृत्तांतं वर्णयत ।

అవంతిసుందరీరాజవాహనయోః ప్రణయ వృత్తాంతం వర్ణయత ।

అవంతిసుందరీరాజవాహనుల ప్రేమ వృత్తంతమును వర్ణించండి.

లేదా

दशकुमारचरिते पञ्चमोच्छ्वासकथासारं वर्णयत ।

దశకుమారచరితే పంచమోచ్ఛ్వాస కథాసారం వర్ణయత ।

దశకుమారచరితంలోని పంచమోచ్ఛ్వాస కథయొక్క సారాంశాన్ని వర్ణించండి.

లేదా

ऐन्द्रजालिक वृत्तांतं वर्णयत ।

ఐంద్రజాలిక వృత్తాంతం వర్ణయత ।

ఐంద్రజాలికుని వృత్తాంతాన్ని వర్ణించండి.

**సమాధానము:**

**పరిచయం** : అవంతిసుందరీకథా అనబడే పాఠ్యభాగంగా దండి మహాకవి రచించిన దశకుమారచరితం యొక్క పూర్వ పీఠికలోని పంచమోచ్ఛ్వాసంనుండి స్వీకరించబడింది. ఇందులో అవంతిసుందరి, రాజవాహనుల ప్రేమ, వారి వివాహము జరిగినతీరు వర్ణించబడ్డాయి.

**రాజవాహనుడు అవంతిసుందరిని దర్శించుట :**

వసంతకాలం ఆరంభమైనది. రాజు మానసారుని కుమార్తె అవంతిసుందరి, తన ప్రియసఖి బాలచంద్రికతో కలసి ఉద్యానవనానికి వెళ్ళింది. అక్కడ కామదేవుని పూజిస్తూ ఆనందించింది. అక్కడ ఆమెను చూడగోరి రాజవాహనుడు పుష్పోద్భవునితో కలసి ఉద్యానవనానికి వెళ్ళాడు. బాలచంద్రిక వారిని చూసి నిరాటంకంగా తమవద్దకు రావచ్చని సైగ చెయ్యగా, రాజవాహనుడు అవంతిసుందరి వద్దకు చేరుకున్నాడు. మన్మథుని బాణాలకు గురియైనాడు.

తరువాత బాలచంద్రిక అవంతిసుందరితో – రాజకుమారీ! (బ్రాహ్మణ వేషంలో ఉన్న రాజవాహనుని) ఈ బ్రాహ్మణ యువకుడు చతురశిల్పి, విద్యావివేక యుతుడు, సమస్త శాస్త్రవేత్త, రత్నపరీక్షా నిపుణుడు ఇతణ్ణి నీవెంతైనా ఆదరించవలసినదే అని చెప్పింది. ఆమె చెప్పినది విన్న అవంతిసుందరి అతనిని సాదరంగా పూజించింది.

**అవంతిసుందరి రాజవాహనులు పూర్వజన్మ వృత్తంతమును స్మరించుట :**

ఇంతలో రాజవాహనునికి ఏదో పూర్వ స్మృతి తట్టినట్లయ్యింది. గతజన్మలో అతడు శాంబుడనే రాజు. అప్పటి అతని భార్య యజ్ఞవతియే ఇప్పటి అవంతిసుందరి. ఆమెకోర్కెపై ఆజన్మలో అతడొక హంసను బంధించాడు. దాని శాపంవలన వియోగం కలిగింది. ఈ జన్మలో రెండు మాసములపాటు బందీగా ఉన్న తరువాతగాని తిరిగి తామిద్దరం కలుసుకోబోమని రాజవాహనుడు తన పూర్వజన్మ వృత్తాంతమంతా గ్రహించాడు. అవంతిసుందరి బాలచంద్రికను అక్కడ ఉన్న హంసను బంధించమంటుంది. అప్పుడు రాజవాహనుడు ఆమెకు గతజన్మ వృత్తాంతం చెప్పి, హంసను బంధించవద్దనినాడు. ఆమెకు కూడ పూర్వ స్మృతి కలిగింది. వారి ప్రేమ మరింత గాఢమయ్యింది.

**అవంతిసుందరి రాజవాహనునకు ప్రేమలేఖను పంపుట :**

ఆ సమయంలో రాణీగారు వస్తున్నారన్న సంగతి తెలిసి అందరూ ఎక్కడివారక్కడ తప్పుకున్నారు. అవంతిసుందరీ రాజవాహనులిద్దరూ తీవ్రమైన విరహవేదనను అనుభవిస్తున్నారు. అవంతిసుందరి పరిస్థితి క్షీణిస్తూ ఉండటం చూసి బాలచంద్రిక రాజవాహనుని ఆమె సమీపానికి తీసుకువచ్చేందుకు అతని వద్దకు వెళ్ళింది. వెతుకబోయిన తీగ కాలికి తగిలినట్లుగా వచ్చిన ఆమెను చూసి సంతోషంతో రాజవాహనుడామెను ఆహ్వానించాడు. అవంతిసుందరి స్వయముగా వ్రాసి ఆమెతో పంపిన పత్రికను తీసుకుని–

**సుభగ కుసుమ సుకుమారం జగదనవద్యం విలోక్య తే రూపమ్ ।**
**మమ మానస మభిలషతి త్వం చిత్తం కురు తథా మృదులమ్ ॥**

అని చదివి ఉద్యానవనంలో చూసినప్పుడే ఆమె నా మనస్సును దోచుకుంది. నేనామె అంతఃపురంలో ప్రవేశించటం కష్టం. దానికి తగిన ఉపాయాన్ని ఆలోచించి రేపో ఎల్లుండో నేను ఆమెను కలుసుకుంటాను. నీవామెకు తగినవిధంగా పరిచర్య చెయ్యి, అని కోరాడు. తానుకూడ ఆమె విరహాన్ని తాళలేక, ఉపశమనం కోసం పుష్పోద్భవుడితో కలసి ఉద్యానవనానికి వెళ్ళాడు.

**విద్యేశ్వరుని / ఇంద్రజాలికుని ప్రతిజ్ఞ :**

ఆ సమయంలో అక్కడికి ఒక గారడీ వాడు వచ్చాడు. రాజు అతనిని సగౌరవంగా నీవెవరు? ఏ విద్యలో నిపుణుడవు? అని అడిగాడు. అతడు నాపేరు విద్యేశ్వరుడు, ఇంద్రజాలంలో నైపుణ్యం కలవాడను. అనేక దేశాలలో రాజులను మెప్పించటానికి తిరుగుతూ ఉజ్జయినికి వచ్చాను అన్నాడు. అతడు రాజవాహనుణ్ణి తేరిపారచూసి పాలిపోవటానికి కారణం అడిగాడు. పుష్పోద్భవుడు తనపని జరుగుతుందనుకుంటు అతనితో స్నేహాన్ని పొంది అవంతిసుందరిపై రాజవాహనుని అనురాగం గురించి చెప్పాడు. నేనుండగా అసాధ్యమేదిలేదు. నేను ఇంద్రజాలంతో మాలవరాజును మోహపెడుతూ పౌరుల సమక్షంలోనే అతని కుమార్తెకు వివాహాన్ని కల్పించి ఆమె అంతఃపురములోకి రాజవాహనుణ్ణి ప్రవేశింపచేస్తాను. రాజకుమారికి చెలికత్తె ద్వారా ఈ విషయం ముందే చేరవెయ్యబడాలి అన్నాడు. సంతోషించిన రాజవాహనుడు ఆ విద్యేశ్వరుణ్ణి బహుమానంతో సాగనంపాడు.

**అవంతిసుందరీరాజవహనుల ప్రణయము ఫలించుట :**

అటుపిమ్మట రాజవాహనుడు విద్యేశ్వరుని సామర్థ్యంవల్ల తన కోరిక నెరవేరుతుంది అనుకుంటూ పుష్పోద్భవునితో కలసి తన నివాసానికి చేరుకున్నాడు. తన ప్రేయసికి బాలచంద్రిక ద్వారా ఇంద్రజాలికునిచే తమ సమాగమం చెయ్యబడుతుందని తెలుపుతాడు. మరునాడు ప్రాతఃకాలములో విద్యేశ్వరుడు రాజాస్థానంలో ప్రవేశించి రాజు యొక్క ఆదేశంతో

ఇంద్రజాలాన్ని ప్రదర్శించాడు. భయంగొలిపే ఆప్రదర్శనకు ముగింపులో శుభసూచకమైనదానిని చూడటం మంచిదని రాజుకు చెప్పాడు. నీకుమార్తె ఆకారముగల యువతికి రాజకుమారునితో వివాహం చెయ్యాలి అంటూ ఆఘట్టాన్ని చూడగోరిన రాజు అనుమతితో అందరూ జరుగుతున్నది ఇంద్రజాలమనుకుంటూ ఉండగా రాజవాహనునికి అవంతిసుందరికి అగ్ని సాక్షిగా వివాహం జరిపించాడు. ఇంద్రజాలం ముగియగా రాజవాహనుడు ఆ ఇంద్రజాలానికి సంబంధించిన వ్యక్తిలా రాజకుమారి అంతఃపురములో ప్రవేశించాడు. మాలవరాజు విద్యేశ్వరునికి ఎంతో ధనాన్ని ఇచ్చి పంపి అంతఃపురములో ప్రవేశించాడు. ఈవిధంగా దైవ, మానుష బలాలతో కోరిక సఫలం కాగా రాజవాహనుడు సరస సల్లాపాలతో అవంతిసుందరిని సిగ్గుకు దూరంచేస్తూ పదునాలుగు లోకాల వృత్తాంతాన్ని వినిపించాడు.

2.3.1.5 **సందర్భవాక్యములకు వ్యాఖ్య :**

1. निःशङ्कमित आगम्यताम् इति ।

నిఃశంకమిత ఆగమ్యతాం ఇతి ।

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా" అను పాఠ్యభాగమునుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము** : సంకోచించకుండా ఇటురమ్ము.

**సందర్భము :** అవంతిసుందరిని చూడగోరిన రాజవాహనుడు పుష్పోద్భవునితో కలసి ఉద్యానవనానికి వెళ్ళాడు. అక్కడ విహరిస్తూ అవంతిసుందరి సమీపానికి చేరుకుంటాడు. అప్పుడు అతనిని బాలచంద్రిక చేతితో సైగచేస్తూ సంకోచించకుండా ఇటురమ్ము అని ఆహ్వానించిన సందర్భము.

2. नूनमेषा पूर्वजन्मनि मे जाया यज्ञवती ।

నూనమేషా పూర్వజన్మని మే జాయా యజ్ఞవతీ ।

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా" అను పాఠ్యభాగము నుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము :** ఈమె నిజంగా గతజన్మలో నా భార్యయైన యజ్ఞవతి.

**సందర్భము :** బాలచంద్రిక ఆహ్వానించగా రాజవాహనుడు అవంతిసుందరిని సమీపించాడు. రాజకుమారీ! ఈ బ్రాహ్మణ యువకుడు సకల కళా ప్రవీణుడు, దేవతలను సాక్షాత్కరింప చేయటంలో, యుద్ధమునందు నిపుణుడు, మణులు, మంత్రములు, మూలికలను ఎరిగినవాడు. నీచే పూజింపదగినవాడు అని బాలచంద్రిక అతనిని

అవంతిసుందరికి పరిచయం చేసింది. అప్పుడామె అతనిని పూజించింది. ఆ సమయంలో రాజవాహనుడు ఆమెపట్ల తనకు కలుగుతున్న అనురాగానికి కారణాన్ని ఆలోచిస్తున్న సందర్భము.

3. तस्मान्मरालबन्धनं न करणीयं त्वया इति ।

తస్మాన్మరాలబంధనం న కరణీయం త్వయా ఇతి ।

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా'' అను పాఠ్యభాగమునుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము :** కావున నీచే హంస బంధించబడరాదు.

**సందర్భము :** అవంతిసుందరిచే పూజించబడిన రాజవాహనునకు గతజన్మ వృత్తాంతము స్మరణకు వచ్చింది. దానిని (హంసనుపట్టుకొనుటకు బాలచంద్రికను నియమించిన) ఆమెకు చెప్పి హంసను బంధింప చేయవలదని వారించిన సందర్భము.

4. को भवान् ? कस्यां विद्यायां निपुणः ?

కో భవాన్? కస్యాం విద్యాయాం నిపుణః?

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా'' అను పాఠ్యభాగము నుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము :** నీవెవరు? ఏ విద్యలో నిపుణుడవు?

**సందర్భము :** రాజవాహనుడు అవంతిసుందరీ విరహాన్ని తాళలేక ఉద్యానవనంలో విహరిస్తున్నాడు. అక్కడకు ఒక బ్రాహ్మణుడు విచ్చేసి రాజవాహనుణ్ణి ఆశీర్వదించాడు. అప్పుడు అతనిని రాజవాహనుడు ప్రశ్నించిన సందర్భము.

5. राजन्, अवसानसमये भवता शुभसूचकं द्रष्टुमुचितम् ।

రాజన్, అవసానసమయే భవతా శుభసూచకం ద్రష్టుముచితమ్ ।

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా'' అను పాఠ్యభాగమునుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము :** ముగింపులో నీవు శుభసూచకాన్ని చూడటం మంచిది.

**సందర్భము :** రాజైన మానసారుని సభలో ఐంద్రజాలికుడు నృసింహస్వామి హిరణ్యకశిపుణ్ణి చీల్చటాన్ని అభినయించి, అతనితో పలికిన సందర్భము.

6. देव, भवदनुचरे मयि तिष्ठति तव कार्यमसाध्यं किमस्ति ?

దేవ, భవదనుచరే మయి తిష్ఠతి తవ కార్యమసాధ్యం కిమస్తి?

**పరిచయం :** దండి మహాకవి రచించిన 'అవంతిసుందరీకథా'' అను పాఠ్యభాగము నుండి ఈ వాక్యము గ్రహించబడినది.

**వాక్యార్థము :** ప్రభూ! నీ అనుచరుడను నేనుండగా నీకు సాధ్యముకానిదేమున్నది?

**సందర్భము :** విద్యేశ్వరునికి పుష్పోద్భవుడు అవంతిసుందరిపట్ల రాజవాహనుని అనురాగం గురించి చెప్పాడు. అప్పుడతడు రాజవాహనునితో పలికిన సందర్భము.

2.3.1.6 **బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు :**

1. दशकुमारचरितम् केन विरचितम् ?

अ. वाल्मीकिना आ. बाणेन

इ. दण्डिना ई. भासेन

समा- दशकुमारचरितम् दण्डिना विरचितम्।

2. दण्डिनः पिता कः ?

अ. वीरदत्तः आ. यज्ञदत्तः

इ. देवदत्तः ई. ब्रह्मदत्तः

समा- दण्डिनः पिता वीरदत्तः।

3. गौरी कस्य माता ?

अ. दण्डिनः आ. बाणस्य

इ. रामस्य ई. गणेशस्य

गौरी दण्डिनः माता।

4. दण्डी कस्मिन् प्रसिद्धः ?

अ. अर्थगौरवे आ. पदलालित्ये

इ. रसपोषणे ई. पात्रनिरूपणे

समा- दण्डी पदलालित्ये प्रसिद्धः।

5. राजवाहनमित्रस्य नाम किम् ?

अ. रत्नोद्भवः आ. पद्मोद्भवः

इ. पुष्पोद्भवः ई. कलशोद्भवः

समा - राजवाहनमित्रस्य नाम पुष्पोद्भवः।

6. राजवाहनः कस्यां अनुरागबद्धः ?

अ. वासवदत्तायां आ. रत्नावल्याम्

इ. बालचन्द्रिकायां ई. अवन्तिसुन्दर्यां

समा- राजवाहनः अवन्तिसुन्दर्यां अनुरागबद्धः।

7. ऐन्द्रजालिकस्य नाम किम् ?

अ. स्थानेश्वरः आ. ज्ञानेश्वरः

इ. विद्येश्वरः ई. मन्त्रेश्वरः

समा- ऐन्द्रजीलिकस्य नाम विद्येश्वरः।

8. अवन्तिसुन्दर्याः पिता कः ?

अ. राजहंसः आ. मानसारः

इ. विद्येश्वरः ई. पुष्पोद्भवः

समा- अवन्तिसुन्दर्याः पिता मानसारः।

9. पूर्वजन्मनि अवन्तिसुन्दर्याः नाम किम् ?

अ. यज्ञवती आ. वेदवती

इ. पद्मावती ई. चम्पकवती

समा- पूर्वजन्मनि अवन्तिसुन्दर्याः नाम यज्ञवती।

10. राजवाहनः केन मनोरथसाफल्यमवाप्तवान् ?

अ. स्वजनबलेन आ. चतुरङ्गबलेन

इ. दैवमानुषबलेन ई. धनबलेन

समा- राजवाहनः दैवमानुषबलेन मनोरथसाफल्यमवाप्तवान्।

రచయిత

**డా॥ ధూళిపాళ రామకృష్ణ**

సంస్కృతాధ్యాపకులు , మారిస్ స్టెల్లా కళాశాల

విజయవాడ.

పాఠం-6 **चारुदत्तचरितम्**

**చారుదత్తచరితమ్ – శ్రీ వై . మహాలింగశాస్త్రి**

2 – 3 – 2 – 1 లక్ష్యము: చారుదత్త చరితమ్ అనే ఈ పాఠ్యభాగములో కవిపరిచయము, పాఠ్యభాగ పరిచయము పాఠ్యభాగము మొత్తానికి అనువాదము, నిబంధప్రశ్నలు – సమాధానములు, సందర్భవాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛిక ప్రశ్నలు–సమాధానాలు పొందుపరచబడ్డాయి.

2 – 3 – 2 – 2 కవిపరిచయము: ఈ పాఠ్యభాగము భాసకథాసారము నుండి గ్రహించబడినది. రచయిత మహాలింగ శాస్త్రి గారు. ఈయన ప్రసిద్ధపండితుడైన అప్పయ్యదీక్షితుల వంశంలో జన్మించారు. 104 పైగా గ్రంథాలు రచించిన అప్పయ్య దీక్షితులు గొప్ప కీర్తిని పొందారు.

భాసుడు కాళిదాసు కంటే పూర్వ నాటకకర్త. భాసుడు వ్రాసిన స్వప్నవాసవదత్త మొదలైన నాటకములు సంస్కృత సాహిత్యము నందు అత్యంత ప్రసిద్ధి పొందినవి. మహాలింగ శాస్త్రిగారు భాసుని యొక్క అన్నీ నాటకములను కథల రూపంలో గద్యం లోకి మార్చారు. వీరి పదముల కూర్పు అత్యంత సరళమైనది. కథలు చెప్పే తీరు పాఠకుని యొక్క మనసును ఆనందింపజేసే విధంగా భావయుక్తంగా ఉంటుంది.

2 – 3 – 2 – 3 పాఠ్యభాగ పరిచయము – సంపదలను కోల్పోయి దరిద్రుడైన బ్రాహ్మణుడు ఈ నాటకములో కథానాయకుడు. మంచి గుణములను మాత్రమే ప్రేమించే వేశ్య అయిన వసంతసేన ఈ నాటకములో కథానాయిక. సాధారణంగా నాటకములో కథానాయకులు శ్రీరామచంద్రుడు వంటి వీరులు ఉంటారు. కథానాయికలు సీత లాంటి వారు ఉంటారు. ధనమును సంపాదించాలనే వేశ్య కులంలో పుట్టిన వసంతసేన ఈ నాటకంలో కథానాయిక. పూర్వకాలములోనే ఇటువంటి నూతనమైన ఆలోచనలతో కథ రచించడం ఆలోచించదగిన విషయము, మనకు ఆశ్చర్యం కలిగించే విషయము.

2 – 3 – 2 – 4 పాఠ్యభాగ సారాంశము –పూర్వము ఉజ్జయినీ నగరము నందు మనోహరమైన, యోగ్యమైన గుణములు కలిగిన, అందమైన యువకుడైన చారుదత్తుడు అను బ్రాహ్మణుడు ఉండెను. వ్యాపారస్తులు నివసించు ప్రదేశమున నివసించుచు, తాను కూడా వ్యాపారం చేసేవాడు. సముద్ర ప్రయాణము వలన వ్యాపారములో చాలా ధనము సంపాదించినప్పటికీ బంధువులకు, స్నేహితులకు, అతిథులకు దానము చేసి దరిద్రుడు అయ్యాడు. ఐశ్వర్యవంతుడైన అతడు అనేక సంపదలను అనుభవించి, అనేక దానధర్మములు చేసి దారిద్ర్యమును పొందినవాడై దుఃఖమును అనుభవించినప్పటికీ, బహుమతులు ఇవ్వవలసిన సందర్భమున వ్యర్థమైన తన కోరిక కలిగినవాడై మిక్కిలి బాధను పొందుచుండెను. అతని యొక్క ఉపకారములు పొందినటువంటి స్నేహితులు కూడా, సంపదలు లేకపోవుట వలన అతనికి దూరమయ్యారు. కానీ దరిద్రులకు దుర్లభమైన – అనుకూలవతి అయిన భార్య, కష్టముల యందు కూడా వదలని మైత్రేయుడు అనే స్నేహితుడు, తరిగిపోని ధైర్యము అనే మూడు కారణాల వలన అతడు అన్ని బాధలను మరిచిపోయాడు.

గౌరవమును తగ్గించేదైనా దారిద్ర్యమును అనుభవించుచునే, తన ఉదాత్తమైన గుణములతో ఉజ్జయినీ నగర ప్రజల మనసులలో గొప్ప స్థానమును సంపాదించుకునెను.

ఒకనాడు చారుదత్తుడు వసంతోత్సవ సమయము నందు ఉజ్జయినీ నగరంలో అందగత్తె అయిన వసంతసేనను చూసి ఆమెయందు ప్రేమను పొందినవాడయ్యెను. కానీ దరిద్రుడైన తనకు వేశ్య అయిన ఆమెయందు అనురాగము సాధ్యము కాదని భావించి ప్రయత్నపూర్వకముగా ఆమె ప్రేమను తన మనసులోనే దాచుకునెను. రాజుగారి బావమరిది, మానవ రూపములో నున్న పశువు అయిన శకారుడు అను పేరు కలవాడు ధనమదముతో వసంతసేనను లోబరుచుకోవడానికి ప్రయత్నించెను. కానీ వసంతసేన కేవలము వంశము చేతనే వేశ్య, వృత్తిచేత కాదు. అటువంటి వసంతసేన శకారుని సంపదలను ఆశించక అతనిని ద్వేషించెను. ఇతరులయందు మనస్సు లేనిదియై, మంచి స్వభావము కలిగినవాడు, సార్థకనామధేయుడు అయిన చారుదత్తుని వసంతసేన ప్రేమించుచుండెను.

ఒక నాడు నాట్య ప్రదర్శన పూర్తి అయిన పిమ్మట రాత్రివేళ చీకటిలో తన ఇంటికి వెళుతున్న ఆ వసంతసేనను, విటునితో కూడిన శకారుడు వెంబడించుచూ అసంబద్ధమైన, అనుచితమైన మాటలతో కూడిన వాడై,

ఓ వసంతసేన! ఆగు ఆగు. నిప్పులో పడిన బొగ్గుల వలె నా శరీరము కామముతో దహించిపోవుచున్నది. కిరీటముతో కూడిన శిరస్సుతో నిన్ను బ్రతిమాలుచున్నాను. రాజపుత్రుడను అయిన నేను కోరదగినవాడినే. నన్ను అనుగ్రహింపుము. లేనిచో దుశ్శాసనుడు సీతను వలే నీ జుట్టు పట్టుకొని ఈడ్చుకుని వెళ్ళెదను. లేనిచో పదునైన కత్తితో నీ శిరస్సు ఖండించి చంపెదను. ఏడ్చుచున్న నిన్ను ఎవడు రక్షించగలడు? యమపట్టణమునకు చెందిన వాసుదేవుడా, లేక కుంతి కుమారుడైన జనమేజయుడా ? అని పలికెను. మూర్ఖుడైన శకారుని అనుసరించి విటుడు కూడా ఉద్విగ్నమైన,చంచలమైన దృష్టితో ఆమెను బెదిరించెను. ఒంటరిగా ఉన్న నన్ను ఈ పాపాత్ములు ఏమి చేయుదురో అని భయంతో కూడినదియై, పెద్దపులి చేత తరుమబడుతున్న లేడిపిల్ల వలే ముందుముందుకు పరుగెడుతూ ఉన్న వసంతసేనను, క్రూరమైనటువంటి చూపులతో అనునయముతో కూడిన, భయమును కలిగించు మాటలతో శకారుడు ఈ విధముగా అభ్యర్థించెను. మార్గము నందు మొలిచిన మొక్క వలె నీవు అందరినీ ఆనందింప చేయదగిన దానివి అని తెలుసుకొనుము. వినయముతో నిన్ను బతిమాలుతున్నాను. తిరస్కరించినచో నావంటి బలవంతునికి కోపము పెరుగును. కోపముతో కూడిన నేను ఎటువంటి చెడుపనినైనా చేసెదను. అందువలన చేతులు చాచి నిన్ను అభ్యర్థించుచున్నాను. నన్ను అంగీకరించి నిన్ను నీవు రక్షించుకొనుము. అట్లే ఒక స్త్రీని చంపితినను అపవాదు నుండి నన్ను కూడా రక్షించుము. అని హెచ్చరించెను.

వీరిరువురి యొక్క దుశ్చర్యను సహింపరానిదై, చీకటి మార్గమధ్యమున దట్టముగా వ్యాపించెను. అంతట వసంతసేన కనబడకపోవడం చేత శకారుడు విటునితో "అయ్యో వసంతసేన పారిపోయెను. ఒకవేళ దగ్గరలోనే ఉన్నటువంటి దరిద్రుడైన చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించి ఉండవచ్చును. కావున అన్వేషించి పట్టుకొనెదము" అని పలికెను. మూర్ఖుడైన అతని చేత, తన ప్రియుడైన చారుదత్తుని ఇల్లు సమీపముననే ఉన్నది అని సూచించి గొప్ప ఉపకారము

చేయబడినది అని ఊరడిల్లినదియై వసంతసేన తడుముకొనుచూ చారుదత్తుని ఇంటి ద్వారము వద్దకు వెళ్ళి నిలిచెను. ఆ సమయమున విదూషకుడు చారుదత్తుని పరిచారిక అయిన రదనికతో కూడి, బలిహరణము కొరకై ఇంటి తలుపు తీసి వీధిలోకి వచ్చెను. తలుపు తెరుచుకొనగానే వసంతసేన తన చీరకొంగుతో దీపమును ఆర్పి లోపలికి ప్రవేశించెను. గాలి వలన దీపము ఆరిపోయినదని తలచిన మైత్రేయుడు దీపము వెలిగించుట కు లోపలికి ప్రవేశించెను. ఇంతలో బయటికి వచ్చుచున్న రదనికను చూచి, వసంతసేన అనుకొని ఆమె జుట్టు పట్టుకుని బలవంతంగా ఈడ్చుచుండగా రదనిక గట్టిగా అరిచెను. దీపముతో కూడి మైత్రేయుడు బయటకు రాగా, వసంతసేన అనుకొని తాను చేసిన పనిని తెలుసుకుని సంకుచితమైన ముఖము కలవాడై శకారుడు దిక్కులను చూస్తుండగా, పూర్వము చారుదత్తుని వలన జీవనమును పొందిన విటుడు, అతని యొక్క గుణగణములకు భయపడినవాడై, తాను చేసిన పనికి సిగ్గుపడుతూ మైత్రేయునికి నమస్కరించి, శకారునికి చెప్పకుండగనే వెళ్లిపోయెను. అంతట ఒంటరిగా ఉన్న శకారుడు మనసులో భయమును పొందినవాడై, మైత్రేయుని పిలిచి "నేను కోరుచున్న వసంతసేన అనే పేరు గల ఒక వేశ్య చక్కగా అలంకరించుకొని నీ ఇంటి లోనికి ప్రవేశించినది. ఆమెను ఒకవేళ రేపు నీవు నాకు అప్పగించనిచో, గొప్ప యుద్ధము జరుగగలదు." అని మైత్రేయుని ద్వారా చారుదత్తునికి సందేశమును పంపి అక్కడనుండి వెళ్ళిపోయెను.

ఇంతలో దీపము లేకపోవుట వలన ఆ చీకటిలో ఇంటి మూలలో ఉన్న, ధ్యానము నుండి బయటకు వచ్చిన చారుదత్తుడు తాను ధరించిన వస్త్రమును చతుశ్శాలకు తీసుకొని వెళ్ళమని, రదనిక అనుకొని వసంతసేనకు ఇచ్చెను. వసంతసేన కూడా ఆ వస్త్రములు తీసుకుని ఇంటి లోపలికి ప్రవేశించే అర్హత లేని దురదృష్టవంతురాలను అని మౌనముగా నుండెను. చారుదత్తుడు మిక్కిలి ఆశ్చర్యమును పొందెను. ఇంతలో రదనికతో కూడిన మైత్రేయుడు ప్రవేశించి, శకారుని సందేశమును చెప్పుతూ, భయముతో ఇంటిలోనికి వచ్చిన వసంతసేనను చూపించెను. వసంతసేన చారుదత్తుని సమీపించి నమస్కరించి, అవసరమునకు తగినట్లుగా ఈవిధముగా పలికెను. "పూజ్యుడా ! మిమ్ములను శరణు కోరుచున్నాను. నా ఆభరణముల నిమిత్తము పాపాత్ములు నన్ను అనుసరించుచున్నారు. కావున నా ఆభరణములను ఇక్కడ ఉంచి నేను ఇంటికి వెళ్ళెదను" అని. చారుదత్తుడు కూడా మిక్కిలి అనురాగముతో వసంతసేనను మరల చూచుటకు కారణభూతమైన ఆభరణములను రక్షించుటకు అంగీకరించి, వసంతసేనను ఇంటివద్ద క్షేమముగా విడిచిపెట్టుటకు మైత్రేయుని పంపెను.

అది మొదలుకొని వసంతసేన చారుదత్తుని పై అనురాగమును పెంచుకుని, శూన్య హృదయముతో ఉండిపోయెను. ఎల్లప్పుడూ చారుదత్తుని గురించి ఆలోచించుచూ, పారవశ్యముతో ఏదేదియో మాట్లాడుతూ, చెలికత్తెల చేత అడుగబడినదియై, ఏమియూ స్మరింపకుండెను. సమస్త ఆభరణములను వదిలిపెట్టి, స్నానభోజనాదులందు ఆసక్తి లేక, శూన్యమైన హృదయముతో ఉండెను. ఎల్లప్పుడూ చారుదత్తుని యొక్క గుణగణములు చెలికత్తెలు చెప్పుకొనుచుండగా అతికష్టము మీద కాలము గడుపుచుండెను. రహస్యముగా చిత్రఫలకమునందు అతని చిత్రమును లిఖించి, ఎల్లప్పుడూ ఆ చిత్రమును అనురాగముతో చూచుచూ ఉత్కంఠను పొందుచుండెను.

చారుదత్తునికి సంబంధించిన వారిని, అతని గుణగణములను చెప్పు వారిని ఆత్మీయులుగా తలచి వారిని సేవించుచుండెను. ఒకప్పుడు చారుదత్తుని దగ్గర పనిచేసిన సంవాహకుడు జూదము నందు పది బంగారు నాణెములను ఓడిపోయెను. జూదగాని చేత తరుమబడిన సంవాహకుడు వసంతసేన ఇంటిలోనికి ప్రవేశించి, రక్షణ కోరెను. వసంతసేన ఆ ధనమును ఇచ్చి, అతనిని ఋణ విముక్తిని చేసెను. తన అనుగ్రహమును కోరుచున్న రాజుగారి బావమరిది చేత మాటిమాటికి పంపబడుచున్న బహుమతులను సమర్పించు చెలికత్తెలను నిందించుచుండెను. ఎల్లప్పుడూ "చారుదత్తుడు ఏ విధముగా పొందదగినవాడు. అతని యొక్క సమాగమము సులభముగా ఏ విధముగా కలుగును?" అని ఆలోచించుచుండెను.

ఇంతలో దయతో వసంతసేన యొక్క ఆభరణములను రక్షించుటకు అంగీకరించిన చారుదత్తుని ఇంటిలో గొప్ప విలువైన ఆ ఆభరణములను రక్షించుట పెద్ద కష్టమే అయినది. రదనిక, మైత్రేయులు ఇరువురు వంతులవారీగా రోజుకొకరు ఆ ఆభరణములను రక్షించుచున్నారు. ఒకనాడు రదనిక, సంగీత కార్యక్రమము నుండి అర్ధరాత్రి తిరిగి వచ్చినటువంటి, నిద్రకుపక్రమించే మైత్రేయునితో "ఈరోజు ఈ ఆభరణములను కాపాడు బాధ్యత నీదే" అని సమర్పించి వెళ్ళెను. మైత్రేయుడు కూడా తప్పనిసరి పరిస్థితులలో అశ్రద్ధగా ఆభరణములను తీసుకుని వెంటనే నిద్రకు ఉపక్రమించెను.

సజ్జలకుడు అను పేరుగల ఒక సాహసికుడు, వసంతసేన యొక్క పరిచారిక అయిన మదనిక యందు అనురాగము పొందినవాడై, ఆమెను విడిపించుటకు చెల్లించవలసిన ధనమును దొంగతనము చేసి అయినను సంపాదించదలచినవాడై, ఒకనాటి రాత్రి చారుదత్తుని యొక్క ఇంటికి కన్నము వేసి ప్రవేశించెను. లోపలికి వచ్చి పరిశీలించిన సజ్జలకుడు, లోపల ఎటువంటి సంపదలు లేక పోవుట చేత దుఃఖమును పొందినవాడై, బయట భవనమును చూచి బాగా సంపదలు కలిగిన వాడు అని అనుకొని దరిద్రుని యొక్క ఇంటిలోనే ప్రవేశించితిని. ఏమి విచిత్రమో, బయట చూచుటకు గొప్ప భవనము వలె ఉన్నది, కానీ లోపల ఎటువంటి సంపదలు లేవు. బహుశా పూర్వము సంపదలను బాగా అనుభవించి, ఇప్పుడు దారిద్ర్యమును పొందినవాడై ఉండవచ్చును. కావున ఇక్కడి నుండి నేను వెళ్ళెదను అని వెళ్ళి పోవుచుండగా అతనిని చారుదత్తుడు అనుకుని నిద్రలోనే ఉన్నవాడై మైత్రేయుడు

"ఓయీ మిత్రమా! ఈ ఆభరణములను తీసుకొనుము. నేను సుఖముగా నిద్రించగలను అని అతనికి ఆభరణముల మూటను ఇచ్చెను. సజ్జలకుడు కూడా ఆ వస్త్రము యొక్క చిరుగుల నుండి మిక్కిలి ప్రకాశించుచున్న ఆభరణములను చూసి, "ఓ మహాబ్రాహ్మణ! సుఖముగా నిద్రపొమ్ము." అని పలికి ఆ ఆభరణములను తీసుకొని వెంటనే అక్కడి నుండి వెళ్ళిపోయెను.

ఉదయముననే మేల్కొన్న రదనిక ఇంటి గోడకు కన్నమును చూచి సంభ్రాంతితో బిగ్గరగా అరచుచూ చారుదత్తమైత్రేయులను మేలుకొలుపెను. వారు లేచి ఆభరణములు దొంగిలించబడినవి అని తెలుసుకుని మైత్రేయుడు నేను

నిద్రలో ఆభరణములు దొంగ చేతికే సమర్పించితిని, చారుదత్తునికి కాదు అని నిశ్చయించుకొని దుఃఖమును పొందెను. అటుపిమ్మట చారుదత్తుడు తన శీలము విషయములో లోకుల అపనిందలను ఆలోచించు దుఃఖించెను.

ఈ విధముగా బాధపడుచున్న భర్తను చూసి అతని భార్య, భర్త యొక్క విశ్వాసమును రక్షింపవలెననెడి మనసుతో, తన చేత ఇవ్వబడినది స్వీకరించడు, అను ఉద్దేశ్యముతో బ్రాహ్మణపూజ పేరుతో తన పుట్టింటి వారి చేత ఇవ్వబడిన అతి మూల్యమైన రత్నావళి అనే పేరు గల ఆభరణమును మైత్రేయునికి ఇచ్చెను. అతడు దానిని తీసుకొని గ్రహించి, చారుదత్తుడు నీతో ఈ విధముగా పలికెను "తగిన భార్యను పొంది నందులకు ఈ ఫలమును స్వీకరించుము అని. అభిమానవంతుడు అయిన చారుదత్తుడు, "ఈమె నాయందు ఎంత దయ కలిగినది. నిజముగా నేనిప్పుడు దరిద్రుడనయితిని. మందభాగ్యుడనైన నాకు స్త్రీసంపద కూడా గౌరవప్రదమైనది. అని చింతించి వసంతసేన యొక్క ఆభరణములకు ప్రత్యామ్నాయ ముగా రత్నావళిని ఇచ్చుటకు మైత్రేయుని పంపెను.

సజ్జలకుడు కూడా ఉదయముననే తాను దొంగిలించిన ఆభరణములను తీసుకొని వసంతసేన ఇంటికి వెళ్ళెను. ఏకాంతములో మదనికను కలుసుకుని తాను చేసిన సాహసము చెప్పెను. మాట్లాడుతున్న వారిని పైనుంచి వసంతసేన చూసెను. ఆభరణములను చూచిన మదనిక, ఈ ఆభరణములు పూజ్యురాలైన వసంతసేనవి కదా. పూర్వము చారుదత్తుని వద్ద రక్షణ కొరకు ఉంచినది. నీవు ఎంత పని చేసితివి? వెంటనే ఈ ఆభరణములను తిరిగి ఇచ్చివేయుము. లేనిచో ఆ చారుదత్తుని మాటగా వసంతసేనకు ఇవ్వవలసినది. ఈ విధముగా చేసిన ఎడల నీవు రక్షింపబడుదువు. పూజ్యుడైన చారుదత్తుడు కూడా దుఃఖమును పోగొట్టుకొనగలడు అని.

సజ్జలకుడు కూడా అతి కష్టము మీద మదనిక చెప్పిన దానికి అంగీకరించి, వసంతసేనను దర్శించుటకై అవసరమైన ప్రదేశములో నిరీక్షించుచుండెను. వసంతసేన జరిగినదంతయు తెలుసుకుని, ఏమిజరుగునో పరిశీలించెదను అని కుతూహలముతో లోపలికి ప్రవేశించి, పూర్వము వలే ఉండెను.

అప్పుడు చారుదత్తుని చేత పంపబడిన మైత్రేయుడు వసంతసేన దగ్గరకు వచ్చి, అతిథ్యమును స్వీకరించి ఈ విధముగా పలికెను. "పూజ్యుడైన చారుదత్తుడు నీచేత రక్షణ కొరకు ఉంచబడిన ఆభరణములను జూదము నందు ఓడిపోయినాడు. అందువలన దానికి ప్రత్యామ్నాయముగా ఈ రత్నావళి ఆభరణమును స్వీకరించుము అని పలికెను. జరిగిన విషయమును తెలిసిన వసంతసేన తనను తాను నిందించుకుని స్వీకరించని ఎడల దోషము కాగలదు అని ఆలోచించి ఆ రత్నావళిని స్వీకరించెను.

మైత్రేయుడు వెళ్లి పోయిన పిమ్మట, మదనిక చేత పంపబడిన సజ్జలకుడు, ఆభరణములను తీసుకొని వసంతసేనను సమీపించి చారుదత్తుని మాటగా ఆభరణములను వసంతసేనకు సమర్పించెను. వసంతసేన అతని ద్వారానే చారుదత్తునికి ప్రతి సందేశము పంపుటకు సిద్ధపడెను. అప్పుడు సజ్జలకుడు నేను అక్కడికి వెళ్లను అని పలికి అక్కడి నుండి వెళ్ళిపోవుటకు సిద్ధమయ్యెను. అప్పుడు వసంతసేన నీవు అతని ఇంటిలోనే దొంగతనము చేసి ఈ ఆభరణములను తీసుకొని వచ్చి ఉండవచ్చును అని వసంతసేన అతని రహస్యమును బయటపెట్టెను. అంతట మిక్కిలి భయపడుచున్న సజ్జనులకుని యందు దయ కలిగినదియై,

అభిమానవతి అయిన వసంతసేన ఆ ఆభరణములను మదనికకు అలంకరింపచేసి, మదనికను సజ్జలకునికి సమర్పించి, ఆ ఇద్దరినీ బండిపై ఎక్కించి, అనేక బహుమతులను సమర్పించి, తమకిష్టమైన ప్రదేశమునకు వెళ్ళుటకు విడచిపెట్టెను.

## 2 - 3 - 2 - 5 निबन्धप्रश्नाः నిబంధప్రశ్నలు

१. चारुदत्तस्य चरितं लिखत।

२. वसन्तसेनायाः पात्रचित्रणं कुरुत।

३. वसन्तसेनाचारुदत्तयोः समावेशं विवृणुत।

పూర్వము ఉజ్జయినీ నగరము నందు మనోహరమైన, యోగ్యమైన గుణములు కలిగిన, అందమైన యువకుడైన చారుదత్తుడు అను బ్రాహ్మణుడు ఉండెను. వ్యాపారస్తులు నివసించు ప్రదేశమున నివసించుచు, తాను కూడా వ్యాపారం చేసేవాడు. సముద్ర ప్రయాణము వలన వ్యాపారములో చాలా ధనము సంపాదించినప్పటికీ బంధువులకు, స్నేహితులకు, అతిథులకు దానము చేసి దరిద్రుడు అయ్యాడు. ఐశ్వర్యవంతుడైన అతడు అనేక సంపదలను అనుభవించి, అనేక దానధర్మములు చేసి దారిద్ర్యమును పొందినవాడై దుఃఖమును అనుభవించినప్పటికీ, బహుమతులు ఇవ్వవలసిన సందర్భమున వ్యర్థమైన తన కోరిక కలిగినవాడై మిక్కిలి బాధను పొందుచుండెను. అతని యొక్క ఉపకారములు పొందినటువంటి స్నేహితులు కూడా, సంపదలు లేకపోవుట వలన అతనికి దూరమయ్యారు. కానీ దరిద్రులకు దుర్లభమైన – అనుకూలవతి అయిన భార్య, కష్టముల యందు కూడా వదలని మైత్రేయుడు అనే స్నేహితుడు, తరిగిపోని ధైర్యము అనే మూడు కారణాల వలన అతడు అన్ని బాధలను మరిచిపోయాడు. గౌరవమును తగ్గించేదైనా దారిద్ర్యమును అనుభవించుచునే, తన ఉదాత్తమైన గుణములతో ఉజ్జయినీ నగర ప్రజల మనసులలో గొప్ప స్థానమును సంపాదించుకునెను.

ఒకనాడు చారుదత్తుడు వసంతోత్సవ సమయము నందు ఉజ్జయినీ నగరంలో అందగత్తె అయిన వసంతసేనను చూసి ఆమెయందు ప్రేమను పొందినవాడయ్యెను. కానీ దరిద్రుడైన తనకు వేశ్య అయిన ఆమెయందు అనురాగము సాధ్యము కాదని భావించి ప్రయత్నపూర్వకముగా ఆమె ప్రేమను తన మనసులోనే దాచుకునెను.

రాజుగారి బావమరిది, మానవ రూపములో నున్న పశువు అయిన శకారుడు అను పేరు కలవాడు ధనమదముతో వసంతసేనను లోబరుచుకోవడానికి ప్రయత్నించెను. కానీ వసంతసేన కేవలము వంశము చేతనే వేశ్య, వృత్తిచేత కాదు. అటువంటి వసంతసేన శకారుని సంపదలను ఆశించక అతనిని ద్వేషించెను. ఇతరులయందు మనస్సు లేనిదియై, మంచి స్వభావము కలిగినవాడు, సార్థకనామధేయుడు అయిన చారుదత్తుని వసంతసేన ప్రేమించుచుండెను.

ఒక నాడు నాట్య ప్రదర్శన పూర్తి అయిన పిమ్మట రాత్రివేళ చీకటిలో తన ఇంటికి వెళుతున్న ఆ వసంతసేనను, విటునితో కూడిన శకారుడు వెంబడించుచూ అసంబద్ధమైన, అనుచితమైన మాటలతో కూడిన వాడై, ఓ వసంతసేన! ఆగు ఆగు. నిప్పులో పడిన బొగ్గుల వలె నా శరీరము కామముతో దహించిపోవుచున్నది. కిరీటముతో కూడిన శిరస్సుతో నిన్ను బ్రతిమాలుచున్నాను. రాజపుత్రుడను అయిన నేను కోరదగినవాడినే. నన్ను అనుగ్రహింపుము. లేనిచో దుశ్శాసనుడు సీతను వలే

నీ జుట్టు పట్టుకొని ఈడ్చుకుని వెళ్లెదను. లేనిచో పదునైన కత్తితో నీ శిరస్సు ఖండించి చంపెదను. ఏడ్చుచున్న నిన్ను ఎవడు రక్షించగలడు? యమపట్టణమునకు చెందిన వాసుదేవుడా, లేక కుంతి కుమారుడైన జనమేజయుడా ? అని పలికెను. మూర్ఖుడైన శకారుని అనుసరించి విటుడు కూడా ఉద్విగ్నమైన,చంచలమైన దృష్టితో ఆమెను బెదిరించెను. ఒంటరిగా ఉన్న నన్ను ఈ పాపాత్ములు ఏమి చేయుదురో అని భయంతో కూడినదియై, పెద్దపులి చేత తరుమబడుతున్న లేడిపిల్ల వలే ముందుముందుకు పరుగెడుతూ ఉన్న వసంతసేనను, క్రూరమైనటువంటి చూపులతో , అనునయముతో కూడిన, భయమును కలిగించు మాటలతో శకారుడు ఈ విధముగా అభ్యర్థించెను. మార్గము నందు మొలిచిన మొక్క వలె నీవు అందరినీ ఆనందింప చేయదగిన దానివి అని తెలుసుకొనుము. వినయముతో నిన్ను బతిమాలుతున్నాను. తిరస్కరించినచో నావంటి బలవంతునికి కోపము పెరుగును. కోపముతో కూడిన నేను ఎటువంటి చెడుపనినైనా చేసెదను. అందువలన చేతులు చాచి నిన్ను అభ్యర్థించుచున్నాను. నన్ను అంగీకరించి నిన్ను నీవు రక్షించుకొనుము. అట్లే ఒక స్త్రీని చంపితినను అపవాదు నుండి నన్ను కూడా రక్షించుము. అని హెచ్చరించెను.

వీరిరువురి యొక్క దుశ్చర్యను సహింపరానిదై, చీకటి మార్గమధ్యమున దట్టముగా వ్యాపించెను. అంతట వసంతసేన కనబడకపోవడం చేత శకారుడు విటునితో "అయ్యో వసంతసేన పారిపోయెను. ఒకవేళ దగ్గరలోనే ఉన్నటువంటి దరిద్రుడైన చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించి ఉండవచ్చును. కావున అన్వేషించి పట్టుకొనెదము" అని పలికెను. మూర్ఖుడైన అతని చేత, తన ప్రియుడైన చారుదత్తుని ఇల్లు సమీపముననే ఉన్నది అని సూచించి గొప్ప ఉపకారము చేయబడునది అని ఊరడిల్లినదియై వసంతసేన తడుముకొనుచూ చారుదత్తుని ఇంటి ద్వారము వద్దకు వెళ్ళి నిలిచెను. ఆ సమయమున విదూషకుడు చారుదత్తుని పరిచారిక అయిన రదనికతో కూడి, బలిహరణము కొరకై ఇంటి తలుపు తీసి వీధిలోకి వచ్చెను. తలుపు తెరుచుకొనగానే వసంతసేన తన చీరకొంగుతో దీపమును ఆర్పి లోపలికి ప్రవేశించెను. గాలి వలన దీపము ఆరిపోయినదని తలచిన మైత్రేయుడు దీపము వెలిగించుట కు లోపలికి ప్రవేశించెను. ఇంతలో బయటికి వచ్చుచున్న రదనికను చూచి, వసంతసేన అనుకొని ఆమె జుట్టు పట్టుకుని బలవంతంగా ఈడ్చుచుండగా రదనిక గట్టిగా అరిచెను. దీపముతో కూడి మైత్రేయుడు బయటకు రాగా, వసంతసేన అనుకొని తాను చేసిన పనిని తెలుసుకుని సంకుచితమైన ముఖము కలవాడై శకారుడు దిక్కులను చూస్తుండగా, పూర్వము చారుదత్తుని వలన జీవనమును పొందిన విటుడు, అతని యొక్క గుణగణములకు భయపడినవాడై, తాను చేసిన పనికి సిగ్గుపడుతూ మైత్రేయునికి నమస్కరించి, శకారునికి చెప్పకుండగనే వెళ్లిపోయెను. అంతట ఒంటరిగా ఉన్న శకారుడు మనసులో భయమును పొందినవాడై, మైత్రేయుని పిలిచి "నేను కోరుచున్న వసంతసేన అనే పేరు గల ఒక వేశ్య చక్కగా అలంకరించుకొని నీ ఇంటి లోనికి ప్రవేశించినది. ఆమెను ఒకవేళ రేపు నీవు నాకు అప్పగించనిచో, గొప్ప యుద్ధము జరుగగలదు." అని మైత్రేయుని ద్వారా చారుదత్తునికి సందేశమును పంపి అక్కడనుండి వెళ్ళిపోయెను.

ఇంతలో దీపము లేకపోవుట వలన ఆ చీకటిలో ఇంటి మూలలో ఉన్న, ధ్యానము నుండి బయటకు వచ్చిన చారుదత్తుడు తాను ధరించిన వస్త్రమును చతుశ్శాలకు తీసుకొని వెళ్ళుమని, రదనిక అనుకొని వసంతసేనకు ఇచ్చెను. వసంతసేన కూడా ఆ వస్త్రములు తీసుకుని ఇంటి లోపలికి ప్రవేశించే అర్హత లేని దురదృష్టవంతురాలను అని మౌనముగా నుండెను. చారుదత్తుడు మిక్కిలి ఆశ్చర్యమును పొందెను. ఇంతలో రదనికతో కూడిన మైత్రేయుడు ప్రవేశించి, శకారుని సందేశమును చెప్పుతూ, భయముతో ఇంటిలోనికి వచ్చిన వసంతసేనను చూపించెను. వసంతసేన చారుదత్తుని సమీపించి నమస్కరించి, అవసరమునకు

తగినట్లుగా ఈవిధముగా పలికెను. "పూజ్యుడా ! మిమ్ములను శరణు కోరుచున్నాను. నా ఆభరణముల నిమిత్తము పాపాత్ములు నన్ను అనుసరించుచున్నారు. కావున నా ఆభరణములను ఇక్కడ ఉంచి నేను ఇంటికి వెళ్ళెదను" అని. చారుదత్తుడు కూడా మిక్కిలి అనురాగముతో వసంతసేనను మరల చూచుటకు కారణభూతమైన ఆభరణములను రక్షించుటకు అంగీకరించి, వసంతసేనను ఇంటివద్ద క్షేమముగా విడిచిపెట్టుటకు మైత్రేయుని పంపెను.

అది మొదలుకొని వసంతసేన చారుదత్తునిపై అనురాగమును పెంచుకుని, శూన్య హృదయముతో ఉండిపోయెను. ఎల్లప్పుడూ చారుదత్తుని గురించి ఆలోచించుచూ, పారవశ్యముతో ఏదేదియో మాట్లాడుతూ, చెలికత్తెల చేత అడుగబడినదియై, ఏమియూ స్మరింపకుండెను. సమస్త ఆభరణములను వదిలిపెట్టి, స్నానభోజనాదులందు ఆసక్తి లేక, శూన్యమైన హృదయముతో ఉండెను. ఎల్లప్పుడూ చారుదత్తుని యొక్క గుణగణములు చెలికత్తెలు చెప్పుకొనుచుండగా అతికష్టము మీద కాలము గడుపుచుండెను. రహస్యముగా చిత్రఫలకమునందు అతని చిత్రమును లిఖించి, ఎల్లప్పుడూ ఆ చిత్రమును అనురాగముతో చూచుచూ ఉత్కంఠను పొందుచుండెను.

చారుదత్తునికి సంబంధించిన వారిని, అతని గుణగణములను చెప్పు వారిని ఆత్మీయులుగా తలచి వారిని సేవించుచుండెను. ఒకప్పుడు చారుదత్తుని దగ్గర పనిచేసిన సంవాహకుడు జూదము నందు పది బంగారు నాణెములను ఓడిపోయెను. జూదగాని చేత తరుమబడిన సంవాహకుడు వసంతసేన ఇంటిలోనికి ప్రవేశించి, రక్షణ కోరెను. వసంతసేన ఆ ధనమును ఇచ్చి, అతనిని ఋణ విముక్తిని చేసెను. తన అనుగ్రహమును కోరుచున్న రాజుగారి బావమరిది చేత మాటిమాటికి పంపబడుచున్న బహుమతులను సమర్పించు చెలికత్తెలను నిందించుచుండెను. ఎల్లప్పుడూ "చారుదత్తుడు ఏ విధముగా పొందదగినవాడు. అతని యొక్క సమాగమము సులభముగా ఏ విధముగా కలుగును?" అని ఆలోచించుచుండెను.

ఇంతలో దయతో వసంతసేన యొక్క ఆభరణములను రక్షించుటకు అంగీకరించిన చారుదత్తుని ఇంటిలో గొప్ప విలువైన ఆ ఆభరణములను రక్షించుట పెద్ద కష్టమే అయినది. రదనిక, మైత్రేయులు ఇరువురు వంతులవారీగా రోజుకొకరు ఆ ఆభరణములను రక్షించుచున్నారు. ఒకనాడు రదనిక, సంగీత కార్యక్రమము నుండి అర్ధరాత్రి తిరిగి వచ్చినటువంటి, నిద్రకుపక్రమించే మైత్రేయునితో "ఈరోజు ఈ ఆభరణములను కాపాడు బాధ్యత నీదే" అని సమర్పించి వెళ్ళెను. మైత్రేయుడు కూడా తప్పనిసరి పరిస్థితులలో అశ్రద్ధగా ఆభరణములను తీసుకుని వెంటనే నిద్రకు ఉపక్రమించెను.

సజ్జలకుడు అను పేరుగల ఒక సాహసికుడు, వసంతసేన యొక్క పరిచారిక అయిన మదనిక యందు అనురాగము పొందినవాడై, ఆమెను విడిపించుటకు చెల్లించవలసిన ధనమును దొంగతనము చేసి అయినను సంపాదించదలచినవాడై, ఒకనాటి రాత్రి చారుదత్తుని యొక్క ఇంటికి కన్నము వేసి ప్రవేశించెను. లోపలికి వచ్చి పరిశీలించిన సజ్జలకుడు, లోపల ఎటువంటి సంపదలు లేక పోవుట చేత దుఃఖమును పొందినవాడై, బయట భవనమును చూచి బాగా సంపదలు కలిగిన వాడు అని అనుకొని దరిద్రుని యొక్క ఇంటిలోనే ప్రవేశించితిని. ఏమి విచిత్రమో, బయట చూచుటకు గొప్ప భవనము వలె ఉన్నది, కానీ లోపల ఎటువంటి సంపదలు లేవు. బహుశా పూర్వము సంపదలను బాగా అనుభవించి, ఇప్పుడు దారిద్ర్యమును పొందినవాడై ఉండవచ్చును. కావున ఇక్కడి నుండి నేను వెళ్ళెదను అని వెళ్ళి పోవుచుండగా అతనిని చారుదత్తుడు అనుకుని నిద్రలోనే ఉన్నవాడై మైత్రేయుడు "ఓయీ మిత్రమా! ఈ ఆభరణములను తీసుకునుము. నేను సుఖముగా నిద్రించగలను" అని

అతనికి ఆభరణముల మూటను ఇచ్చెను. సజ్జలకుడు కూడా ఆ వస్త్రము యొక్క చిరుగుల నుండి మిక్కిలి ప్రకాశించుచున్న ఆభరణములను చూసి, "ఓ మహాబ్రాహ్మణ! సుఖముగా నిద్రపొమ్ము." అని పలికి ఆ ఆభరణములను తీసుకొని వెంటనే అక్కడి నుండి వెళ్ళిపోయెను.

ఉదయముననే మేల్కొన్న రదనిక ఇంటి గోడకు కన్నమును చూచి సంభ్రాంతితో బిగ్గరగా అరచుచూ చారుదత్తమైత్రేయులను మేలుకొలుపెను. వారు లేచి ఆభరణములు దొంగిలించబడినవి అని తెలుసుకుని మైత్రేయుడు నేను నిద్రలో ఆభరణములు దొంగ చేతికే సమర్పించితిని, చారుదత్తునికి కాదు అని నిశ్చయించుకొని దుఃఖమును పొందెను. అటుపిమ్మట చారుదత్తుడు తన శీలము విషయములో లోకుల అపనిందలను ఆలోచించు దుఃఖించెను.

ఈ విధముగా బాధపడుచున్న భర్తను చూసి అతని భార్య, భర్త యొక్క విశ్వాసమును రక్షింపవలెననెడి మనసుతో, తన చేత ఇవ్వబడినది స్వీకరించడు, అను ఉద్దేశ్యముతో బ్రాహ్మణపూజ పేరుతో తన పుట్టింటి వారి చేత ఇవ్వబడిన అతి మూల్యమైన రత్నావళి అనే పేరు గల ఆభరణమును మైత్రేయునికి ఇచ్చెను. అతడు దానిని తీసుకొని గ్రహించి, చారుదత్తుడు నీతో ఈ విధముగా పలికెను "తగిన భార్యను పొంది నందులకు ఈ ఫలమును స్వీకరించుము అని. అభిమానవంతుడు అయిన చారుదత్తుడు, "ఈమె నాయందు ఎంత దయ కలిగినది. నిజముగా నేనిప్పుడు దరిద్రుడనయితిని. మందభాగ్యుడనైన నాకు స్త్రీసంపద కూడా గౌరవప్రదమైనది. అని చింతించి వసంతసేన యొక్క ఆభరణములకు ప్రత్యామ్నాయముగా రత్నావళిని ఇచ్చుటకు మైత్రేయుని పంపెను.

సజ్జలకుడు కూడా ఉదయముననే తాను దొంగిలించిన ఆభరణములను తీసుకొని వసంతసేన ఇంటికి వెళ్ళెను. ఏకాంతములో మదనికను కలుసుకుని తాను చేసిన సాహసము చెప్పెను. మాట్లాడుతున్న వారిని పైనుంచి వసంతసేన చూసెను. ఆభరణములను చూచిన మదనిక, ఈ ఆభరణములు పూజ్యురాలైన వసంతసేనవి కదా. పూర్వము చారుదత్తుని వద్ద రక్షణ కొరకు ఉంచినది. నీవు ఎంత పని చేసితివి? వెంటనే ఈ ఆభరణములను తిరిగి ఇచ్చివేయుము. లేనిచో ఆ చారుదత్తుని మాటగా వసంతసేనకు ఇవ్వవలసినది. ఈ విధముగా చేసిన ఎడల నీవు రక్షింపబడుదువు. పూజ్యుడైన చారుదత్తుడు కూడా దుఃఖమును పోగొట్టుకొనగలడు అని.

సజ్జలకుడు కూడా అతి కష్టము మీద మదనిక చెప్పిన దానికి అంగీకరించి, వసంతసేనను దర్శించుటకై అవసరమైన ప్రదేశములో నిరీక్షించుచుండెను. వసంతసేన జరిగినదంతయు తెలుసుకుని, ఏమిజరుగునో పరిశీలించెదను అని కుతూహలముతో లోపలికి ప్రవేశించి, పూర్వము వలే ఉండెను.

అప్పుడు చారుదత్తుని చేత పంపబడిన మైత్రేయుడు వసంతసేన దగ్గరకు వచ్చి, ఆతిథ్యమును స్వీకరించి ఈ విధముగా పలికెను. "పూజ్యుడైన చారుదత్తుడు నీచేత రక్షణ కొరకు ఉంచబడిన ఆభరణములను జూదము నందు ఓడిపోయినాడు. అందువలన దానికి ప్రత్యామ్నాయముగా ఈ రత్నావళి ఆభరణమును స్వీకరించుము అని పలికెను. జరిగిన విషయమును తెలిసిన వసంతసేన తనను తాను నిందించుకుని స్వీకరించని ఎడల దోషము కాగలదు అని ఆలోచించి ఆ రత్నావళిని స్వీకరించెను.

మైత్రేయుడు వెళ్లి పోయిన పిమ్మట, మదనిక చేత పంపబడిన సజ్జలకుడు, ఆభరణములను తీసుకొని వసంతసేనను సమీపించి చారుదత్తుని మాటగా ఆభరణములను వసంతసేనకు సమర్పించెను. వసంతసేన అతని ద్వారానే చారుదత్తునికి ప్రతి సందేశము పంపుటకు సిద్ధపడెను. అప్పుడు సజ్జలకుడు నేను అక్కడికి వెళ్లను అని పలికి అక్కడి నుండి వెళ్ళిపోవుటకు సిద్ధమయ్యెను. అప్పుడు వసంతసేన నీవు అతని ఇంటిలోనే దొంగతనము చేసి ఈ ఆభరణములను తీసుకొని వచ్చి ఉండవచ్చును అని వసంతసేన అతని రహస్యమును బయటపెట్టెను. అంతట మిక్కిలి భయపడుచున్న సజ్జనులకుని యందు దయ కలిగినదియై, అభిమానవతి అయిన వసంతసేన ఆ ఆభరణములను మదనికకు అలంకరింపచేసి, మదనికను సజ్జలకునికి సమర్పించి, ఆ ఇద్దరినీ బండిపై ఎక్కించి, అనేక బహుమతులను సమర్పించి, తమకిష్టమైన ప్రదేశమునకు వెళ్ళుటకు విడచిపెట్టెను.

2 - 3 - 2 - 6 **सन्दर्भवाक्यानि** సందర్భవాక్యములు

**1. समुदितं भाग्यत्रयं सन्तापोच्छित्तये बभूव।**

సముదితం భాగ్యత్రయం సన్తాపోచ్ఛిత్తయే బభూవ.

కవిపరిచయము –

ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది.

"చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – చారుదత్తుని గుణగణములను గురించి వర్ణించు సందర్భములోనిది.

భావము – దరిద్రుడికి దుర్లభమైన భార్య యొక్క అనుకూలత, మిత్రుడైన మైత్రేయుడి సహకారము, తరిగిపోని ధైర్యము అని మూడు అదృష్టములను కలిగి ఉండెను.

**2. सपट्टेन शीर्षेण त्वां प्रसादयामि।**

సపట్టేన శీర్షేణ త్వాం ప్రసాదయామి.

కవిపరిచయము –

ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది.

"చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – రాజు యొక్క బావమరిది అయిన శకారుడు తన సంపదలతో, మిక్కిలి సౌందర్యవతి అయిన వసంతసేనను వశపరుచుకొనుటకు ప్రయత్నించుచూ, అసంబద్ధమైన అనుచితమైన మాటలను పలుకుచున్న సందర్భములోనిది.

భావము - ఓ వసంతసేనా! కిరీటముతో కూడిన శిరసుతో నిన్ను బ్రతిమలాడుచున్నాను.

**3. एकाकिन्यां मयि किमकार्यमेतौ पापौ न करिष्यतः।**

ఏకాకిన్యాం మయి కిమకార్యమేతౌ పాపౌ న కరిష్యతః.

కవిపరిచయము – ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది.

"చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – రాజు యొక్క బావమరిది అయిన శకారుడు తన సంపదలతో, మిక్కిలి సౌందర్యవతి అయిన వసంతసేనను వశపరుచుకొనుటకు ప్రయత్నించుచూ, అసంబద్ధమైన అనుచితమైన మాటలను పలుకుచున్న సందర్భములోనిది.

భావము – ఒంటరిదానినైన నాపై ఈ పాపాత్ములు ఇద్దరూ ఎటువంటి అకార్యమును చేయరు కదా.

4. आर्य शरणागतास्मि अलङ्कारनिमित्तं पापाः मामनुसरन्ति।
ఆర్య! శరణాగతాస్మి అలంకారనిమిత్తం పాపాః మామనుసరన్తి.

కవిపరిచయము –ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది. "చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – శకారుడు తన సంపదలతో, మిక్కిలి సౌందర్యవతి అయిన వసంతసేనను వశపరుచుకొనుటకు ప్రయత్నించుచూ, వసంతసేనను వెంబడించుచుండగా, ఆమె చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించి అతనితో ఈ విధముగా పలుకుచున్న సందర్భములోనిది.

భావము – ఆర్యా చారుదత్త! నా ఆభరణములను అపహరించుటకు పాపాత్ములు నన్ను అనుసరించుచున్నారు.

5. अद्य खलु त्वय्यायतते अस्य रक्षाभरावृत्तिः।
అద్య ఖలు త్వయ్యాయతతే అస్య రక్షాభరావృత్తిః.

కవిపరిచయము –ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది. "చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – శకారుని చేత వెంబడించబడి, చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించిన వసంతసేన చేత ఇవ్వబడిన ఆభరణములు చారుదత్తుడు రక్షించుటకు రదనికా మైత్రేయులకు అప్పగించెను. సప్తమినాడు ఆభరణములను కాపాడిన రదనిక, అష్టమిరోజున మైత్రేయునికి అప్పగించుచూ పలికిన సందర్భములోనిది.

భావము – ఈరోజు ఈ ఆభరణములను రక్షించు బాధ్యత నీదే కదా.

6. सुखं स्वपिहि महाब्रहमण!।
సుఖం స్వపిహి మహాబ్రాహ్మణ!.

కవిపరిచయము –ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది. "చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – తన ప్రియురాలైన మదనికను విడిపించుట కొరకై దొంగతనము చేయదలచి చారుదత్తుని ఇంటిలోనికి ప్రవేశించి, అతని ఇంటిలో ఎటువంటి విలువైన వస్తువులు కనిపించక, తిరిగి వెళ్ళిపోవుచూ, మైత్రేయుని మాటల వలన ఆభరణములు అపహరించుచూ, మైత్రేయునితో సజ్జలకుడు పలుకుచున్న సందర్భములోనిది.

భావము – ఓ మహా బ్రాహ్మణుడా! సుఖముగా నిద్రపొమ్ము.

7. भोः ! सदशदारसङ्ग्रहस्यैतत् फलं परिगृहयताम्।
భోః! సదృశదారసంగ్రహస్య ఫలమేతత్.

కవిపరిచయము –ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది. "చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – వసంతసేన ఆభరణములు సజ్జలకునిచేత దొంగిలించబడగా, బాధపడుతున్న ఉదారస్వభావుడైన తన భర్త, తాను ఇచ్చినప్పటికినీ తీసుకొనడని, అతని భార్య తన రత్నావళి అనే ఆభరణమును బ్రాహ్మణ పూజ పేరుతో మైత్రేయునికి ఇచ్చెను. ఆ విషయమును గ్రహించిన మైత్రేయుడు రత్నావళిని చారుదత్తునికి ఇచ్చుచున్న సందర్భము లోనిది.

భావము – మిత్రమా ! నీకు సమానమైన భార్యను పొందుట వలన కలిగిన ప్రయోజనము ఇది.

8. यदि न प्रतीच्छामि स एव दोषो भवति।
యది న ప్రతీచ్ఛామి స ఏవ దోషో భవతి.

కవిపరిచయము –ఈ వాక్యము శ్రీ మహాలింగశాస్త్రి గారి చేత రచించబడిన "భాసకథాసారమ్" నుండి గ్రహింపబడినది. "చారుదత్తచరితమ్" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – వసంతసేన యొక్క ఆభరణములు సజ్జలకుడిచేత అపహరించబడగా, చారుదత్తుడు మైత్రేయుని ద్వారా రత్నావళి ఆభరణమును వసంతసేనకు పంపగా, ఆమె తన మనసులో ఈ విధముగా తలచిన సందర్భము లోనిది.

భావము – ఛీ! నేను వేశ్య కులమున జన్మించితిని. నన్ను ధనవ్యామోహము కలదానినిగా భావించుచున్నాడు. స్వీకరించనిచో అది ఒక దోషము అగును.

2 - 3 - 2 - 7 बहुलैच्छिकप्रश्नाः

1. चारुदत्तचरितम् इति पाठ्यभागः कस्मात् स्वीकृतः ?

अ. रघुवंशात् आ. महाभारतात्

इ. चम्पूरामायणात् ई. भासकथासारात्

समा- चारुदत्तचरितम् इति पाठ्यभागः भासकथासारात् स्वीकृतः।

2. भासकथासारस्य लेखकः कः ?

अ. वाल्मीकिः आ. भोजराजः

आ. वेदव्यासः ई. महालिङ्गशास्त्री

समा- भासकथासारस्य लेखकः महालिङ्गशास्त्री।

3. गतविभवः, ब्राहमणः चारुदत्तः कुत्र वसति स्म ?

अ. अयोध्यायां आ. मधुरायां

इ. उज्जयिन्यां ई. वाराणस्यां

समा- गतविभवः, ब्राहमणः चारुदत्तः उज्जयिन्यां वसति स्म।

4. चारुदत्तस्य सुहृत् मित्रं कः ?

अ. सज्जलकः आ. शकारः

इ. शर्विलकः ई.मैत्रेयः

समा. चारुदत्तस्य सुहृत् मित्रं मैत्रेयः ।

5. उज्जयिन्याः ललामभूता, गणिकादारिका का ?

अ. वसन्तसेना आ. मदनिका

इ. रदनिका ई. सदनिका

समा उज्जयिन्याः ललामभूता, गणिकादारिका वसन्तसेना।

6. चारुदत्तस्य परिचारिका का ?

अ. वसन्तसेना आ. मदनिका

इ. रदनिका ई. सदनिका

समा. चारुदत्तस्य परिचारिका रदनिका।

7. वसन्तसेनायाः परिचारिका का ?

अ. रदनिका आ. सदनिका

इ. वसन्तसेना ई. मदनिका

समा. वसन्तसेनायाः परिचारिका मदनिका ।

8. राजश्यालकः, नृपशुः कः ?

अ. सज्जलकः आ. शकारः

इ. शर्विलकः ई.मैत्रेयः

समा राजश्यालकः, नृपशुः शकारः ।

9. वसन्तसेना स्व आभरणानि न्यासार्थं कस्य गृहे स्थापितवती ?

अ. सज्जलकस्य आ. शकारस्य

इ. चारुदत्तस्य ई.मैत्रेयस्य

समा. वसन्तसेना स्व आभरणानि न्यासार्थं चारुदत्तस्यस्य गृहे स्थापितवती ।

10. मदनिकायां कः अनुरक्तः ?

अ. सज्जलकः आ. शकारः

इ. शर्विलकः ई.मैत्रेयः

समा.मदनिकायां सज्जलकः अनुरक्तः ।

**రచయిత**

డా. ఉపద్రష్ట వేంకటరమణమూర్తి

సంస్కృతశాఖాధ్యక్షులు

యస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విజయవాడ

**UNIT-4** **व्याकरणविभागः వ్యాకరణవిభాగః**

**ఖండం – 4 , పాఠము –1**

**शब्दाः శబ్దములు**

**2-4-1 -1 శబ్దరూపములు**

సంస్కృతభాషను అభ్యసించాలి అనుకునేవారికి విభక్తుల (శబ్దముల) , ధాతువుల ( క్రియాపదముల) , మరియు సంధి, సమాసనియమములను తెలుసుకొనుట అత్యంతావశ్యకము. వీటిని తెలుసుకోవడంవలన సంస్కృతభాషను సులభంగా అభ్యసించవచ్చును. అందుకోసం ఇక్కడ వాటి వివరణ సంగ్రహంగా ఇవ్వడం జరిగింది.

**2-4-1-2 శబ్దములు అనగా ఏమి**

సంస్కృతభాషలోని పదములు సుబంతములు (నామవాచకములు) తిఙన్తములు (క్రియాపదములు) అని రెండు విధములు. సుప్ అనే ప్రత్యయము చివరగా గల పదాలను (సుబంతములు ) శబ్దములు అంటారు. తిఙ్ అనే ప్రత్యయము చివరగా గలవానిని (తిఙన్తములు) ధాతువులు అని అంటారు.

తెలుగులో విభక్తి ప్రత్యయాలు ప్రత్యేకంగా ఉంటాయి, కానీ సంస్కృతభాషలో విభక్తి ప్రత్యయం చేరగానే పదంలో మార్పు కలుగుతుంది. అది కూడా లింగ వచనాలను అనుసరించి జరుగుతుంది. ఉదాహరణకు తృతీయావిభక్తిలో తెలుగులో రామునిచే , సీతచే , బాలురచే ..... వీటన్నింటిలో చివరన ఉన్న చేత లేదా చే అనేది తృతీయావిభక్తిపదమని తెలియజేస్తుంది. కానీ సంస్కృతంలో రామేణ , సీతయా , బాలకైః .... ఇలా వివిధరూపాలుగా మారుతూ ఉంటుంది.

**2-4-1-3 శబ్దములు ఎన్ని విధములు**

శబ్దముల చివరన ఉన్న వర్ణమును ఆశ్రయించుకొని అజంతములు , హలంతములు అని రెండు విధములు. ఏ శబ్దముల చివరన 'అ 'మొదలైన అచ్చులు ఉంటాయో వాటిని అజంతశబ్దములు అంటారు. ఉదాహరణకు ''రామ'' , "కవి" , "గురు" మొదలైన శబ్దాల చివర 'అ' ' ఇ' ' ఉ' అనే అచ్చులు ఉన్నాయి . కాబట్టి వీటిని అజంతశబ్దాలు అంటారు.

అదేవిధంగా హల్లు చివరగా గల పదాలను హలంతశబ్దాలు అంటారు. వాక్ , మనస్ , జలముచ్ మొదలైన పదాల చివర హలంత పదాలున్నాయి కాబట్టి వాటిని హలంతశబ్దాలంటారు.

సంస్కృతంలోని పదాలు అన్నీ కూడా పుంలింగము , స్త్రీలింగము , నపుంసకలింగము అనే విధంగా మూడు భాగాలుగా విభజింపబడ్డాయి. సామాన్యంగా పురుషవాచకాలైన పదాలు అంటే రామ , హరి , గురు మొదలైనవి పుంలింగపదాలుగా చెప్పబడతాయి. స్త్రీలింగవాచకములైన పదాలు అంటే సీత, లక్ష్మి , రమా మొదలైన పదాలు స్త్రీలింగపదాలు. అయితే తెలుగులోవలె సంస్కృతపదాలకు లింగమును గురించి చెప్పడం చాలా కష్టము. ఘటః – కుండ అనేది , తెలుగులో నపుంసకలింగమైతే సంస్కృతంలో పుంలింగపదము. మిత్రమ్ – స్నేహితుడు అనే పదం నపుంసకలింగపదము. దారా – భార్య అనే పదం పుంలింగపదం. కాబట్టి సంస్కృతపదాల లింగనిర్ణయజ్ఞానం కేవలం అనుభవం వలననే వస్తుంది.

**2-4-1 -4 విభక్తి అంటే ఏమిటి? విభక్తులు ఎన్ని?**

ప్రాతిపదిక ప్రత్యయముల కలయికను విభక్తి అంటారు. ప్రాతిపదిక అంటే నామవాచకము ప్రత్యయము అంటే సు , జస్ మొదలైన ప్రత్యయాలు. వీటి కలయికవలన విభక్తులు ఏర్పడతాయి. విభక్తులు ఏడు . సంబోధనప్రథమావిభక్తి అనునది వేరుగా కనిపించుచున్నను అది ప్రథమావిభక్తికి మరియొకరూపము.

**2-4-1-5 వచనం అనగా ఏమిటి వచనములు? ఎన్ని విధములు ?**

సంఖ్యను గురించి చెప్పునవి వచనములు. సంస్కృతభాషలో ఏకవచనము , ద్వివచనము , బహువచనము అని వచనములు మూడువిధములు. సామాన్యంగా అన్నిభాషలలోను ఏకవచనము ,బహువచనము అని రెండు విధాలుగా వచనము ఉంటుంది. ఏకవచనము అంటే ఒక వస్తువును గురించి కానీ, ఒక మనిషిని గురించి కానీ తెలియజేసేది. ఒకటికన్నా ఎక్కువ అయినచో దానిని బహువచనం అంటారు. కానీ సంస్కృతంలో ద్వివచనం అని మరియొక వచనం ఉన్నది. ఇది రెండు వస్తువులను కానీ , ఇద్దరు మనుష్యులను గురించి గానీ తెలియజేస్తుంది.

| విభక్తి పేరు | సంస్కృత ప్రత్యయాలు | తెలుగు ప్రత్యయాలు | విభక్తియొక్క అర్థము |
|---|---|---|---|
| ప్రథమా విభక్తి | సు ,ఔ ,జస్ | డు, ము, వు, లు | కర్తను సూచించును |

| | | | |
|---|---|---|---|
| ద్వితీయా విభక్తి. | అమ్, ఔట్, శస్ | నిన్, నున్, లన్, గరించి, | కర్మను తెలియజేయును |
| తృతీయా విభక్తి | టా ,భ్యామ్, భిస్ | చేతన్, చేన్, తోడన్, తోన్ | సాధనమును వివరించును |
| చతుర్థీ విభక్తి | జే , భ్యామ్ , భ్యస్ | కొఱకున్ (కొరకు), కై | త్యాగమును సుచించును |
| పంచమీ విభక్తి | జసి, భ్యామ్ , భ్యస్ | వలనన్, కంటెన్, పట్టి | దేనివలన జరుగుతాయో దానిని |
| షష్ఠీ విభక్తి. | జస్ , ఓస్, ఆమ్ | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ | సంబంధమును సూచించును |
| సప్తమీ విభక్తి | జి, ఓస్, సుప్ | అందున్, నన్ | ఆధారమును తెలియజేయును |
| సంబోధన ప్రథమా విభక్తి | | ఓ, ఓరీ, ఓయీ, ఓసీ | పిలుచుటకు ఉపయోగించునది. |

విద్యార్థుల సౌలభ్యం కోసం క్రింది దేవ శబ్దాన్ని తెలుగులో ఇచ్చి దాని తెలుగు అర్థాన్ని ఆ పదం క్రింద ఇవ్వడం జరిగింది. విద్యార్థులు చదువుకొనగలరు. మిగిలిన అన్ని శబ్దాలకు అన్నింటికి కూడా , పదాన్నిబట్టి అర్థం ఇదే విధంగా వస్తుందని తెలుసుకొనగలరు.

అకారాంతము పుంలింగము దేవ శబ్దము

| | ఏకవచనమ్ | ద్వివచనమ్ | బహువచనమ్ |
|---|---|---|---|
| ప్రథమావిభక్తి | దేవః | దేవౌ | దేవాః |
| | దేవుడు | ఇద్దరు దేవుళ్ళు | దేవుళ్ళు |
| సంబోధనప్రథమావిభక్తి | హే దేవ | హే దేవౌ | హే దేవాః |
| | ఓ దేవుడ | ఓ ఇద్దరు దేవుళ్ళార | ఓ దేవుళ్ళార |
| ద్వితీయావిభక్తి | దేవమ్ | దేవౌ | దేవాన్ |
| | దేవుని | ఇద్దరు దేవుళ్ళను | దేవుళ్ళను |

| | | | |
|---|---|---|---|
| తృతీయావిభక్తి | దేవేన | దేవాభ్యామ్ | దేవేభ్యః |
| | దేవునిచే | ఇద్దరు దేవుళ్ళచే | దేవుళ్ళచే |
| చతుర్థీవిభక్తి | దేవాయ | దేవాభ్యామ్ | దేవేభ్యః |
| | దేవునికొరకు | ఇద్దరు దేవుళ్ళకొరకు | దేవుళ్ళకొరకు |
| పంచమీవిభక్తి | దేవాత్ | దేవాభ్యామ్ | దేవేభ్యః |
| | దేవునివలన | ఇద్దరు దేవుళ్లవలన | దేవుళ్ళవలన |
| షష్ఠీవిభక్తి | దేవస్య | దేవయోః | దేవానామ్ |
| | దేవునియొక్క | ఇద్దరు దేవుళ్ళయొక్క | దేవుళ్ళయొక్క |
| సప్తమీవిభక్తి | దేవే | దేవయోః | దేవేషు |
| | దేవునియందు | ఇద్దరుదేవుళ్ళయందు | దేవుళ్ళయందు |

శబ్దములన్నింటికి అర్థమును ఇదే విధముగా గ్రహింపవలయును .

2-4-1-6 **शब्दाः** శబ్దములు

**1 ईकारान्तः स्त्रीलिङ्गः नदी शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | नदी | नद्यौ | नद्यः |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे नदि | हे नद्यौ | हे नद्यः |
| द्वितीयाविभक्तिः | नदीम् | नद्यौ | नदीः |
| तृतीयाविभक्तिः | नद्या | नदीभ्याम् | नदीभिः |

| | | | |
|---|---|---|---|
| चतुर्थीविभक्तिः | नद्यै | नदीभ्याम् | नदीभ्यः |
| पंचमीविभक्तिः | नद्याः | नदीभ्याम् | नदीभ्यः |
| षष्ठीविभक्तिः | नद्याः | नद्योः | नदीनाम् |
| सप्तमीविभक्तिः | नद्याम् | नद्योः | नदीषु |

**2 उकारान्तः स्त्रीलिङ्गः तनु शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | तनुः | तनू | तनवः |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे तनो | हे तनू | हे तनवः |
| द्वितीयाविभक्तिः | तनुम् | तनू | तनूः |
| तृतीयाविभक्तिः | तन्वा | तनुभ्याम् | तनुभिः |
| चतुर्थीविभक्तिः | तन्वै / तनवे | तनुभ्याम् | तनुभ्यः |
| पंचमीविभक्तिः | तन्वाः / तनोः | तनुभ्याम् | तनुभ्यः |
| षष्ठीविभक्तिः | तन्वाः / तनोः | तन्वोः | तनूनाम् |
| सप्तमीविभक्तिः | तन्वाम् / तनौ | तन्वोः | तनुषु |

**3 ऊकारान्तः स्त्रीलिङ्गः वधू शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | वधूः | वध्वौ | वध्वः |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे वधु | हे वध्वौ | हे वध्वः |
| द्वितीयाविभक्तिः | वधूम् | वध्वौ | वधूः |

| | | | |
|---|---|---|---|
| तृतीयाविभक्तिः | वध्वा | वधूभ्याम् | वधूभिः |
| चतुर्थीविभक्तिः | वध्वै | वधूभ्याम् | वधूभ्यः |
| पंचमीविभक्तिः | वध्वाः | वधूभ्याम् | वधूभ्यः |
| षष्ठीविभक्तिः | वध्वाः | वध्वोः | वधूनाम् |
| सप्तमीविभक्तिः | वध्वाम् | वध्वोः | वधूषु |

**4. ऋकारान्तः स्त्रीलिङ्गः मातृ शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | माता | मातरौ | मातरः |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे मातः | हे मातरौ | हे मातरः |
| द्वितीयाविभक्तिः | मातरम् | मातरौ | मातॄः |
| तृतीयाविभक्तिः | मात्रा | मातृभ्याम् | मातृभिः |
| चतुर्थीविभक्तिः | मात्रे | मातृभ्याम् | मातृभ्यः |
| पंचमीविभक्तिः | मातुः | मातृभ्याम् | मातृभ्यः |
| षष्ठीविभक्तिः | मातुः | मात्रोः | मातॄणाम् |
| सप्तमीविभक्तिः | मातरि | मात्रोः | मातृषु |

**5. अकारान्तः नपुंसकलिङ्गः फल शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | फलम् | फले | फलानि |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे फल | हे फलम् | हे फलानि |

| | | | |
|---|---|---|---|
| द्वितीयाविभक्तिः | फलम् | फले | फलानि |
| तृतीयाविभक्तिः | फलेन | फलाभ्याम् | फलैः |
| चतुर्थीविभक्तिः | फलाय | फलाभ्याम् | फलेभ्यः |
| पंचमीविभक्तिः | फलात् | फलाभ्याम् | फलेभ्यः |
| षष्ठीविभक्तिः | फलस्य | फलयोः | फलानाम् |
| सप्तमीविभक्तिः | फले | फलयोः | फलेषु |

**6. अकारान्तः नपुंसकलिङ्गः वन शब्दः**

| | एकवचनम् | द्विवचनम् | बहुवचनम् |
|---|---|---|---|
| प्रथमाविभक्तिः | वनम् | वने | वनानि |
| सम्बोधनप्रथमाविभक्तिः | हे वन | हे वनम् | हे वनानि |
